15 . 10. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

బుధవారం | రంగారెడ్డి, నల్గొండ

సంపుటి :07 సంచిక : 137 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper

## బనకచర్లపై ఏపిని నిరోధించండి

### కేంద్రానికి మరోమారు తెలంగాణ లేఖ

**హైదరాబాద్,అక్టోబరు14( వెలుతురు):** పోలవరం- బనకచర్ల లింకు ప్రాజెక్టు విషయంలో ఏపీ ప్రభుత్వాన్ని నిలువరించాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. ఈ మేరకు కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శికి రాష్ట్ర నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా లేఖ రాశారు. బనకచర్ల లింక్ ప్రాజెక్టు విషయంలో గతంలోనే ఫిర్యాదు చేసినట్లు లేఖలో గుర్తు



## గ్రూప్-2 విజేతలకు 18న నియామక పత్రాలు



సిఎం రేవంత్ చేతుల మీదుగా శిల్పకళా వేదికలో అందచేత

ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు

## విశాఖలో గూగుల్ సెంటర్



### వికసిత భారత్ లక్ష్యాలకు తార్కాణం

### సుందర్ పిచాయ్‌కు మోడీ అభినందనలు

**న్యూఢిల్లీ,అక్టోబర్14( వెలుతురు):** విశాఖపట్నంలో 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటుపై ప్రధాని నరేంద్రమోదీ హర్షం వ్యక్తంచేశారు. ఈ సెంటర్‌కు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,

## బిసి రిజర్వేషన్లు అడ్డుకున్న బిజెపి, బిఆర్ఎస్

- అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో తట్టుకోని బిఆర్ఎస్
- మంత్రి కొండా సురేఖ మండిపాటు



**వరంగల్కాం, అక్టోబరు14(వెలుతురు):** కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై బీఆర్ఎస్ శ్రేణులు సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మంత్రి కొండా సురేఖ

## జూబ్లీహిల్స్ లో బిఆర్ఎస్‌కు గుణపాఠం తప్పదు

- మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరిక



## 42శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మక నిర్ణయం



### సుప్రీంలో గట్టిగా వాదనలు వినిపించేందుకు సిద్ధం

### అభిషేక్ మను సంఘ్వితో చర్చించామన్న పిసిసి చీఫ్

*పాత పద్ధతిలోనే ఎన్నికలు*


*వెళ్లాలంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పు బాధాకరమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసినట్లు పేర్కొన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎస్ఎల్‌పీ గురువారం నాడు విచారణకు వస్తుందని భావిస్తున్నట్లు చెప్పారు. సుప్రీం కోర్టులో తమకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో బిల్లు పెట్టినప్పుడు అన్ని పార్టీలు మద్దతిచ్చాయని, ఇప్పుడు మాట మారుస్తున్నాయని అన్నారు. ఇదిలావుంటే బీసీ రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్‌పీ) దాఖలు చేసింది.*

**న్యూఢిల్లీ,అక్టోబర్14( వెలుతురు):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై ఈ నెల 9వ తేదీన హైకోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో ఈ ఎస్ఎల్‌పీ పిటిషన్ వేసింది. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి విధిస్తున్నట్లు రాజ్యాంగంలో ఎక్కడా నిబంధనలు లేవని ఎస్ఎల్‌పీలో తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. సుప్రీంకోర్టు మాత్రమే దాన్నో మార్గదర్శక సూత్రంగా నిర్దేశించిందనీ పిటిషన్ లో పేర్కొంది. ప్రత్యేక సందర్భాల్లో రిజర్వేషన్లు కల్పించవచ్చని ఇందిరా సాహ్ని వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా, జనహిత్ అభియాన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసుల్లో సుప్రీంకోర్టు చెప్పిందని గుర్తుచేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ఎంతమేరకు రిజర్వేషన్లు కల్పించాలన్న అంశంపై సమగ్ర, శాస్త్రీయ అధ్యయనం తెలంగాణలో జరిగిందని.. సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల సర్వే 2024-25లో రాష్ట్ర జనాభాలో 56.33శాతం మంది బీసీలు ఉన్నారని తెలిపింది. రాహుల్ రమేశ్ వాఘ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర కేసులో సుప్రీంకోర్టు సమర్థించిందని పేర్కొంది. తమిళనాడు గవర్నర్‌పై ఆ

## మంత్రుల మధ్య విభేదాలు అబద్ధం

### మీడియా చిట్‌చాట్‌లో మంత్రి ఉత్తమ్

**నల్గొండ,అక్టోబరు14( వెలుతురు):** ఇరిగేషన్ శాఖలో అవినీతి ఆరోపణలు అవాస్తవమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. తన శాఖ, తన జిల్లా అభివృధి పనులపై తాను ఫోకస్ పెట్టానని వ్యాఖ్యానించారు. మంత్రుల మధ్య సమన్వయం ఉందని.. విబేధాలు లేవని క్లారిటీ ఇచ్చారు. మంగళవారం ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ చేశారు. తన శాఖలో



## నీటిపాదరుదల శాఖలో కుదపు

### 106మంది ఇంజనీర్ల తక్షణ బదిలీ

**హైదరాబాద్,అక్టోబర్14( వెలుతురు):** నీటిపారుదల శాఖలో అవినీతి అధికారుల వ్యయహారం కలకలం రేపుతున్న తరుణంలో ..హైదరాబాద్ సర్కిల్‌తోపాటు రాష్ట్ర వ్యాప్తంగా 106 మంది ఇంజినీర్లను బదిలీ చేస్తూ

## తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసు

### అడిగిన సమాచారం ఇవ్వాల్సిందే

### ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావుకు సుప్రీం ఆదేశం



**న్యూఢిల్లీ,అక్టోబరు14(వెలుతురు):** తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. సిట్ అధికారులు అడిగిన సమాచారం ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావు ఇవ్వాల్సిందేనని సుప్రీంకోర్టు

## హైకోర్టు ఏకపక్షంగా స్టే ఇచ్చింది

- రిజర్వేషన్ల ఆశలపై నీళ్లు చల్లారు
- బంద్‌తో బిసిల ఆకాంక్షను వెల్లడిస్తాం
- బంద్ పోస్టర్ ఆవిష్కరణలో ఆర్. కృష్ణయ్య



**హైదరాబాద్,అక్టోబరు14( వెలుతురు):** బీసీల వాదన వినకుండా తెలంగాణ హైకోర్టు ఏకపక్షంగా స్టే ఇచ్చిందని బీసీ రిజర్వేషన్స్ సాధన సమితి కన్వీనర్ ఆర్.కృష్ణయ్య వ్యాఖ్యానించారు. తామంతా రిజర్వేషన్ల కోసం ఎదురు చూస్తున్న తరుణంలో నోటికాడ బుక్క ఎత్తిపోయిందన్నారు. ఇది తమను ఎంతగానో ఆందోళనకు

## దేశంలో మొదటి ఎఐ సిటీగా మారనున్న విశాఖ

- విప్లవాత్మక మార్పులకు ఇదో శుభసూచిక
- విజినరీ లీడర్ చంద్రబాబు దూర్ధృష్టికి తార్కాణం
- ఎక్స్ వేదికగా డిప్యూటి సిఎం పవన్


**అమరావతి,అక్టోబరు14( వెలుతురు):** దేశంలోని మొదటి ఎఐ సిటీగా విశాఖ మారబోతోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా ఆనందం వ్యక్తం చేశారు. సిటీ ఆఫ్ డెస్టినీ నుంచి వికసిత్ భారత్ దిశగా చారిత్రాత్మక అడుగు పడిందన్నారు.. ఈ ప్రాజెక్ట్ అందరకీ ఉపయోగపడుతుంది. యువత, రైతులు, వైద్యులు, మత్స్యకారులు, వ్యాపారవేత్తలు, మహిళలు, విద్యార్థుల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు వస్తాయన్నారు. విశాఖపట్నంలో 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటు కోసం ఢిల్లీ వేదికగా ఏపీ ప్రభుత్వం.. గూగుల్‌తో చారిత్రక ఒప్పందం కుదుర్చుకున్న విషయం విదితమే.. ఏపీ సీఎం చంద్రబాబు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఐటీ, కమ్యూనికేషన్ల శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్, ఏపీ మంత్రి నారా లోకేష్, గూగుల్ క్లౌడ్ సీఈవో థామస్ కురియన్ సహా పలువురు గూగుల్ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఇక, విశాఖకు గూగుల్ డేటా సెంటర్‌పై ఎక్స్‌లో పవన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు .. గూగుల్ 15 బిలియన్ డాలర్లతో ఎఐ డేటా సెంటర్‌తో విశాఖకు ప్రపంచ స్థాయి గుర్తింపు పొందుతుందన్నారు. వికసిత్ భారత్ లక్ష్యానికి ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వం ప్రధాన



## రిజర్వేషన్లు బిసిల హక్కు

- ఎవరి దయాదాక్షిణ్యాలతో ఇచ్చేవి కావు
- కొన్ని పార్టీలవి రెండు నాల్కల ధోరణి
- తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరాం

**హైదరాబాద్, అక్టోబర్14 (వెలుతురు):** రిజర్వేషన్లు బీసీల హక్కు అని, ఎవరి దయా దాక్షిణ్యాల మీద ఇచ్చేవి కాదని తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరాం అన్నారు. జనాభా దామాషా పద్ధతిలో వారికి రావాల్సిన హక్కు ఉందన్నారు. ఎంతోకాలంగా వారు రాజకీయంగా



## మావోయిస్టు పార్టీకి ఊహించని ఎదురుదెబ్బ

### గడ్చిరోలి పోలీసులకు లొంగిపోయిన మల్లోజుల

### పార్టీ అనుసరిస్తున్న తీరుపై కొంతకాలంగా అసంతృప్తి

**ముంబై,అక్టోబర్14( వెలుతురు):** మావోయిస్టు పార్టీకి ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ, పొలిట్‌బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ సోనూ పోలీసులకు లొంగిపోయారు. మహారాష్ట్రలోని గడ్చిరోలిలో ఆయన పోలీసులకు లొంగిపోయారు. కొద్దిరోజుల కిందట



## ఆనాడు హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్

- ఇప్పుడు విశాఖకు గూగుల్ డేటా సెంటర్
- సాంకేతికతలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయి
- ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో చంద్రబాబు

**న్యూఢిల్లీ,అక్టోబర్14( వెలుతురు):** ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ విశాఖలో అడుగుపెడుతోందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. గతంలో హైదరాబాద్‌లో హైటెక్ సిటీని అభివృద్ధి చేశామని.. ప్రస్తుతం విశాఖను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దబోతున్నట్లు చెప్పారు. విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై దిల్లీలో ఆ సంస్థతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం సందర్భంగా 'భారత్ ఏఐ శక్తి' పేరిట



నిర్వహించిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వినీ వైష్ణవ్, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, గూగుల్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఆనాడు

## బనకచర్లపై ఎపిని నిరోధించండి

చేశారు. డీపీఆర్ తయారీ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టెండర్ నోటిఫికేషన్ జారీ చేసిందని తెలిపారు. తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగించే, నిబంధనలు, విభజన చట్టానికి వ్యతిరేకంగా బనకచర్ల లింక్ ప్రాజెక్టు చేపట్టకుండా చూడాలని కోరారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కేంద్ర జలసంఘం, పోలవరం ప్రాజెక్టు అథారిటీ, గోదావరి, కృష్ణా నదీ యాజమాన్య బోర్డులకు లేఖ రాసింది. తాజాగా కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శికి లేఖ రాశారు. పోలవరం – బనకచర్ల విషయంలో ఏపీ ముందుకెళ్లకుండా నిలువరించాలని కోరారు. టెండర్, భూసేకరణ విషయంలో ముందుకెళ్లకుండా చూడాలని కోరారు.

## గ్రూప్-2 విజేతలకు 18న నియామక పత్రాలు

**హైదరాబాద్,అక్టోబరు14( వెలుతురు):**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికైన గ్రూప్–2 అభ్యర్థులకు ఈనెల 18 తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచే నియామక పత్రాలు అందించనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు వెల్లడించారు. 18 తేదీ సాయంత్రం శిల్పకళా వేదికలో నిర్వహించనున్న ఈ కార్యక్రమం ఏర్పాట్లపై సంబంధిత ఉన్నతాధికారులతో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంగళవారం సి.ఎస్. సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రూప్–2 ద్వారా ఎంపికైన 783 మంది అభ్యర్థులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నియామక పత్రాలు అందిస్తారని తెలిపారు. వీరిలో దాదాపు 16 శాఖలకు చెందిన అభ్యర్థులు ఉన్నారని. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులందరినీ ఆహ్వానిస్తున్నట్లు సి.ఎస్ తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమం త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి అభ్యర్థితో పాటు వారి కుటుంబ సభ్యులను సాయంత్రం 4 గంటల లోపు శిల్పకళా వేదికలో అనుమతించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నియామకాల్లో అత్యధికంగా, సాధారణ పరిపాలన, రెవిన్యూ, వాణిజ్య పన్నుల శాఖ, ఎక్సైజ్ శాఖ, పంచాయతీరాజ్ శాఖలకు చెందిన వారే అధికంగా ఉన్నందున, రెవిన్యూ, హోం, జిఎడి కార్యదర్శులు ఈ కార్యక్రమ నిర్వహణలో సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని సి.ఎస్. ఆదేశించారు. నియామక పత్రాలు పొందే అభ్యర్థులు రాబోయే 30 సంవత్సరాలలో సర్వీస్ లో ఉంటారు కాబట్టి, వీరికి ప్రభుత్వ సర్వీస్ పట్ల ఉన్నత భావన కలిగేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకు తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో డీజీపీ శివధర్ రెడ్డి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ముఖ్య కార్యదర్శులు బెనహర్ మహేష్ దత్ ఎక్కా, రిజ్వి, సందీప్ కుమార్ సుల్తానియా, కార్యదర్శులు లోకేష్ కుమార్, టీకే శ్రీదేవి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక తదితర అధికారులు పాల్గొన్నారు.

## విశాఖలో గూగుల్ సెంటర్

గూగుల్ మధ్య జరిగిన చారిత్రక ఒప్పందంపై మోదీతో ఆ సంస్థ సీఈఓ సుందర్ పిచాయ్ ఫోన్‌లో మాట్లాడారు. ఈ విషయాన్ని వెల్లడిస్తూ పిచాయ్ చేసిన పోస్ట్‌కు ప్రధాని బదులిచ్చారు. గిగా సెంటర్ ఏర్పాటు వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా ఉంది. ఈ ఏఐ హబ్ బలమైన శక్తిగా పనిచేస్తుంది. దీనిద్వారా ప్రజలందరికీ కృత్రిమ మేధ అందుబాటులోకి రానుంది. మన డిజిటల్ ఎకానమీకి మరింత ఊపునిస్తుంది. గ్లోబల్ టెక్నాలజీ లీడర్‌గా భారత స్థానం మరింత సుస్థిరమవుతుందని ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తంచేశారు. దీనికి ముందు పిచాయ్ స్పందిస్తూ.. విశాఖపట్నంలో గూగుల్ తొలి ఏఐ హబ్‌కు సంబంధించిన ప్రణాళికలను పంచు కునేందుకు ప్రధానితో మాట్లాడానని, ఈ ఏఐ హబ్ ఓ కీలక మైలురాయిగా నిలవనుందని అన్నారు. ఇదొక చిరస్మరణీయమైన రోజు. విశాఖలో దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్ క్యాంపస్ నిర్మాణం కోసం గూగుల్‌తో భాగస్వామ్యం కుదుర్చుకోవడం, ఏఐ విప్లవంలో భాగం కావడం గర్వంగా ఉంది. ఈ పెట్టుబడులు హెల్త్‌కేర్, వ్యవసాయం, లాజిస్టిక్స్, ఫైనాన్స్ వంటి రంగాల్లో వేగవంతమైన ఏఐ ఆధారిత పరిష్కారాల కోసం తగిన వ్యవస్థను సృష్టిస్తుంది. సంక్లిష్ట సవాళ్లను పరిష్కరించడంలో తగిన తోడ్పాటు లభిస్తుందని గౌతమ్ అదానీ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. దిల్లీ వేదికగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ మధ్య మంగళవారం ఈ ఒప్పందం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఐటీ, కమ్యూనికేషన్ల శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్ తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా గూగుల్ రానున్న ఐదేళ్లలో సుమారు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుంది. భారత్‌లో ఈ కంపెనీకి ఇదే అతిపెద్ద పెట్టుబడి కావడం విశేషం.

## బిసి రిజర్వేషన్లు అడ్డుకున్న బిజెపి, బిఆర్ఎస్

పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీల నేతలు కలిసి స్థానిక ఎన్నికలని అడ్డుకున్నారని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్‌కి కట్టుబడి 42శాతం రిజర్వేషన్లు ఇస్తున్నామని.. తెలంగాణ అసెంబ్లీలో చర్చ జరిపి ఆమోదించామని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా తూర్పు నియోజకవర్గంలో సీఎంఆర్ఎఫ్ నిధులు అందించామని స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాల కోసం రూ.200 కోట్ల నిధులను తమ ప్రభుత్వం కేటాయించిందని ప్రకటించారు మంత్రి కొండా సురేఖ. త్వరలోనే ఇంటిగ్రేటెడ్ పాఠశాలలకి భూమి పూజ చేస్తామని వివరించారు. అర్హులైన లబ్దిదారు లందరికీ రేషన్ కార్డులు అందించామని స్పష్టం చేశారు. త్వరలోనే వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రారంభోత్సవం చేస్తామని వెల్లడించారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని ఉద్ఘాటించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట వేశామని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

# మంత్రుల మధ్య విభేదాలు అబద్ధం

బదిలీలు నిబంధనల ప్రకారం జరిగాయని.... ప్రాసెస్ అంతా తానే దగ్గరుండి చూశానని చెప్పుకొచ్చారు. నీటి వాటాల్లో తెలంగాణ హక్కుల కోసం పోరాటం చేస్తూనే ఉన్నామని ఉద్ఘాటించారు. కర్ణాటకలో కాంగ్రెస్, మహారాష్ట్రలో బీజేపీ, ఏపీలో టీడీపీ ఉన్నా తమ హక్కులను వదులుకోబోమని స్పష్టం చేశారు. బనకచర్ల, ఆల్మట్టిపై తాము నిబంధనల ప్రకారం ÷ట్ చేస్తున్నామని తెలిపారు. కృష్ణా, గోదావరిలో నీటి వాటాల కోసం తమ ప్రభుత్వం కమిట్‌మెంట్‌తో పనిచేస్తోందని పేర్కొన్నారు. త్వరలోనే తాము మహారాష్ట్ర వెళు న్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పుకొచ్చారు. కేసీఆర్ పదేళ్లలో చేసింది ఏమీలేదని ఆక్షేపించారు. కాళేశ్వరం పేరుతో మిగతా ప్రాజెక్టులను కేసీఆర్ పట్టించుకోలేదని ఫైర్ అయ్యారు. కాళేశ్వరం నీళ్లు లేకున్నా... భారతదేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా పంటలు పండాయని నొక్కిచెప్పారు. ధాన్యం కొనుగోలు కోసం రూ.25 వేల కోట్లు రైతులకు కేటాయిస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## జూబ్లీహిల్స్ లో బిఆర్ఎస్‌కు గుణపాఠం తప్పదు

**హైదరాబాద్,అక్టోబర్14( వెలుతురు):**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో భారత రాష్ట్ర సమితి గూబ గుయ్యిమనేట్లు ఓటర్లు తీర్పు ఇవ్వబోతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ ఉప ఎన్నికలో ఆ పార్టీ చిరునామా గల్లంతవుతుందని జోస్యం చెప్పారు. పదేళ్లలో ఆ పార్టీ పాలనలో జూబ్లీహిల్స్‌లో ఏం అభివృద్ధి జరిగిందో చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీని ఓడగొట్టారు. పార్లమెంట్ ఎన్నికల్లో సున్నా సీట్లు ఇచ్చారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో బుద్ధి చెప్పారు. జూబ్లీహిల్స్‌లో దొంగ ఓట్ల నమోదుకు భారత రాష్ట్ర సమితి, భాజపాలదే బాధ్యతని అన్నారు. మాగంటి సునీతతో కన్నీరు పెట్టిస్తూ.. గులాబీ పార్టీ ఓట్లు దండుకోవాలని చూస్తోందని పొన్నం విమర్శించారు. ఈ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ గట్టి బుద్ధి చెప్పబోతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. గత పదేళ్లుగా ఆ పార్టీ పాలనలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి పరంగా ఏ మాత్రం ముందుకు సాగలేదని, ఇప్పుడు ప్రజలే ఆ విఫలతకు తీర్పు ఇవ్వబోతున్నారని అన్నారు. పదేళ్ల పాలనలో అభివృద్ధి పేరుతో ఒక్క రోడ్డు సరిచేయలేని బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు ఓట్ల కోసం నటన చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఇప్పటికే ఆ పార్టీకి గట్టి షాక్ ఇచ్చారని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలకూ ప్రజలు సరైన పాఠం చెప్పబోతున్నారని ఆయన స్పష్టం చేశారు. ఈసారి ఓటర్లు మోసపోవడం లేదని తీవ్ర విమర్శలు గుప్పించారు.

## హైకోర్టు ఏకపక్షంగా స్టే ఇచ్చింది

గురిచేసిందన్నారు. మంగళవారం బీసీ సంఘాల తెలంగాణ బంద్ పోస్టర్స్‌ని ఆర్.కృష్ణయ్య, కోదండరాం, జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ సంఘాల నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మీడియాతో మాట్లాడారు. బీసీ రిజర్వేషన్స్‌పై హైకోర్టు స్టే ఇవ్వడంతో న్యాయం జరుగలేదని పేర్కొన్నారు. హైకోర్టు స్టే ఇచ్చి బీసీల నోటికాడి ముద్దను లాక్కుందని విమర్శించారు. బీసీలకు అవమానం, అన్యాయం జరిగిందని ఆర్.కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ సంఘాలు చెప్పిన అంశాలు ఆమోదయోగ్యంగా ఉన్నాయని టీజేఎస్ అధ్యక్షులు, ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు. బీసీ బంద్‌కి ఇప్పటికే సంపూర్ణ మద్దతు ప్రకటించామని కోదండరాం పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్స్‌ని అడ్డుకోవద్దని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ కోరారు. ఈ నెల 18వ తేదీన నిర్వహించే తెలంగాణ బంద్‌కి సంపూర్ణ మద్దతు తెలపాలని బీసీ జేఏసీ తెలంగాణ జన సమితి నేతలు తమ కార్యాలయానికి వచ్చి అడిగారని తెలిపారు. తమ కంటే ముందే బంద్‌కి కోదండరాం సంపూర్ణ మద్దతు తెలిపారని గుర్తుచేశారు. కోదండరాం మద్దతుతో బంద్ వందశాతం సక్సెస్ అయినట్లేనని చెప్పుకొచ్చారు. తెలంగాణ ఉద్యమాన్ని నడిపించిన నాయకుడు కోదండరాం అని ప్రశంసించారు. తెలంగాణలోని రెండున్నర కోట్ల బీసీల హక్కుల కోసం ఈ బంద్ చేస్తున్నట్లు వివరించారు. తెలంగాణ సమాజం ఈ బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కులగణన చేపట్టిందని గుర్తుచేశారు. తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్స్ కోసం బిల్లు రూపకల్పన చేశారని జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బీసీల నోటికాడి ముద్దను కొంతమంది లాక్కుంటున్నారని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్స్ వ్యతిరేకులారా.. జనాభా దామాషా ప్రకారం తమ వాటా తమకు కావాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని సూచించారు. అఖిల పక్షాన్ని రాష్ట్రపతి, ప్రధానిని కల్పించాలని కోరారు. రాష్ట్రపతి, ప్రధాని అపాయింట్‌మెంట్ ఇవ్వకపోతే.. వారి ఇళ్ల ముందు ధర్నా చేపట్టాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ సూచించారు.

# మావోయిస్టు పార్టీకి ఊహించని ఎదురుదెబ్బ

తన సోదరుడు మల్లోజుల కోటేశ్వరరావుకు కిషన్‌జీ పేరుతో వేణుగోపాల్‌రావు ఒక లేఖ రాశారు. అందులో మావోయిస్టు పార్టీ విధానాలపై వేణుగోపాల్‌రావు కొంతకాలంగా అసంతృప్తిలో ఉన్నట్లు తెలుస్తోంది. విప్లవోద్యమాన్ని విజయవంతంగా నడిపించడానికి బహిరంగంగా ప్రజల్లోకి వెళ్లడం మినహా మరో మార్గం లేదంటూ మావోయిస్టు పార్టీకి ఆయన రాసిన మరో లేఖ కలకలం రేపింది. దాని తర్వాత ఆయన మావోయిస్టు పార్టీని వీడారు. అనివార్య కారణాలతో పార్టీని వీడుతున్నానని.. ఇకపై పార్టీలో కొనసాగబోనని ప్రకటించారు. ఈ క్రమంలోనే 60 మందితో కలిసి గడ్చిరోలి పోలీసులకు లొంగిపోయారు. ఆయన రాసిన లేఖలో వివరాలు ఇలా ఉన్నాయి. నిన్నటి పొరపాట్లను విశ్లేషించుకోవడం ద్వారా నేడు, రేపు వాటిని నివారించడం ఎలాగో మనం నేర్చుకుంటాం. తప్పుల నుంచి గుణపాఠాలు తీసుకోవడం రోగం రాకుండా టీకా తీసుకోవడం వంటిది. విప్లవోద్యమాన్ని కూడా అదే తీరుగా నడిపించగలుగుతాం. ఇది నల్లేరు మీద బండిలా సాగే పని ఎంతమాత్రం కాదు. తీవ్రమైన అధ్యయనం, ఓపికతో, త్యాగాలతో కూడిన విప్లవాచరణ' అని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ పేర్కొన్నారు. ఈ మేరకు మావోయిస్టు పార్టీకి ఆయన 22 పేజీలతో కూడిన సుదీర్ఘ లేఖను ఈ నెల 6వ తేదీన విడుదల చేశారు. మావోయిస్టు పార్టీలో తీవ్రమైన అంతర్గత సంక్షోభం ఉన్నదని, ఆయుధ పోరాటాలను తాతాలికంగా విరమించాలని ఆ లేఖలో కోరారు. దశాబ్దాల తరబడి తప్పుడు విధానాలే తీవ్రమైన నష్టాలకు కారణమని, 'సైన్యం తప్ప రహస్య పార్టీ లేదు' అని ఆయన ఖరాకండిగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో తాతాలికంగా సాయుధ పోరాటాన్ని విరమించి, ప్రజల మధ్యకు బహిరంగంగా వెళ్లాలని ఆయన క్యాడర్‌ను కోరారు. పార్టీకి తీవ్ర నష్టాన్ని కలిగించిన మౌలికమైన తప్పిదాలను సరిదిద్దుకోవడానికి సైన్యంతో ఉంటే సాధ్యం కాదని వేణుగోపాల్ స్పష్టం చేశారు. 'విప్లవపార్టీ లేకుండా విప్లవమే లేదు' అనే లెనిన్ సూత్రాన్ని విస్మరించడం వల్ల, మావోయిస్టులకు సైన్యం తప్ప రహస్య పార్టీ లేని స్థితి ఏర్పడిందని విమర్శించారు. ప్రస్తుతమున్న ఏసీ, డీవీసీ వంటి పార్టీ కమిటీలన్నీ పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్‌జీఏ) వెంట, సైనిక దుస్తులలో సాయుధులుగా ఉండటం బహిరంగ రహస్యమేనని అన్నారు. వీటిని శత్రువుకు అబేధ్యమైన రహస్య పార్టీ నిర్మాణాలుగా పరిగణించలేమని, ఇదే బలహీనత శత్రువుకు పార్టీని నిర్మూలించేందుకు పూర్తి అవకాశాన్ని ఇచ్చిందని పేరొన్నారు. 2007లో జరిగిన పార్టీ కాంగ్రెస్‌లో దండకారణ్యం, బీహార్–జార్ఖండ్‌లలో బేస్ ఏరియాలను నిర్మించే కేంద్ర కర్తవ్యాన్ని చేపట్టడం రెండో వ్యూహాత్మక తప్పిదమని వేణుగోపాల్ విమర్శించారు. పార్టీ బలాన్ని అతిగా అంచనా వేసి, శత్రువు బలాన్ని తకువ చేసి చూశామన్నారు. 2011 నుండే కిందిస్థాయి కామ్రేడ్స్ ఈ తప్పును సరిదిద్దుకోవాలని కోరినప్పటికీ, సీసీ పట్టించుకోలేదని అన్నారు. ఒక దశాబ్దం పాటు నష్టపోయామని తెలిపారు. ఇప్పటికైనా అమరుల రక్తతర్పణం నుండి గుణపాఠాలను తీసుకుందామని పేర్కొన్నారు. రహస్య, చట్టబద్ధ పోరాటాల మధ్య సమన్వయాన్ని కొనసాగించడంలో సెంట్రల్ కమిటీ పూర్తిగా విఫలమైందని ఇది మూడో తప్పిదమని వేణుగోపాల్ అభిప్రాయపడ్డారు.

2006 నూతన అటవీ చట్టం ప్రకారం ప్రభుత్వం ఇచ్చే భూమి పట్టాలను 'బేస్ ఏరియాలు నిర్మిస్తున్నామనే ధీమాతో' వ్యతిరేకించాం. దండకారణ్యంలోని రైతులకు మన జనతన సరార్‌లే పట్టాలిస్తాయని చెప్పాం, కానీ ఆ పట్టాలకు వ్యవస్థలో గుర్తింపు లేదనే ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను విస్మరించామని తెలిపారు. ప్రజలు తమ జీవితావసరాల కోసం అనివార్యమైన ఆధార్ కార్డులు తెచ్చుకోవడాన్ని కూడా పార్టీ వ్యతిరేకించడం, ప్రజలు దొంగచాటుగా ప్రభుత్వ అధికారుల వద్దకు వెళ్లి వాటిని పొందాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేరొన్నారు. 'ఇప్పుడు మనకు సానుకూల మార్పు కావాలి. ఉద్యమాన్ని కాపాడుకోవడం, క్యాడర్‌ను రక్షించుకోవడం కావాలి. అనవసర త్యాగాలకు అంతం పలుకుదాం. నూతన పద్ధతులలో పురోగమిద్దాం. అంతిమ విజయం ప్రజలదే' అంటూ మల్లోజుల తన లేఖను ముగించారు. తాను కేంద్ర కమిటీలో 28 ఏండ్లు, పొలిట్ బ్యూరోలో 18 ఏండ్లు సభ్యుడిగా ఉన్నట్టు మల్లోజుల తెలిపారు. ప్రస్తుతం ఉద్యమం ఎదురొంటున్న వైఫల్యాలకు, భారీ నష్టాలకు నైతిక బాధ్యత వహిస్తూ, యావత్ పార్టీ క్యాడర్‌కు బహిరంగ క్షమాపణలు చెప్పారు. ఇంతటి నష్టాలకు దారితీసిన నాయకత్వంలో కొనసాగడానికి అనర్హుడిని అని ప్రకటించారు. గతంలో దివంగత ప్రధానకార్యదర్శి కామ్రేడ్ బసవరాజు (నంబాల కేశవరావు) కూడా ప్రభుత్వంతో శాంతి చర్చల ప్రక్రియను ప్రారంభించారని, ఏప్రిల్ 2025 నాటికి ఈ నిర్ణయం అనివార్యమని భావించారని గుర్తు చేశారు.

## నీటిపాదరుదల శాఖలో కుదపు

నీటిపారుదలశాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్‌వోసీల జారీ విషయంలో ఇంజినీర్లపై వచ్చిన ఆరోపణల ఆధారంగా ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. బదిలీ అయిన ఇంజినీర్లలో ఈఈలు, డీఈఈలు, ఏఈఈఈలు ఉన్నారు. గతంలో వచ్చిన ఆరోపణలతోపాటు, క్షేత్ర స్థాయిలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు రావడంతో సమూల ప్రక్షాళన చేసేందుకు ప్రభుత్వం క్షేత్రస్థాయి ఇంజినీర్లను బదిలీ చేసింది. హైదరాబాద్ సర్కిల్ పరిధిలోనే 60 మందికిపైగా ఇంజినీర్లపై బదిలీ వేటు వేయడం గమనార్హం. వీరంతా ఒకేచోట తిష్టవేసి అక్రమలకు పాల్పడుతున్నారని ప్రభుత్వానికి నివేదికలు అందాయి. దీంతో వీరిని బదిలీలతో సమస్యకు చెక్ పెట్టాలని చూస్తోంది.

## రిజర్వేషన్లు బిసిల హక్కు


అవకాశాలు అందిపుచ్చుకోలేక పోతున్నారని అన్నారు. రిజర్వేషన్లు మాత్రమే ఈ సమస్యకు పరిష్కారం చూపగలవని అన్నారు. మానత్వపు పునాదులపై కొత్త సమాజం ఏర్పాటు చేసేందుకే అవి ఉన్నట్లు చెప్పారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రిజర్వేషన్ల సాధన కోసం ప్రొఫెసర్ పీఎల్. విశ్వేశ్వర్‌రావు నేతృత్వంలో ఒక సబ్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఇతర సంఘాలతో కలిసి ఈ కమిటీ కృషి చేస్తుందన్నారు. రిజర్వేషన్ల అంశంపై కొన్ని పార్టీలు ద్వంద వైఖరి అవలంబిస్తున్నాయి. కేసులు వేసిన వ్యక్తులకు మద్దతు తెలుపుతూ.. బీసీలకు అన్యాయం జరిగిందని ప్రచారం చేస్తున్నాయి. తెజసకి రెండు నాలుకల ధోరణి లేదు. 42 శాతం బీసీ రిజర్వేషన్లకు సంపూర్ణ మద్దతు తెలుపుతుంది. కేంద్రంపైన ఒత్తిడి తీసుకొచ్చి బీసీ బిల్లును ఆమోదించేందుకే మా పోరాటం అని అన్నారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ర్యాలీలు, సమావేశాలు, ధర్నాలు నిర్వహిస్తామని తెజస ఉపాధ్యక్షుడు పీఎల్. విశ్వేశ్వర్‌రావు అన్నారు. సుప్రీం కోర్టులో న్యాయపరంగా పోరాటం చేస్తామన్నారు. 16న గవర్నర్‌ను కలిసి వినతి పత్రం అందజేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్లపై తెజస పలు తీర్మానాలు చేసింది. బీసీ సంఘాలు 18న నిర్వహించే బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించింది. మరోవైపు బీసీ రిజర్వేషన్లపై కోర్టు స్టే ఇవ్వడంలో న్యాయం లేదని ఎంపీ, బీసీ రిజర్వేషన్ల సాధన సమితి కన్వీనర్ ఆర్. కృష్ణయ్య తెలిపారు. స్టే ఇవ్వడం ద్వారా బీసీల నోటికాడ ముద్దను లాక్కుందని వ్యాఖ్యానించారు. బీసీల వాదన వినకుండా కోర్టు ఏకపక్షంగా స్టే ఇచ్చిందన్నారు.

## దేశంలో మొదటి ఎఐ సిటీగా మారనున్న విశాఖ

ప్రేరణగా పేర్కొన్నారు పవన్ కల్యాణ్.. విశాఖలో ఎఐ డేటా సెంటర్ సాధన సీఎం చంద్రబాబు నాలుగు దశాబ్దాల విజనరీ లీడర్‌షిప్‌కు నిదర్శనంగా అభివర్ణించిన ఆయన.. ఎఐ టెక్నాలజీతో ప్రతి పౌరుడి జీవన ప్రమాణాలు మెరుగుపరచాలన్న లక్ష్యం.. ప్రభుత్వం మాత్రమే కాదు, ఈ కొత్త ప్రగతి యుగానికి అందరం అవసరం అన్నారు. యువత కొత్త ఆవిష్కరణలు చేయాలి, విద్యావేత్తలు పరిశోధనలో ముందుండాలి.. పౌరులు చురుకుగా పాలుపంచుకోవాలి, పరిశ్రమలు విస్తరణకు ముందుకు రావాలి. భవిష్యత్ భారత నిర్మాణంలో విశాఖ కీలక కేంద్రంగా అవతరించనుంది.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గూగుల్ చారిత్రాత్మక భాగస్వామ్యం అవుతుంది.. 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడి వస్తుందన్నారు. ఈ ప్రాజెక్టుతో ఆంధప్రదేశ్, దేశం డిజిటల్ రంగంలో కొత్త దిశగా అడుగుపెట్టనుంది అన్నారు పవన్ కల్యాణ్.. వేలాది ఉద్యోగావకాశాలు సృష్టించబోతున్న డేటా సెంటర్ ప్రాజెక్ట్ ఇది.. యువతకు ఆధునిక టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్కిల్స్‌లో కొత్త అవకాశాలు వస్తాయి.. డిజిటల్ యుగంలో భారత స్థాయిని గ్లోబల్ లీడర్‌గా బలోపేతం చేసే ప్రాజెక్ట్ ఇది.. దీనిని సహకారం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు.. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్, మంత్రి నారా లోకేష్, గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ సహకారానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు.

# ఆనాడు హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్

హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ తీసుకొచ్చాం. ప్రస్తుతం విశాఖకు గూగుల్‌ను తీసుకొస్తున్నాం. సాంకేతికతలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయి. డిజిటల్ కనెక్టివిటీ, డేటా సెంటర్, ఏఐ, రియల్‌టైమ్ డేటా కలెక్షన్లు ముఖ్యమైనవి. సాంకేతికను అందిపుచ్చుకోవడంలో ఏపీ ముందుంటుంది. 2047 నాటికి వికసిత్ భారత్ మనందరి లక్ష్యం. హార్డ్ వర్క్ కాదు.. స్మార్ట్ వర్క్ నినాదం తీసుకొచ్చాం. ఐదేళ్లలో గూగుల్ 15 బిలియన్ డాలర్లు ఖర్చు పెడతామనడం సంతోషదాయకం. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటులో ప్రధాని మోదీ కీలకంగా వ్యవహరించారు.




ప్రధానితో పాటు కేంద్రమంత్రులు అశ్వినీ వైష్ణవ్, నిర్మలా సీతారామన్‌కు ధన్యవాదాలు తెలిపారు. గూగుల్ డేటా సెంటర్‌ను విశాఖకు తీసుకురావడంలో లోకేశ్ ప్రధాన పాత్ర పోషించారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీ నిర్మాణం, ఐటీ రంగాన్ని ప్రోత్సహించా. ఐటీతో చాలా కాలంగా అనుసంధానమై ఉన్నా. రియల్‌టైమ్ డేటా, హిస్టారికల్ డేటా సాయంతో వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు అవకాశం కలుగుతుంది. ఇతర దేశాలతో పోలిస్తే టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో భారత్ ప్రత్యేకం. వన్ ఫ్యామిలీ–వన్ ఎంటర్‌ప్రెన్యూర్ ద్వారా రాష్ట్రంలో పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందిస్తాం. ప్రతి కుటుంబానికి ఏఐని దగ్గరచేసేలా ప్రయత్నిస్తాం అని చంద్రబాబు అన్నారు.

ముఖ్యంగా ప్రధాని మోదీ మద్దతుతో ఇది సాధ్యం అయ్యిందన్నారు. తాను చూసిన ప్రధాన మంత్రులలో మోదీ ప్రత్యేకమన్నారు. విజినరీ, ఆలోచన తీరు, నిర్ణయాలు తీసుకోవడంలో ఆయనను ఎవరూ అందుకోలేరని కొనియాడారు. ప్రధాని సారథ్యంలో 2047 కంటే ముందుగానే భారత దేశం అభివృద్ధి చెందిన దేశంగా అవతరిస్తుందని స్పష్టం చేశారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ , కేంద్ర ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ సహకారం అందించారన్నారు. విశాఖపట్నానికి గూగుల్ రావడంతో విప్లవాత్మక మార్పులు వస్తాయని తెలిపారు. గూగుల్ డాటా సెంటర్‌కు అన్ని విధాల ఏపీ ప్రభుత్వం సహకరిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఐటీ రంగంలో అనేక మార్పులు వస్తాయని... పలు కంపెనీలు గూగుల్ బాటలో పయనించే అవకాశం ఉందన్నారు. నైతిక విలువలతో కూడిన ఏఐ టెక్నాలజీ అవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కొత్త ఆవిష్కరణలు అందిపుచ్చుకోవడంలో చంద్రబాబు ప్రభుత్వం ముందంజలో ఉందని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ దూరదృష్టితో అనేక సంస్కరణలు వచ్చాయని చెప్పారు. కొత్త ఆవిష్కరణలను అందిపుచ్చుకోవడంలో చంద్రబాబు ప్రభుత్వం ముందుందన్నారు. అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను 2047నాటికి సగర్వంగా నిలబెట్టాలన్న కల సాకారమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సాంకేతికత ప్రపంచాన్నే మార్చేస్తోందని మరో కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. ఈ రంగంలో ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని చెప్పారు. నైపుణ్యం ఉన్న యువతకు మరిన్ని అవకాశాలు రాబోతున్నాయన్నారు.

## తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసు

ఆదేశించింది. ఈ కేసులో క్లౌడ్, యాపిల్ క్లౌడ్ సమాచారం ఇవ్వాల్సిందేనని స్పష్టం చేసింది. యూజర్, పాస్‌వర్డ్‌ల సమాచారం ఇవ్వాలని జస్టిస్ నాగరత్న ధర్మాసనం ఆదేశించింది. ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో సమాచారం తీసుకోవాలని సిట్‌కు సూచించింది. సమాచారం చెరిపేందుకు యత్నించినట్లు తేలితే తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని కోర్టు పేర్కొంది. ఈ మేరకు ఈ కేసులో ప్రధాన నిందితుడు, మాజీ డీఎస్పీ ప్రభాకర్ రావు సిట్ అధికారులు కోరిన సమాచారాన్ని తప్పనిసరిగా అందించాలంటూ సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ నాగరత్న ధర్మాసనం ఈ ఆదేశాలను జారీ చేస్తూ, దర్యాప్తు ప్రక్రియలో సహకరించడం ప్రతి నిందితుడి బాధ్యత. సిట్ అడిగిన వివరాలు ఇవ్వకపోవడం చట్టవిరుద్ధం, అని వ్యాఖ్యానించింది. ముఖ్యంగా ప్రభాకర్ రావు తన క్లౌడ్ డేటా, అలాగే యాపిల్ క్లౌడ్‌లో ఉన్న సమాచారం మొత్తం సిట్‌కు అందించాలన్నది కోర్టు స్పష్టం చేసింది. అదేవిధంగా, ఆన్‌లైన్ ఖాతాలకు సంబంధించిన యూజర్‌నేమ్, పాస్‌వర్డ్‌లు కూడా సిట్ అధికారులు పొందేలా చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. అయితే, ఆ సమాచారం సేకరణ సమయంలో ఫోరెన్సిక్ నిపుణులు తప్పనిసరిగా హాజరై ఉండాలని కూడా కోర్టు సూచించింది. ఇది దర్యాప్తు పారదర్శకతను నిర్ధారించడమేనని పేర్కొంది. తద్వారా, సిట్ అధికారులు ఫోరెన్సిక్ బృందం సమక్షంలో డిజిటల్ ఆధారాలను సేకరించి దర్యాప్తును కొనసాగించవచ్చు. ప్రభాకర్ రావు లేదా ఇతర నిందితులు ఆ సమాచారాన్ని చెరిపేందుకు లేదా మార్చేందుకు యత్నించినట్లు తేలితే, ఆ అంశంపై తదుపరి కఠిన చర్యలు తీసుకుంటామని సుప్రీంకోర్టు హెచ్చరించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఈ తీర్పు సిట్ దర్యాప్తుకు మరింత బలం చేకూర్చనుంది. డిజిటల్ ఆధారాలు సేకరణకు సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన స్పష్టమైన మార్గదర్శకాలు, ఈ కేసులో కొత్త మలుపు తిప్పే అవకాశముందని న్యాయవర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక ప్రభాకర్ రావు సిట్ ఆదేశాలను పాటించి వివరాలు సమర్పిస్తారా లేదా అనే అంశం, రాబోయే రోజుల్లో ఈ కేసు దిశను నిర్ణయించనుంది.

## సదర్ సమ్మేళనానికి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిని ఆహ్వానించిన అఖిల భారత యాదవ సంఘం



**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 14:**
ఈనెల 25న నల్లగొండ NG కాలేజ్ గ్రౌండ్ లో జరిగే సదర్ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ని డా.బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సెక్రటేరియట్ లో మంగళవారం నల్లగొండ జిల్లా అఖిల భారత యాదవ సంఘం నేతలు కలిశారు. సదర్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమ పోస్టర్ ను మంత్రి ఆవిష్కరించారు. మంత్రిని ఆహ్వానించిన వారిలో జిల్లా అధ్యక్షుడు ఏడు కొండలు,మాజీ కౌన్సిలర్ అల్లి సుభాష్ యాదవ్,మద్ది శ్రీనివాస్ యాదవ్,గంగుల చందు వంశీ యాదవ్,బెల్లి నాగరాజు యాదవ్,చిన బోయిన వెంకన్న యాదవ్,గుండబోయిన వెంకన్న యాదవ్,శివ,వంశీ,లింగయ్య, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## ములుగు జిల్లా సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి సీతక్క విజ్ఞప్తి

**- సానుకూలంగా స్పందించిన ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**




**హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 14:**
సచివాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని సాగు నీటి ప్రాజెక్టులపై ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క హాజరయ్యారు. సమావేశంలో ములుగు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై చర్చ జరిగింది. ములుగు జిల్లాలో కొనసాగుతున్న ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని మంత్రి సీతక్క కోరారు. ఏటూరు నాగరం, మంగపేట మండలాల్లో గోదావరి నది వద్ద రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను తక్షణం పూర్తి చేయాలని ఆమె సూచించారు. అలాగే రామప్ప సరస్సుపై పొట్లాపూర్ ఎత్తిపోతల పథకానికి పరిపాలన అనుమతులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. రామప్ప నుండి లక్న వరం వరకు దేవాదుల పైప్‌లైన్ పనులను ప్రారంభించాలని సీతక్క సూచించారు. ములుగు నియోజకవర్గానికి గోదావరి జలాలు అందేలా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని మంత్రి సీతక్క కోరారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ములుగు ప్రాంతంలోని పెండింగ్ ప్రాజెక్ట్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రాజెక్ట్‌ల పురోగతిపై సమగ్ర నివేదికను సమర్పించాలని ఇంజనీరింగ్ అధికారులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.

## దుర్గాపూర్ అత్యాచార ఘటన

**- ముగ్గురునిందితులతో పాటు, సహకరించిన వ్యక్తి అరెస్ట్**

**- నిందితుడి సోదరి ఇచ్చిన సమాచారంతో అరెస్ట్**



**కోల్‌కతా,అక్టోబర్14( వెలుతురు):**



పశ్చిమబెంగాల్‌లో తీవ్ర కలకలం రేపిన ఒడిశాకు చెందిన ఓ వైద్య విద్యార్థినిపై సామూహిక అత్యాచార ఘటన కేసులో అత్యాచారానికి పాల్పడిన ముగ్గురు నిందితులతో పాటు వారికి సహకరించిన మరో యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారు పారిపోయేందుకు సహకరించిన మరో యువకుడిని మంగళవారం అరెస్టు చేసినట్టు పేర్కొన్నారు. నిందితుడి సోదరి ఇచ్చిన సమాచారంతోనే పరారీలో ఉన్న అతడిని గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు. ఐదో నిందితుడు సఫీక్ దుర్గాపుర్‌లోని అందాల్ వంతెన కింద దాక్కున్నట్లు అతడి సోదరి రోజినా తమకు సమాచారం ఇవ్వడంతో అతడిని పట్టుకున్నట్లు తెలిపారు. తన సోదరుడు చేసిన తప్పునకు తగిన శిక్ష అనుభవించాలనే ఉద్దేశంతోనే పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు రోజినా మీడియాకు తెలిపింది. అత్యాచార ఘటనపై బాధితురాలు మాట్లాడుతూ భయానక క్షణాలను గుర్తు చేసుకుంది. శుక్రవారం రాత్రి తన స్నేహితుడితో కలిసి బయటకు వెళ్లినప్పుడు పలువురు దుండగులు తమను వెంబడించినట్లు తెలిపింది. వెంటనే తాము అడవి వైపు పరిగెత్తుతున్న సమయంలో తన స్నేహితుడు మరో వైపునకు వెళ్లగా..నిందితులు తనను బలవంతంగా అటవీప్రాంతంలోకి లాక్కెళ్లినట్లు పేర్కొంది. ఫోన్‌ను లాక్కొని తన స్నేహితుడికి కాల్ చేయాలని బెదిరించారని.. అతడు రాకపోవడంతో తనపై దారుణానికి పాల్పడ్డారని వెల్లడించింది. తాను ప్రతిఘటించడానికి ప్రయత్నిస్తుండగా..అరిస్తే మరికొంతమందిని పిలుస్తామని నిందితులు బెదిరించారంటూ ఆవేదన వ్యక్తం చేసింది. బాధితురాలి వాంగ్మూలం ఆధారంగా దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఇప్పటికే ఈ ఘటనలో ఐదుగురు నిందితులను కస్టడీలోకి తీసుకొని..విచారిస్తున్నట్లు వెల్లడించారు. నిందితులను ఘటనా స్థలానికి తీసుకువెళ్లినట్లు తెలిపారు.

# సీఎం రేవంత్ పాలనలో హైదరాబాద్ కు మహర్దశ

**- జూబ్లీ హిల్స్ ఓటర్లు చారిత్రక తీర్పు ఇవ్వాలి**

**- మంత్రి తుమ్మల**




**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 14:**
సీఎం రేవంత్ రెడ్డి పాలనలో హైదరాబాద్ కు మహర్దశ పట్టనుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. హైదరాబాద్ అభివృద్ధి కోరే వారు జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. మంగళవారంజూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని వెంగళరావు నగర్ డివిజన్‌లో జరిగిన బూత్ కమిటీ స్థాయి సమావేశంలో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ప్రజల మనోభావాలకు అనుగుణంగా విద్యావంతుడు, సేవాభావం కలిగిన వ్యక్తి నవీన్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్నారని తెలిపారు. ప్రతి కార్యకర్త జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునే లక్ష్యంగా తీసుకుని పనిచేయాలని పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు 'ఓటు చోరీ' కార్యక్రమం, సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి," అని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో జూబ్లీహిల్స్ ప్రజలకు ఎటువంటి అభివృద్ధి జరగలేదని విమర్శించారు. వారి పాలన రామరాజ్యం కాదు, రావణ రాజ్యం. ప్రజలు తమను మళ్లీ నమ్మరని బీఆర్ఎస్ గ్రహించాలి," అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గత రెండేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా, ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ప్రత్యక్షంగా కనబడుతున్నాయని తెలిపారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం విద్యావంతుడైన, సేవా మనస్కుడైన నవీన్ యాదవ్ ని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఇక గత ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి గెలుపొందిన చరిత్రను ప్రజలు మరచిపోలేదని అన్నారు. ఒక ఆడపిల్లను రోడ్డుమీదకు తీసుకువచ్చి కన్నీళ్లు పెట్టించే నాటకాలు వేసే స్థితి టీఆర్ఎస్ పార్టీదే," అని మంత్రి పేర్కొన్నారు. ఈ ఉపఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో నవీన్ యాదవ్ ని గెలిపించి, టీఆర్ఎస్ అవినీతి గుట్టను బహిర్గతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. టీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న అబద్ధపు అపోహలకు లొంగకుండా, నిజాలను ప్రజల్లోకి చురుకుగా తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలదేనని అన్నారు. గత రెండు నెలలుగా నియోజకవర్గ ప్రజల్లో కాంగ్రెస్ అభివృద్ధి పథకాలను వివరిస్తూ కృషి చేస్తున్న వివిధ కార్పొరేషన్ చైర్మన్‌లకు మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక సీట్లు గెలుచుకునేలా మార్గం సుగమం చేస్తుంది," అని అన్నారు.

# మర్చంట్ నేవీ లో ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు


**- కెప్టెన్ అశుతోష్ విజయ్ ఆపండ్కర్**

**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 14:**
డీజీ షిప్పింగ్ సాగర్ మే సమ్మాన్ కార్యక్రమం లో భాగంగా ఈ రోజు సీవీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో మర్చంట్ నేవీ – ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు అంశంపై సెమినార్ జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా హాజరైన డీజీ షిప్పింగ్ నోడల్ ఆఫీసర్,ట్రైనింగ్ రహమాన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అశుతోష్ కుమార్ అపండ్కర్ మాట్లాడుతూ మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులకు మర్చంట్ నేవీ లో అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని వివరించారు. నేవీ రంగంలో మహిళలకు పెద్ద ఎత్తున అవకాశాలు కల్పించాలని,మహిళా సాధికారత సాధించే లక్ష్యంతో ముందుకు వెళుతున్నామని అన్నారు. మెకానికల్ ఇంజనీరింగ్ తరువాత మర్చంట్ నేవీ లో ఒక సంవత్సరం శిక్షణ ఉంటుందని వెంటనే 100 శాతం ఉద్యోగాలు మంచి జీతంతో దొరుకుతాయని తెలిపారు. ట్రైనింగ్ షిప్ రహమాన్ మర్చంట్ నేవీ శిక్షణలో అనేక కోర్సులు అందిస్తుందని వివరించారు. తెలంగాణ రాష్ట్రం నుండి మర్చంట్ నేవీ లో విద్యార్థుల సంఖ్య పెరగాలని ఆకాంక్షించారు.




మర్చంట్ నేవీ లో ట్రైనింగ్ తీసుకుంటున్న విద్యార్థిని భీమగాని సత్య మాట్లాడుతూ విద్యార్థులు రొటీన్ కు భిన్నంగా ఆలోచించాలని,ప్రత్యేక శిక్షణతో నేవీ రంగంలోకి మంచి జీతంతో అడుగు పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిజి షిప్పింగ్ నోడల్ ఆఫీసర్, టీఎస్ రహమాన్ ప్రిన్సిపాల్ డాక్టర్ అశుతోష్ విజయ్ అపండ్కర్ తో పాటు,అధ్యాపకురాలు మనీషా పోండే,భీమగాని సత్య, సీవీఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ , మెకానికల్ ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ వెంకటరమణ, ఫాకల్టీ శ్రీనివాసరెడ్డి ,సీనియర్ జర్నలిస్ట్ భీమగాని మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విఎంహోమ్ లో మర్చంట్ నేవీ అవగాహన సదస్సు పాల్గొన్న కెప్టెన్ అశుతోష్ విజయ్ ఆపండ్కర్






**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 14:**
డీజీ షిప్పింగ్ సాగర్ మే సమ్మాన్ కార్యక్రమం లో భాగంగా మంగళవారం రోజున విక్టోరియా మెమోరియల్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు పదవతరగతి,ఇంటర్ తరువాత ఉద్యోగ అవకాశాలు అంశంపై సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా హాజరైన డీజీ షిప్పింగ్ నోడల్ ఆఫీసర్,ట్రైనింగ్ రహమాన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అశుతోష్ కుమార్ అపండ్కర్ మాట్లాడుతూ పదవతరగతి ,ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులకు మర్చంట్ నేవీ లో అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని వివరించారు. నేవీ రంగంలో మహిళలకు పెద్ద ఎత్తున అవకాశాలు కల్పించాలని,మహిళా సాధికారత సాధించే లక్ష్యంతో ముందుకు వెళుతున్నామని అన్నారు. మర్చంట్ నేవీ లో పదవతరగతి తరువాత ఒక సంవత్సరం శిక్షణ ఉంటుందని ,ఇంటర్మీడియట్ తరువాత మూడు సంవత్సరాల బీఎస్సీ డిగ్రీ చదివిన వెంటనే 100 శాతం ఉద్యోగాలు మంచి జీతంతో దొరుకుతాయని తెలిపారు. ట్రైనింగ్ షిప్ రహమాన్ మర్చంట్ నేవీ శిక్షణలో అనేక కోర్సులు అందిస్తుందని వివరించారు. తెలంగాణ రాష్ట్రం నుండి మర్చంట్ నేవీ లో విద్యార్థుల సంఖ్య పెరగాలని ఆకాంక్షించారు. మర్చంట్ నేవీ లో ట్రైనింగ్ తీసుకుంటున్న విద్యార్థిని భీమగాని సత్య మాట్లాడుతూ విద్యార్థులు రొటీన్ కు భిన్నంగా ఆలోచించాలని,ప్రత్యేక శిక్షణతో నేవీ రంగంలోకి మంచి జీతంతో అడుగు పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిజి షిప్పింగ్ నోడల్ ఆఫీసర్, టీఎస్ రహమాన్ ప్రిన్సిపాల్ డాక్టర్ అశుతోష్ విజయ్ అపండ్కర్ తో పాటు,అధ్యాపకురాలు మనీషా పోండే,భీమగాని సత్య, విఎంహోమ్ ప్రిన్సిపాల్ సి.నర్సింహారెడ్డి , సూపరింటెండెంట్ లక్ష్మి పార్వతి,పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు భీమగాని మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## తాలిబన్ నేతను ఎలా స్వాగతిస్తారు

**ఎక్స్ వేదికగా మండిపడ్డ జావేద్ అఖ్తర్**

**న్యూఢిల్లీ,అక్టోబరు14( వెలుతురు):**
అఫ్ఘానిస్తాన్ విదేశాంగ మంత్రి, సీనియర్ తాలిబాన్ నాయకుడు అమీర్ ఖాన్ ముత్తకీ భారత పర్యటన సందర్భంగా ఆయనకు లభించిన ఆదరణపై దిగ్గజ బాలీవుడ్ గేయరచయిత జావెద్ అఖ్తర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా స్పందించిన ఆయన.. ప్రపంచంలోనే అత్యంత దారుణమైన ఉగ్రవాద సంస్థగా పేరొందిన తాలిబాన్ ప్రతినిధికి ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తామని ఉపన్యాసాలు ఇచ్చే బీజేపీ ప్రభుత్వం అందిస్తున్న గౌరవం, స్వాగతం చూస్తుంటే సిగ్గుతో తన తల వాలిపోతుందని జావేద్ తెలిపాడు. అలాగే ఉత్తరప్రదేశ్‌లోని దారుల్ ఉలూమ్ దియోబంద్ ఇస్లామిక్



సెమినరీలో ముత్తకీకి అందించిన గౌరవప్రదమైన స్వాగతంపై కూడా అఖ్తర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమ్మాయిల విద్యను పూర్తిగా నిషేధించిన వ్యక్తులలో ఒకరైన తమ ఇస్లామిక్ హీరోకు ఇంతటి గౌరవం ఇచ్చిన దియోబంద్‌కు కూడా సిగ్గుండాలి అని ఆయన ఘాటుగా విమర్శించారు. చివరగా, 'నా భారతీయ సోదరీ సోదరులారా! మన దేశంలో ఏం జరుగుతోంది? అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. కాగా, ఈ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

## ఎపి హైకోర్టుకు ముగ్గురు న్యాయమూర్తుల బదిలీ




**న్యూఢిల్లీ,అక్టోబరు14( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ముగ్గురు న్యాయమూర్తులు బదిలీ అయ్యారు. గుజరాత్ హైకోర్టు నుంచి జస్టిస్ మానవేంద్రనాథ్‌రాయ్, అలహాబాద్ హైకోర్టు నుంచి జస్టిస్ దూండి రమేష్, కలకత్తా హైకోర్టు నుంచి జస్టిస్ సుబేందు సమంత బదిలీ అయ్యారు. ఈ ముగ్గురు జడ్జిలను ఏపీ హైకోర్టుకు బదిలీ చేయాలని గతంలో సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది. కొలీజియం సిఫారసు మేరకు ముగ్గురు న్యాయమూర్తుల బదిలీకి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తాజాగా ఆమోదం తెలపగా.. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## లోన్ పేరుతో సైబర్ మోసం

**దాదాపు 8లక్షలు పోగొట్టుకున్న వ్యక్తి**

**హైదరాబాద్,అక్టోబరు14( వెలుతురు):**
సైబర్ మోసాల ఎంతగా అవగాహన కల్పిస్తున్న ప్రజలు మోసపోతునే ఉన్నారు. తాజాగా హైదరాబాద్‌లోని బేగంపేటలో ఓ వ్యక్తిని సైబర్ కేటుగాళ్లు మోసగించారు. ఈ కేసుకి సంబంధించిన వివరాలను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు మంగళవారం వెల్లడించారు. హైదరాబాద్‌లో ఫేక్ ఎన్జీవో లోన్ స్కామ్ వెలుగులోకి వచ్చింది. ఈ స్కాంలో రూ.7.9 లక్షలు బేగంపేటకు చెందిన 30 ఏళ్ల వ్యక్తి మోసపోయాడు. వాట్సాప్ కాల్‌లో ఫౌండర్ సల్మాన్ ఖాన్ డీపీతో ఓ వ్యక్తి రూ.50 లక్షల లోన్ హామీ ఇచ్చాడు. మొదటగా రూ.10 లక్షలు కట్టాలని అడిగాడు. ఆ తర్వాత లోనుకి కావాల్సిన పైసలు ఇస్తానని నమ్మబలికాడు. ఇది నిజమనుకున్న బాధితుడు రూ.7.9లక్షలు కట్టాడు. ఆ తర్వాత బాధితుడిని నేరగాళ్లు మోసం చేశారు. చివరికి మోసపోయినట్లు గ్రహించి బాధితుడు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.అపరిచిత వ్యక్తుల లోన్ ఆఫర్లను నమ్మవద్దని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు సూచించారు. ముందస్తు ఫీజులు, టాక్స్‌లు కట్టవద్దని తెలిపారు. సెలబ్రిటీ డీపీలు లేదా అనుమానాస్పద అకౌంట్లపై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ధ్రువీకరించిన రిజిస్టర్ సంస్థల ద్వారా మాత్రమే లోన్ అభ్యర్థించాలని సూచించారు. సైబర్ క్రైమ్ మోసం జరిగితే డయల్ – 1930 ద్వారా లేదా ఫిర్యాదు చేయాలని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు సూచించారు.

# సంపాదకీయం.. మమతా బెనర్జీ బాధ్యతా రాహిత్యం





సమాజంలో రాక్షస ప్రవృత్తి పెరుగుతోంది. అత్యాచారాలు, హత్యలు, హత్యాకాండలు పెచ్చుమీరడం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా వరుస ఘటనలు తీవ్రమైనవిగా పరిగణించాలి. ప్రభుత్వాలు ఈ తరహా నేరాలపై అధ్యయనం చేయాలి. కట్టడికి కఠిన చర్యలు తీసుకోవాలి. పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, ఎపి, తెలంగాణ ఇలా అనేక రాష్ట్రాల్లో సభ్యసమాజం తలదించుకునేలా ఘటనలు జరుగుతున్నాయి. చివరకు చిన్నారి బాలలపైనా మూర్ఖులు లైంగికదాడులకు పాల్పడడం దారుణం. హైదరాబాద్‌లో, ఉమ్మడి వరంగల్ జిల్లాలో బాలలపై ఉపాధ్యాయులే లైంగిక దాడికి తెగించడం దుర్మార్గపు చర్య. ఇలాంటి వారిని బహిరంగం గానే ఉరితీయాలి. ఇకపోతే మళ్లీ అక్కడక్కడా పరువు హత్యలు సాగుతున్నాయి. కులాలు, మతాలు కలవక పోవడంతో ప్రేమ పెళ్లిళ్లకు అడ్డుపడుతున్నారు. ఇలా సమాజంలో భయం లేకపోవడం వల్ల, చట్టాల్లో లొసుగుల వల్ల ప్రజల్లో రాక్షసత్వం పెరిగిపోతోంది. అత్యాచారాలు సులవుగా చేసేస్తున్నారు. దొంగతనాలు, హత్యలకు కొదువే లేదు. ఇవన్నీ ఒక ఎత్తయితే బెంగాల్ సిఎం మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యల్యు బాధ్యతా రహితంగా ఉన్నాయి. అత్యాచార ఘటనపై స్పందిస్తూ..అర్ధరాత్రి ఆ అమ్మయి ఒంటరిగా ఎందుకు బయటకు వచ్చిందని పెడసరంగా ప్రశ్నించారు. ఒక సిఎంగా ఉన్న మమత మహిళ అయినా ఇలాంటి విషయాల్లో కనీస ఇంగితం లేకుండా మాట్లాడారు. కొన్నేళ్లుగా మహిళలపై నేరాల్లో బెంగాల్, కోల్‌కతా ముందువరసలో ఉంటున్నాయని నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో వార్షిక నివేదికలు ఘోషిస్తున్నాయి. దుర్గాపూర్ అత్యాచార దుర్ఘటనను ఖండిస్తూ మహిళలు, విద్యార్థులు, డాక్టర్స్ సంఘాలు, ఆరోగ్య కార్యకర్తల నుంచి రెండు రోజులుగా ఆందోళనలు పెల్లుబకగా, బాధ్యత కలిగిన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమత స్పందన బాధితు రాలిని, కుటుంబ సభ్యులను, యావత్ మహిళాలోకాన్ని కించపరిచింది. రాత్రిపూట క్యాంపస్ నుంచి బయటికి ఎందుకు వెళ్లింది, ఆ సమయంలో ఏం పని, అని సిఎం అసహనం చెందారు. ఏ సమయంలోనైనా బయటికి వెళ్లడం ప్రాథమిక హక్కు అయినప్పటికీ స్త్రీలు రాత్రుళ్లు రోడ్లపైకి రాకూడదని విరుచుకుపడ్డారు. ప్రతి ఒక్క మహిళ ఇంటి ముందు పోలీసులను కాపలాగా పెట్టలేమంటూ మహిళా భద్రతపై చేతులెత్తేశారు.పశ్చిమ బెంగాల్ దుర్గాపూర్‌లో ఐక్యూ ప్రైవేటు మెడికల్ కాలేజీ విద్యార్థినిపై కాలేజీ క్యాంపస్ పరిసరాల్లో జరిగిన సామూహిక అత్యాచారం బెంగాల్‌లో మహిళా భద్రతా వైఫల్యాన్ని మరొకసారి బట్టబయలు చేసింది. ఒరిస్సాకు చెందిన విద్యార్థిని వైద్య విద్యనభ్యసించేందుకు ఆ కాలేజీలో చేరగా ఈ ఘోరం చోటు చేసుకుంది. శుక్రవారం రాత్రి తన స్నేహితునితో కలిసి డిన్నర్‌కు క్యాంపస్ వెలుపలికి వెళ్లగా విద్యార్థినిని మృగాళ్లు అటకాయించి చేతిలోని ఫోన్‌ను లాక్కొని దగ్గరలోని దట్టమైన చెట్లలోకి బలవంతంగా లాక్కెళ్లి అఘాయిత్యానికి ఒడిగట్టారు. విషయం బయటికి చెబితే తీవ్రమైన పర్యవసానాలు ఉంటాయని దుండగులు బాధితురాలిని భయపెట్టారు. ఫోన్‌ను తిరిగి ఇచ్చేందుకు డబ్బులు డిమాండ్ చేశారు. ప్రస్తుతం బాధితురాలు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నది. కాగా విద్యార్థినిని డిన్నర్‌కు బయటికి తీసుకెళ్లిన యువకుడు మధ్యలోనే పరారయ్యాడని అంటున్నారు. అందుకే అతనిపైనా అనుమానాలు కలుగుతున్నాయి. అత్యాచారంలో ఈ ఫ్రెండ్ పాత్ర తెలియాలంటే పోలీస్ దర్యాప్తు ముమ్మరంగా జరగాలి. బాధితురాలికి న్యాయం చేయాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని దుర్గాపూర్, కోల్‌కతా, బెంగాల్ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు, నిరసన ప్రదర్శనలు కొనసాగుతున్నాయి. జాతీయ మహిళా కమిషన్ బెంగాల్‌లో మహిళలకు సరైన భద్రత కల్పించాలని మమత ప్రభుత్వాన్ని ఆదేశించింది. నిరుడు ఆగస్టులో ఆర్‌జి కర్ ఆస్పత్రిలో రాత్రిపూట వైద్య విధుల్లో ఉన్న లేడీ ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం, హత్య ఉదంతం సంచలనమైంది. ఆందోళనలతో బెంగాల్ రాష్ట్రం అట్టుడికింది. అయినా బెంగాల్లో మమతా బెనర్జీ పాలనతీరు మారలేదు. మహిళలకు రక్షణ కల్పించడం లేదు. అంటే మృగాళ్లకు భయం కలగడం లేదు. దీనికితోడు మమత చేసిన వ్యాఖ్యలు మృగాళ్లకు ఊతమిచ్చేలా ఉన్నాయి. ఏం మాట్లాడాలో కూడా తెలియని బాధ్యతారహిత నాయకులు ఉండడం సిగ్గుచేటు. ఆర్‌జికర్ ఆస్పత్రి వ్యవహారంలో అంతా మాయ జరిగింది. అసలు నిందితులను వదిలేసి ఓ అమాయకుడిని అందులో ఇరికించేశారు. ఈ ఘటనపై దేశ వ్యాప్తంగానూ నిరసనలు మిన్నంటాయి. ఈ కేసులో సివిక్ పోలీస్ వలంటీర్ సంజరు రారుకి జీవిత ఖైదు పడింది. అసలు నిందితులను వదిలేశారని నేటికీ బాధితురాలి కుటుంబం పోరాడుతూనే ఉంది. ఆర్‌జి కర్ ఘోరాన్ని మరవకముందే దుర్గాపూర్ దారుణం సంభవించింది. ఈ ఏడాది జులైలో దక్షిణ కలకత్తా లా కాలేజీ విద్యార్థినిపై అత్యాచారం జరిగింది. రాష్ట్ర రాజధాని కోల్‌కతాలో కాలేజీ క్యాంపస్‌లలో విద్యార్థినులపై జరుగుతున్న వరుస అత్యాచారాలు విద్యా సంస్థలు, వాటి పరిసరాల్లో భద్రతా చర్యలపై డొల్ల తనాన్ని ప్రశ్నిస్తున్నాయి. పటిష్టమైన భద్రత, నిఘా, అప్రమత్తపు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేస్తున్నాయి. బిజెపిని విమర్శిస్తున్న మమతా బెనర్జీ తన ఏలుబడిలో బెంగాల్లో వరుస ఘటనలు జరుగుతున్నా కఠిన చర్యలు తీసుకోవడం లేదు. అత్యాచారం వంటి దారుణాలు జరిగినప్పుడు ఉన్నత పదవుల్లో ఉన్న వ్యక్తులు బాధ్యతగా ఉండాలి. బాధజతులకు న్యాయం జరుగుతుందన్న ఆత్మవిశ్వాసం వారిలో కలిగించాలి. నిందితులను కఠినంగా శిక్షించాలాలి. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కానీకుండా హెచ్చరికలు చేయాలి. మహిళలలో భయం పోగొట్టి భరోసా నింపాలి. ఇటువంటి స్పందనను ఒక మహిళా ముఖ్యమంత్రి నుంచి మహిళలు, ప్రజలు ఆశిస్తారు. కానీ మమత అందుకు విరుద్ధంగా ప్రవర్తించడం తగనిపని.

## సామాన్యులకు చుక్కలు చూపుతున్న బంగారం

**- సంపన్నులను కలవర పెడుతున్న ధరలు**

**- లక్షా 30 వేలు దాటేసిన బంగారు తులం ధర**



**హైదరాబాద్,అక్టోబర్14( వెలుతురు):**
సామాన్యులను దూరం చేసుకుంటున్న బంగారం సంపన్నులనూ సవాల్ చేస్తున్నది. కనీవినీ ఎరుగని రీతిలో రికార్డుల్ని బద్దలుకొడుతున్న పసిడి ధరలు.. రాకెట్ వేగంతో పైపైకి పరుగులు పెడుతున్నాయి. దేశీయ మార్కెట్‌లో బంగారం ధర చుక్కలు తాకుతోంది. అంతర్జాతీయ పరిణామాలు, పండగల సీజన్ కలిసొచ్చి పసిడి దూసుకెళ్తోంది. హైదరాబాద్‌లో రూ.1.30 లక్షలు దాటి పరుగులు పెడుతోంది.మంగళవారం ఒక్కరోజే తులం రేటు దాదాపు రూ.3,000 ఎగబాకింది. ఫలితంగా తులం బంగారం రూ.1.30 లక్షలు దాటి సరికొత్త రికార్డు సృష్టించింది.మార్కెట్ వర్గాల ప్రకారం.. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో తులం బంగారం ధర రూ.2,720 పెరిగి మునుపెన్నడూ లేనివిధంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,30,830కి ఎగబాకింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,21,150గా ఉంది. ఇక హైదరాబాద్‌లో కిలో వెండి ఒక్కరోజులోనే రూ.3వేలు పెరిగి రూ.1,86,200కి చేరింది. 2025లో బంగారం ధరలు రాకెట్ వేగంతో దూసుకెళ్తున్నాయి. ఈ ఏడాది ఇప్పటికే దాదాపు 50 శాతానికి పైగానే ధరలు పెరిగాయి. 2022తో పోలిస్తే మొత్తం పెరుగుదల 140 శాతానికి చేరుకుంది. ఈ నెల 18న ధనత్రయోదశి వస్తున్నది. ఈ రోజున బంగారం, వెండి కొనుగోళ్లు శుభప్రదమని దేశంలోని మెజారిటీ ప్రజల విశ్వాసం. అయితే మార్కెట్‌లో ఇప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా.. అప్పటికల్లా రేట్లు ఇంకా పెరిగిపోవచ్చన్న అంచనాలైతే ఉన్నాయి. ఇదే జరిగితే 24 క్యారెట్ గోల్డ్ 10 గ్రాములు రూ.1,50,000 దాటిపోవచ్చన్న అభిప్రాయాలైతే బలంగా వినిపిస్తున్నాయి. అటు వెండి ధర కూడా భారీగా పెరుగుతోంది. దాదాపు రూ.2 లక్షలకు చేరువైంది. హైదరాబాద్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.1,85,763గా ఉంది. అంతర్జాతీయ విపణిలోనూ పసిడి ధర విపరీతంగా పెరుగుతోంది. ఔన్సు ధర 4,115 డాలర్లుగా ఉంది. ఔన్సు వెండి ధర 51 డాలర్లు దాటింది. అమెరికా షట్‌డౌన్ ఎత్తివేతపై అనిశ్చితి, యూఎస్‌-చైనా వాణిజ్య ఉద్రిక్తతలు వంటి పరిణామాలతో బంగారంలో పెట్టుబడులకు మదుపర్లు మొగ్గు చూపుతున్నారు. ఈక్రమంలోనే గోల్డ్ ఈటీఎఫ్‌లకు గిరాకీ విపరీతంగా ఉంటోంది. సెప్టెంబరులో గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ల (గోల్డ్ ఈటీఎఫ్)లో నిధుల ప్రవాహం పెరిగింది. ఆగస్టులో వీటిలోకి రూ.2,190 కోట్ల పెట్టుబడులు రాగా, సెప్టెంబరులో ఈ మొత్తం నాలుగింతలై రూ.8,363 కోట్లకు చేరింది. మరోవైపు, ధనత్రయోదశితో పాటు రాబోయే పెళ్లిళ్ల సీజన్ నేపథ్యంలో దేశీయ మార్కెట్‌లో పసిడికి మరింత డిమాండ్ ఉంటుందని బులియన్ వర్గాలు అంచనా వేశాయి. వచ్చే ఏడాది ఆరంభం నాటికి బంగారం ధర రూ.1.50 లక్షలకు చేరొచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

## నవంబర్ 17వ తేదీ నుంచి అమ్మవారికి కార్తీక బ్రహ్మోత్సవాలు

**తిరుపతి,అక్టోబర్14( వెలుతురు):**
తిరుచానూరులో కొలువు తీరిన శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక కార్తీక బ్రహ్మోత్సవాలు నవంబర్ 17వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని తిరుమల తిరుపతి దేవస్థానం వెల్లడించింది. ఈ బ్రహ్మోత్సవాలు నవంబర్ 25వ తేదీతో ముగుస్తాయని తెలిపింది. అందుకు సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయని వివరించింది. ఈ సందర్భంగా అమ్మవారి వాహన సేవలను ఏ రోజున ఏమిటనే విషయాన్ని ఈ సందర్భంగా వివరించింది. ఈ మేరకు టీటీడీ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది.

## వెనిజులా నేత మచాదోకు నోబెల్‌పై అక్కసు

**- నార్వే ఎంబసీని మూసేసిన వెనిజులా ప్రభుత్వం**



**న్యూఢిల్లీ,అక్టోబర్14( వెలుతురు):**
ఈ ఏడాది ప్రతిష్ఠాత్మకమైన నోబెల్ శాంతి బహుమతిని వెనుజువెలా ప్రతిపక్ష నాయకురాలు మరియా కొరినా మచాదో దక్కించుకున్న సంగతి తెలిసిందే. ఈ ఎంపికపై భగ్గుమన్న వెనుజువెలా ప్రభుత్వం ప్రతీకార చర్యలు చేపట్టింది. అందులోభాగంగా నార్వేలోని తమ దౌత్య కార్యాలయాన్ని మూసివేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు వెనెజువెలా విదేశాంగ మంత్రిత్వశాఖ సోషల్ మీడియా పోస్టులో వెల్లడించింది. తమ దౌత్య కార్యకలాపాల అంతర్గత పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. మరోవైపు.. జింబాబ్వే, బుర్కినా ఫాసో వంటి దేశాల్లో తమ ప్రాతినిధ్యం పెంచుకునేందుకు గాను ఆస్ట్రేలియాలోని తమ రాయబార కార్యాలయాన్ని మూసివేస్తున్నట్లు పేర్కొంది. వెనెజువెలా ప్రభుత్వ నిర్ణయంపై నార్వే విదేశాంగ మంత్రిత్వశాఖ అసంతృప్తి వ్యక్తం చేసింది. అనేక విషయాల్లో తమ మధ్య విబేధాలు ఉన్నప్పటికీ.. వెనెజువెలాతో తాము చర్చలు కోరుకుంటున్నామని తెలిపింది. ఆ దిశగా పనిచేస్తుందని వివరించింది. ఈ సందర్భంగా నోబెల్ బహుమతి ప్రకటించడం అనేది నార్వే ప్రభుత్వానికి చెందిన స్వతంత్ర నిర్ణయమని స్పష్టం చేసింది. వెనెజువెలా ప్రతిపక్ష నాయకురాలు మచాదో. దేశ ప్రజల హక్కుల కోసం అవిశ్రాంత పోరాటం చేసినందుకు గాను ఆమెకు ఈ పురస్కారం ఇస్తున్నట్లు నార్వే నోబెల్ కమిటీ పేర్కొంది. వెనెజువెలాకు ప్రస్తుతం నికోలస్ మదురో అధ్యక్షుడిగా ఉన్నారు. అయితే, మదురో ఎన్నికను యూఎస్‌తో సహా పలు దేశాలు గుర్తించలేదు. మచాదోకు నోబెల్ ప్రకటించడంపై అక్కడి ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించలేదు. ఈ క్రమంలోనే దౌత్య కార్యాలయం మూసివేయడం గమనార్హం. ఇక, తనకు దక్కిన ఈ అవార్డును అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు అంకితమిస్తున్నట్లు మచాదో పేర్కొన్నారు.

## విశాఖలో గూగుల్ అడుగు

**- ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఎపి ఒప్పందం**

**న్యూఢిల్లీ,అక్టోబర్14( వెలుతురు):**
విశాఖపట్నంలోకి గూగుల్ అడుగుపెడుతోంది. ఐటి హబ్గా విశాఖను అభివృద్ధి చేస్తామన్న సిఎం చంద్రబాబు ఆ మేరకు గూగుల్‌తో మొదలు పెట్టారు. 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దిల్లీలో గూగుల్‌తో చారిత్రక ఒప్పందం కుదర్చుకుంది. తాజ్‌మాన్‌సింగ్ హోటల్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఐటీ, కమ్యూనికేషన్ల శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్, గ్లోబల్ ఇన్‌ఫ్రాస్టక్చర్ వైస్ ప్రెసిడెంట్ బికాస్ కోలే, గూగుల్ క్లౌడ్ ఆసియా ఫసిఫిక్ విభాగం అధ్యక్షుడు కరణ్ బజ్వాలు పాల్గొన్నారు. వైజాగ్‌ను ఏఐ సిటీగా మార్చేందుకు పునాది వేసే ఈ ప్రాజెక్టు ద్వారా గూగుల్ సుమారు 15 బిలియన్ అమెరికన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుంది. ఆసియాలో ఆ సంస్థ ఏర్పాటు చేస్తున్న అతి పెద్ద ప్రాజెక్టు ఇదే. ఈ ప్రాజెక్టు ద్వారా 2028-32 మధ్య రాష్ట్ర స్థూల ఉత్పత్తికి ఏటా రూ.10,518 కోట్లు సమకూరుతుందని,




1,88,220 ఉద్యోగాల కల్పనకు అవకాశం ఏర్పడుతుందని అంచనా. గూగుల్ క్లౌడ్ ఆధారిత కార్యక్రమాల ద్వారా ఏటా రూ.9,553 కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ.47,720 కోట్ల ఉత్పాదకత జరుగుతుందని అంచనా వేస్తున్నారు.

## తప్పిపోయిన పిల్లల కోసం నోడల్ అధికారులు

**- కేంద్రానికి సుప్రీం ధర్మాసనం ఆదేశం**

**న్యూఢిల్లీ,అక్టోబర్14( వెలుతురు):**
తప్పిపోయిన పిల్లల కేసుల విషయంలో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. మిస్సింగ్ కేసుల పర్యవేక్షణకు ప్రతి రాష్ట్రం, కేంద్ర పాలిత ప్రాంతాల్లో నోడల్ అధికారులను నియమించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. రాష్ట్రాల్లో పిల్లల మిస్సింగ్, అక్రమ రవాణాపై 'గురియా స్వయం సేవి సంస్థాన్' అనే స్వచ్ఛంద సంస్థ సుప్రీంకోర్టులో పిల్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఆర్.మహదేవన్‌ల ధర్మాసనం ఈమేరకు ఆదేశాలిచ్చింది. తప్పిపోయిన పిల్లల కేసులను పర్యవేక్షించ డానికి నియమించిన నోడల్ అధికారుల వివరాలను ఆన్‌లైన్ సహా అన్ని మాధ్యమాల్లో ప్రజలకు అందుబాటులో ఉంచాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. ఇందుకోసం ఒక పోర్టల్ రూపొందించి... దానిలో అన్ని వివరాలు పొందుపరచాలని ఆదేశించింది. పోర్టల్‌లో అదృశ్యమైన పిల్లల గురించి ఫిర్యాదు అందిన వెంటనే నోడల్ అధికారులు చర్యలు తీసుకోవడానికి ఇది ఉపయోగపడుతుందని పేర్కొంది. పోర్టల్‌లో వచ్చే ఫిర్యాదుల ఆధారంగా పిల్లలను కిడ్నాప్ చేసే నేరస్థులపై కేసులు నమోదు చేసి..తగిన చర్యలు తీసుకోవచ్చని సూచించింది.

## కుటుంబ కలహాల నేపథ్యం

**- ఇద్దరు పిల్లలను చంపి తల్లి ఆత్మహత్య**



**హైదరాబాద్,అక్టోబర్14( వెలుతురు):**
హైదరాబాద్ బాలానగర్ ప్రాంతంలో విషాద ఘటన చోటుచేసుకుంది. కుటుంబ కలహాల కారణంగా ఓ తల్లి తన ఇద్దరు చిన్నారులను హత్య చేసి, ఆ తర్వాత భవనం పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనలో మృతురాలును చల్లారి సాయిలక్ష్మి (27)గా గుర్తించారు. ఆమె భర్త అనిల్ కుమార్ తో కలిసి పద్మారావు నగర్ ఫేజ్-1, బాలానగర్ లో నివాసం ఉంటోంది. సాయిలక్ష్మికి ఇద్దరు కవల పిల్లలు చేతన్ కార్తికేయ, లాస్యతవల్లి ఉన్నారు. తాజాగా అందిన సమాచారం మేరకు గత కొంతకాలంగా భర్తతో వచ్చిన కుటుంబ విభేదాలు, వ్యక్తిగత సమస్యల నేపథ్యంలో తీవ్ర మనస్థాపానికి గురైన సాయిలక్ష్మి, ఆవేశంతో తన ఇద్దరు పిల్లలను చంపి అనంతరం బిల్డింగ్ పై నుంచి దూకి ప్రాణాలు తీసుకుంది. ఈ ఘటనతో ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## గురుకుల కాలేజీ విద్యార్థినిని ఆత్మహత్య

**జోగులాంబ గద్వాల,అక్టోబర్14( వెలుతురు):**
జిల్లాలో విషాదం నెలకొంది. ఈ చదువు చదవలేక పోతున్నానని నోట్ రాసి గురుకుల కాలేజీ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. అయితే ప్రేమ వేధింపులతోనే తన కూతురు ఆత్మహత్య చేసుకుందని మృతురాలి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. గద్వాల జిల్లా మల్దకల్‌కు చెందిన ఉప్పరి నగేశ్ కుమార్తె ప్రియాంక (17) మహబూబ్‌నగర్ జిల్లా రాంరెడ్డిగూడ సోషల్ వెల్ఫేర్ కాలేజీలో ఇంటర్ ఫస్టియర్ చదువుతోంది. సోమవారం నాడు బాత్‌రూంలోని కిటికీకి ప్రియాంక ఉరివేసుకుంది. ఇది గమనించిన తోటి విద్యార్థులు కాలేజీ సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో వెంటనే వారు ఆస్పత్రికి తరలించారు. కానీ పరిస్థితి విషమించడంతో మంగళవారం తెల్లవారుజామున ప్రియాంక మృతిచెందింది. హాస్టల్‌లో ఉండటం తనకు ఇష్టం లేదని మూడు రోజుల క్రితం ప్రియాంక తన తల్లిదండ్రులకు ఫోన్ చేసింది.. అయితే అక్కడకే ఉండి చదువుకోవాలని ఆమె తండ్రి చెప్పాడని పోలీసులకు తోటి విద్యార్థులు తెలిపారు.

## 2.1 కేజీల గంజాయి పట్టుకున్న ఎస్ టి ఎఫ్ ఎ టీమ్

**- ఆరుగురిపై కేసు నమోదు ఇద్దరి అరెస్టు.**



**బషీర్ బాగ్ వెలుతురు 14 అక్టోబర్:**
నాంపల్లి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఈఎస్ఐసీ హిల్‌ఫోర్ట్ లో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయనే సమాచారం మేరకు ఎస్టీఎఫ్ ఏ టీమ్ లీడర్ అంజి రెడ్డి తన సిబ్బందనితో కలిసి దాడి చేశారు. ఈ దాడిలో 2.1 కేజీల గంజాయిని పట్టుకున్నారు. ఈ కేసులో గంజాయితో పాటు ఒక టూవీలర్‌ను, సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో యు. ముఖేష్, యు. మంజులను అరెస్టు చేసాం. దేవరాజ్, దేవ, షేక్ ఖలీద్, అమన్‌లపై కూడ కేసు నమోదు చేశాము ఆరుగురిలో ఇద్దరు అరెస్టు చేయగా మిగిలిన నలుగురు పరారీలో ఉన్నట్లు అంజిరెడ్డి తెలిపారు.

## చెన్నైలో జరిగిన 16వ సౌత్‌జోన్ షాట్‌గన్ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణకు ఘన విజయం



**బషీర్ బాగ్ వెలుతురు 14 అక్టోబర్:**
తమిళనాడులోని చెన్నై రైఫిల్ క్లబ్‌లో అక్టోబర్ 11 నుండి 14 వరకు జరిగిన 16వ సౌత్‌జోన్ షాట్‌గన్ షూటింగ్ ఛాంపియన్‌షిప్ 2025లో హైదరాబాద్ షూటర్లు తమ ప్రతిభతో మెరిసారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించిన తుమ్మలపల్లి అగస్త్య రెడ్డి బంగారు పతకాన్ని, వెన్న నవీన్‌కుమార్ స్కీట్ ఈవెంట్‌లో కాంస్య పతకాన్ని గెలుచుకుని రాష్ట్రానికి గౌరవం తీసుకువచ్చారు. ఈ ఇద్దరు షూటర్లు హైదరాబాద్‌లోని చేతన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ పొందారు. పోటీల్లో కర్ణాటక, తమిళనాడు, కేరళ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పుదుచ్చేరి రాష్ట్రాలకు చెందిన షూటర్లు పాల్గొన్నారు. విజేతలకు అవార్డులను తమిళనాడు పోలీస్ కమిషనర్ టి.శంకర్ (ఐపీఎస్), తమిళనాడు రైఫిల్ అసోసియేషన్ అధ్యక్షుడు డివిఎస్ రావు, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రాజ్ రాజ్‌గోపాల్ తోడైమాన్, వైస్ ప్రెసిడెంట్ రవి, కార్యదర్శి రాజశేఖర్ పాండియన్ ప్రదానం చేశారు.


## తెలంగాణ టాక్స్ ప్రాక్టిషనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికయ్యింది



**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 14:**
అత్యంత ప్రతిస్టాత్మకంగా జరిగిన తెలంగాణ టాక్స్ ప్రాక్టిషనర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో పల్లపోలు హరినాథ్ రెడ్డి ప్యానల్ అత్యధిక మెజారిటీతో గెలిచింది. హైదరాబాద్ నిజాం క్లబ్ లో జరిగిన 2025-2027 టాక్స్ ప్రాక్టిషనర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో హరినాథ్ రెడ్డి అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీని టాక్స్ ప్రాక్టిషనర్స్ ఘనంగా సన్మానించారు. కార్యవర్గంలో ఉపాధ్యాక్షులుగా కె. హుస్సేన్ వలి మరియు ఎం. రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బైర రమేష్ , కోశాధికారిగా సాదు రామారావు, ఉప కార్యదర్శులుగా బాగుల శ్రీనివాస్ మరియు జీ. రమేష్ , ఈసీ మెంబర్స్ గా ఎం.వీ.ఎల్. నరసింహారావు, షైక్ ఏజాజ్ , కేవీ.రామశాస్త్రి, మహేందర్ రెడ్డిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ జీఎస్టీ, ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లింపులపై సభ్యులకు జిల్లా స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహిస్తామని చెప్పారు. పూర్తి స్థాయిలో అవగాహన పెంచడంతో పాటు వాట్స్ యాప్ గ్రూపు , జూమ్ మీటింగ్ ద్వారా సందేహాలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. తమ అసోసియేషన్ కు ల్యాండ్ కేటాయించాలని హరినాథ్ రెడ్డి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసారు.

## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సులకు ఆన్ లైన్ లో దరఖాస్తులు ఆహ్వానం

**హైదరాబాద్, వెలుతురు అక్టోబర్ 14:**




తెలంగాణలో విద్యార్థులు ఉద్యోగాల కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కోర్సుల ఆన్ లైన్ లో శిక్షణకు కేంద్ర ప్రభుత్వ ఆమోదం పొందిన నేషనల్ స్కిల్ అకాడమీ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నదని నేషనల్ స్కిల్ అకాడమీ డైరెక్టర్ వెంకట రెడ్డి తెలిపారు. డిప్లొమా, పీజీ డిప్లొమా, మాస్టర్ ప్రోగ్రాంలలో కోర్సులు ఉంటాయని పేర్కొన్నారు. విద్యార్థులు, ఉద్యోగులు ఇంటర్ పాస్ నుంచి పీజీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. 5 నుంచి 10 నెలల వ్యవధిలో కోర్సులు పూర్తి అవుతాయాని తెలిపారు. కోర్స్ పూర్తి చేసుకున్న వారికి కేంద్ర ప్రభుత్వ ఆమోదంతో సర్టిఫికెట్ జారిచేస్తామని పేర్కొన్నారు. ఏఐ రంగంలో నైపుణ్యాలు పెరుగుతున్నప్పటికీ సాఫ్ట్వేర్, ఐటీ, ఫైనాన్స్, హెల్త్ కేర్, మీడియా, ప్రభుత్వ, రక్షణ, వ్యవసాయం, రిటైల్, గేమింగ్, విద్య వంటి రంగాల్లో నైపుణ్యాల డిమాండ్ పెరుగుతుందని తెలిపారు. నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం రాబోయే ఐదు సంవత్సరాల్లో 40 లక్షలకు పైగా కొత్త ఉద్యోగాలు ఏఐ రంగంలో సృష్టించబడతాయని పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు వివరాలకు సెల్ నెంబర్: 9505800050 లో సంప్రదించాలని ఆయన కోరారు.

# జై కాంగ్రెస్, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించాలి

**- కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అభివృద్ధి చేసుకునే అవకాశం మీకు వచ్చింది**
**- పిజేఆర్ అంటే బ్రాండ్ అంబాసిడర్**
**- మంత్రి సీతక్క**



**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 14:**
అలాంటి పిజెఆర్ మరణిస్తే వచ్చిన ఉప ఎన్నికల్లో ఆ కుటుంబం మీద టిఆర్ఎస్ 2008లో అభ్యర్థిని నిలబెట్టింది అంత పెద్ద మహా నాయకుడైన పిజెఆర్ పై పోటీ తీసుకొచ్చి సాంప్రదాయాలను తుంగలో తొక్కింది తెలంగాణ కోసం ఫైట్ చేసిన నాయకుడి కుటుంబంపై కేసీఆర్ నాడు పోటీ పెట్టారు 2008 లో ఉప ఎన్నికల్లో విష్ణువర్ధన్ రెడ్డి కన్నీళ్లు పెట్టుకున్న కేసీఆర్ కనికరించలేదు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో సిట్టింగ్ ఎమ్మెల్యే మరణిస్తే వారి కుటుంబ సభ్యులపై పోటీ నిలిపింది టిఆర్ఎస్ దివంగత నేతల కుటుంబ సభ్యులు కన్నీరు పెట్టుకున్న కేసీఆర్ ఎన్నికల్లో పోటీ పెట్టారు అలాంటి కెసిఆర్ ఇప్పుడు సానుభూతితో ఎన్నికలు గెలవాలని చూస్తున్నారు కాంగ్రెస్ ప్రజల మనోభావాలను ప్రాంత అభివృద్ధిని ప్రజల సంక్షేమాన్ని బడుగు బలహీన వర్గాల సంక్షేమ అభివృద్ధి కోసం పనిచేస్తుంది పక్కా లోకల్ నవీన్ యాదవ్.. మీ కష్టసుఖాల్లో భాగం పంచుకునే వ్యక్తి విదేశాల్లో ఉద్యోగం చేసే అవకాశం ఉన్న ఈ ప్రాంత అభివృద్ధి కోసం.. ప్రజాసేవ కోసం ఎన్నికల బరిలో నిలిచారు కాంగ్రెస్ గుర్తుపై ఓటేసి నవీన్ యాదవ్ను ఆశీర్వదించాలనీ విజ్ఞప్తి పిజెఆర్ మరణంతో ఆగిపోయిన అభివృద్ధిని తిరిగి తెచ్చుకుందాం ఎన్నో సంక్షేమ పథకాలను రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం అమలు చేస్తోంది హైదరాబాద్ అభివృద్ధికి పెద్దపీట వేస్తుంది పేదల కడుపునిండా అన్నం తినేందుకు ఉచితంగా సన్నబియమిస్తున్నాం పేదలకు ఉచితంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం 500 రూపాయలకే గ్యాస్ బండ ఇస్తున్నాం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు వేలకోట్లు ఇప్పిస్తున్నాం మహిళా సాధికారత కోసం ఎంతగానో కృషి చేస్తున్నాము నవీన్ యాదవ్ గెలవడం పక్కా.. జూబ్లీహిల్స్ గల్లీల రూపు రేఖలు మార్చడం పక్క ఒక్క అవకాశం నవీన్ కుమార్ యాదవ్ కి ఇవ్వండి మీకు సేవకుడిగా పనిచేస్తారు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి ఓటర్ ను కలవాలి మన సంక్షేమ కార్యక్రమాలను గడపగడపకు తీసుకెళ్లాలి కాంగ్రెస్ పార్టీ విధి విధానాలను ప్రజలకు వివరించాలి టిఆర్ఎస్ ఓటు దొంగలే దొంగ ఓట్లు అని అరుస్తున్నారు పబ్బులు క్లబ్బులు డ్రగ్ సాగిపోయేసరికి ఏమి మాట్లాడుతున్నారో టిఆర్ఎస్ నాయకులకు తెలియడం లేదు 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఉన్న ఓట్లే ఇప్పుడు ఉన్నాయి టిఆర్ఎస్ కు ఓటేసిన బిజెపికి ఓటు వేసినట్లే టిఆర్ఎస్ను బిజెపిలో కలిపి ఎందుకు కెసిఆర్ కేటీఆర్ ప్రయత్నిస్తే నేను అడ్డుకున్నాను అని స్వయంగా సొంత బిడ్డ కవిత చెప్పారు సొంత చెల్లెనే మానసిక క్షోబానికీ గురిచేసిన వ్యక్తి ఇతర ఆడబిడ్డలకు ఎలా న్యాయం చేస్తారు మాగంటి గోపీనాథ్ కుటుంబాన్ని రాజకీయాల కోసం టిఆర్ఎస్ వాడుకుంటుంది సొంత చెల్లెకు న్యాయం చేయలేని కేటీఆర్.. మాగంటి సతీమణికి ఎలా న్యాయం చేస్తారు తెలంగాణలో అభివృద్ధి జరుగుతుంటే బిఆర్ఎస్ ఓర్వలేక పోతుంది మీ ఇంటి బిడ్డ మీకు సేవ చేసేందుకు ముందుకు వస్తున్న నవీన్ యాదవ్ ను ఆశీర్వదించండి గోపీనాథ్ కుటుంబాన్ని ఈ నియోజకవర్గ ప్రజలు మూడుసార్లు గెలిపించారు అనేక సంవత్సరాలుగా ప్రజా జీవితంలో ఉన్న నవీన్ యాదవ్ కి ఒక అవకాశం ఇచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందాం కాంగ్రెస్కు వేసే ప్రతి ఓటు అభివృద్ధికి వేసినట్లే కాంగ్రెస్ కార్యకర్తలంతా కష్టపడండి జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

## మంచాల బీరప్ప గుడి భూవివాదం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో పరిష్కారం

**- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మంచాల కురుమ సంఘం పెద్దలు**





**మంచాల వెలుతురు అక్టోబర్ 14:**
మంచాల మండలం మంచాల గ్రామంలో కుర్మ కులస్తులకు చెందిన బీరప్ప గుడి నిర్మాణం పనులు భూవివాదంలో చిక్కుకొని పనులు నిలిచిపోయి పది సంవత్సరాలు అవుతుంది బీరప్ప గుడి భూవివాదం పరిష్కారం కోసం మంచాల కురుమ సంఘం పెద్దలు మంచాల మాజీ ఎంపీటీసీ ఎడ్మ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి నివాసానికి వెళ్లి డిసిబి చైర్మన్ కొత్తకురుమ సత్తయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొత్తకురుమ శివకుమార్ మంగమ్మ ఇబ్రహీంపట్నం మాజీ జెడ్పిటిసి పొట్టి ఐలయ్యలు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ని కలిసి మంచాల బీరప్ప గుడి భూవివాదం గురించి ఎమ్మెల్యేకు వివరించారు వెంటనే స్పందిచిన ఎమ్మెల్యే రంగారెడ్డి ఎవరైతే బీరప్ప గుడి భూవివాదంలో అడ్డుగా ఉన్నారో వారితో మాట్లాడి బీరప్ప గుడి భూవివాదం పరిష్కారం చేశారు, ఈసందర్భంగా మంచాల గ్రామం కురుమ కులస్తులు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి పరిష్కారం కానీ బీరప్ప గుడి భూవివాదం పరిష్కారం చేసినందుకు మంచాల కురుమ సంఘం పెద్దలు కులస్తులు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈకార్యక్రమంలో బీరప్ప గుడి నిర్మాణానికి భూదానం చేసిన భూదాతలు కోడిగంటి రాంరెడ్డి కోడిగంటి కరుణాకర్ రెడ్డి బీరప్ప గుడి ఆలయ కమిటీ సభ్యులు కురుమ సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## పాఠశాలలో బిజెపి ఫ్లెక్సీలు...

**- టిపిసిసి నాయకులు చిరుమర్తి రాజు ఆగ్రహం...**



**కూకట్ పల్లి అక్టోబర్ 14 వెలుతురు:**
విద్యాసంస్థల్లో రాజకీయ పార్టీ ఫ్లెక్సీలు పెట్టి రాజకీయాలు చేస్తుంటే విద్యాశాఖ అధికారులు ఏం చేస్తున్నారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకులు చిరుమర్తి రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం అల్విన్ కాలనీ డివిజన్ లోని ఎస్ ఎస్ డి గ్రామర్ హైస్కూల్ చైర్మన్ బర్త్డే సందర్భంగా చైర్మన్ బీజేపీ నేతగా ఉండడంతో స్కూల్ భవనంపై పార్టీ కండువాతో కలిగి ఉన్న ఫ్లెక్సీ ని ఏర్పాటు చేయడంపై విద్యాసంస్థల్లో రాజకీయ జోక్యంతో విద్యార్థుల మనస్సులని పాడు చేయొద్దని సూచించారు. అంతగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలనుకుంటే స్వాతంత్ర సమరయోధులు, అంబెడ్కర్, జాతి పిత మహాత్మ గాంధీ ఫ్లెక్సీ లు పెట్టాలని పేర్కొన్నారు. కొన్ని సందర్భాలలో పార్టీ మీటింగ్స్ పాఠశాలలో ఏర్పాటు చేయడంపై ఇది ఏమైనా బిజెపి పార్టీ కార్యాలయం..? అని మండిపడ్డారు. ఇలాంటి విద్యాసంస్థల్లో ఏ రాజకీయ పార్టీల నేతల ఫ్లెక్సీలు కనిపించినా విద్యాశాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలి...

**- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్..**



**కూకట్ పల్లి అక్టోబర్ 14 వెలుతురు:**
ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా అధికారులు కృషి చేయాలని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తెలిపారు. అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంశిగుడా లోని వార్డు కార్యాలయాన్ని ఆయన మంగళవారం సందర్శించి సిబ్బందితో మాట్లాడి, వార్డ్ ఆఫీస్ కార్యకలాపాల గురించి చర్చించారు. ఉచిత కరెంట్, గ్యాస్ కు సంబంధించిన పథకాల లబ్ది కోసం ప్రజలు ఎక్కువగా వస్తున్నారని, కొత్తగా రేషన్ కార్డు వచ్చిన వారు కూడా ఉచిత గ్యాస్, కరెంటు జీరో బిల్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవడానికి వార్డ్ కార్యాలయానికి వస్తున్నారని సిబ్బంది కార్పొరేటర్ కి తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వార్డ్ ఆఫీస్ కు విచ్చేస్తున్న ప్రజలకు ప్రభుత్వ పథకాల గురించి వారికీ అవసరమైన సేవలు అందించాలని అన్నారు. అలాగే వారికి ప్రభుత్వ పథకాల లబ్ది కోసం అవసరమైన సమాచారాన్ని అందిస్తూ, అర్హత ఉన్నవారికి పథకాల లబ్ది కోసం తగు సూచనలు సలహాలు ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అనిల్ రెడ్డి, లింగం, సత్తయ్య, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా అధ్యక్ష పదవికి దరఖాస్తు సమర్పించిన జిట్టా సునీల్ కుమార్ యాదవ్.

**- ఏఐసీసీ అబ్జర్వర్ అంజలికి దరఖాస్తు అందజేత.**



**కూకట్ పల్లి అక్టోబర్ 14 వెలుతురు:**
కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా కమిటీ అధ్యక్షుడు రేసులో జిట్టా సునీల్ కుమార్ యాదవ్ ఉన్నారు. మంగళవారం మూసాపేట్ లియో బ్యాంక్ ఎట్ హాల్లో జరిగిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని ఎంపికలో జిల్లా ఇన్చార్జిగా వచ్చిన ఎఐసిసి అబ్జర్వర్ అంజలి కి సునీల్ కుమార్ యాదవ్ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా సునీల్ యాదవ్ మాట్లాడుతూ ఏఐసిసి పర్యవేక్షణలో డిసిసి నియామక ఏఐసిసి చైర్మన్ చల్లా వంశీ చంద్ రెడ్డి, పర్యవేక్షణలో ఎంతో పారదర్శకంగా నిర్వహిస్తున్న డిసిసి అధ్యక్షుల నియామక విధానంలో భాగంగా గత 20 సంవత్సరాలుగా పార్టీలో ఎన్ ఎస్ యు ఐ, యువజన కాంగ్రెస్, జవహర్ బాల్మంచ్ లో పనిచేసిన అనుభవం ఉందని తెలిపారు. నా అభ్యర్థితను పరిగణంలోకి తీసుకోవాలని కోరాను.

## కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు పాటుపడినవారికే పట్టం ఏఐసీసీ కార్యదర్శి, పరిశీలకురాలు డా. అంజలి నింబాల్కర్...

**- రాహుల్ గాంధీ ఆలోచననకనుగుణంగా తెలంగాణాలో డీసీసీ అభ్యర్థుల ఎంపికలో కొత్త ఒరవడి**
**- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.**



**కూకట్ పల్లి అక్టోబర్ 14 వెలుతురు:**
కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట లోని లియో బంక్వ్యాట్స్ హాల్ లో నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డీసీసీ అధ్యక్షుడి అభ్యర్థి ఎంపిక కోసం జరిగిన కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తల సంఘటన్ సృజన్ అభియాన్ ముఖముఖి ప్రత్యేక సమావేశనికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ కార్యదర్శి, పరిశీలకురాలు డా. అంజలి నింబాల్కర్, డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరయ్యారు. ఈ సందర్భంగా అంజలి నింబాల్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేసిన నాయకులకే పార్టీ అధిష్టానం పట్టం కడుతుందని అన్నారు. అనంతరం సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కాంగ్రెస్ లో ప్రజాస్వామ్యం ఎక్కువగా ఉంటుందని, పార్టీ నాయకుల, కార్యకర్తల అభిష్టానానికి అనుగుణంగా డీసీసీ అధ్యక్షుల నియమాకం జరగాలని రాహుల్ గాంధీ స్పష్టం చేయడం జరిగిందన్నారు. రాహుల్ గాంధీ ఆలోచనకనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. సంస్థాగతంగా పార్టీని పటిష్టం చేసేందుకు డీసీసీ నియామకాలు పార్టీ అధిష్టానం చేపడుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పుష్పా రెడ్డి, టీపీసీసీ ప్రోటోకాల్ కార్యదర్శి సూరజ్ తివారి, కార్యదర్శులు దండుగుల యాదగిరి, గాలి బాలాజి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, కాంటెస్టెడ్ కార్పొరేటర్లు గోపిశెట్టి రాఘవేందర్, శ్రీనివాస్ రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాళ్లు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి. సలీం, తూము వినయ్, సాధు ప్రతాప్ రెడ్డి, కర్క పెంటయ్య, గంధం యేసు రాజు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ, మహిళ కాంగ్రెస్, అనుబంధ సంఘల ప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నేతలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



మంగళవారం రోజున హిమాయత్ నగర్ డివిజన్ లోని హైదర్గూడా లో ఉన్న కేఫ్ బహార్ హెూటల్ దగ్గర డీసల్టింగ్ వర్క్స్ చేపట్టారు. ఈ లేను హిమాయత్ నగర్ మరియు గన్ ఫౌండ్రీ డివిజన్ లో ఉండడంతో స్థానిక నేతలు జి రామన్ గౌడ్ మరియు ఓం ప్రకాష్ విశ్వ కలిసి ప్యాచ్ వర్క్ పనులను పరిశీలించారు.
**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 14:**

# 2.50లక్షల ఎల్ఓసి అందజేసిన మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 14:** నల్గొండ జిల్లా ఎల్లారెడ్డిగూడెం కు చెందిన పోకల శ్రావణ్ కుమార్ తండ్రి వెంకయ్యకు పెద్ద ప్రేగు సంబంధిత శస్త్ర చికిత్సకు వైద్య సహాయం కోసం రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ని సంప్రదించగా..వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 2,50,000/- రూపాయల ఎల్ఓసి ను మంజూరు చేయించారు. సంబంధిత ఎల్ఓసి ని మంగళవారం సెక్రటేరియట్ లో వారికి మంత్రి అందజేశారు. మంచి వైద్యం అంది,బాధితుడు త్వరగా కోలుకోవాలని కాంక్షించారు. "మీకు మరియు మీ కుటుంబానికి ప్రభుత్వము ద్వారా లబ్ధి చేకూర్చినందుకు సంతోషిస్తున్నాను. రాష్ట్రములోని నిరుపేద ప్రజలకి ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుంది. పోకల శ్రవణ్ కుమార్, మీ కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఎల్లప్పుడూ ఆనందముగా ఉండాలని కోరుకుంటున్నాను" అని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆకాంక్షించారు.

## చేనేత జాతి చైతన్యం కోసం సమాయత్తం

- సంక్రాంతికి తెలంగాణ చేనేత కళాకారుల మేళా
- రాష్ట్ర చేనేత ఐక్య వేదిక అధ్యక్షులు రాపోలు వీర మోహన్




**రామన్నపేట వెలుతురు న్యూస్ అక్టోబర్ 14**
చేనేత జాతి చైతన్యం కోసం సమాయత్తం అవ్వాలని దాని కోసం అన్ని జిల్లాలు పర్యటించి అందరిని ఆహ్వానించే ప్రయత్నం చేస్తానని తెలంగాణ రాష్ట్ర చేనేత ఐక్య వేదిక అధ్యక్షులు రాపోలు వీర మోహన్ ఓ ప్రకటనలో తెలిపారు. మంగళవారం నాడు స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో సంక్రాంతి తర్వాత తెలంగాణ చేనేత కళాకారుల మేళా నిర్వహిస్తామని ప్రాచీన కళ చేనేత పరిశ్రమ కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్రం లో ఉన్న చేనేత కళాకారులను, పద్మశాలి నాయకు లు, కవులు, కళాకారులు, రాజకీ య నాయకులు వివిధ హొదాల లో ప్రభుత్వం లో ఉన్న అధికారు లను ఒకే వేదిక మీద తెచ్చి చేనేత భవిష్యత్తు గూర్చి పెద్దఎత్తున మేళా నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. చేనేతకు హితోదిక సహాయ సహకారాలు అందించే వివిధ సామాజిక స్పృహ ఉన్న నేతలన కూడా ఆహ్వానిస్తామని తెలియజేశారు. రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీల చేనేత విభాగాల పెద్దలు చేనేత కార్మిక సంఘాలు అందరిని కలుపుకుని పెద్ద ఎత్తున సభ నిర్వహణ జరుగుతుందని ఆయన వెల్లడించారు.

## రైల్వే అండర్ పాస్ వద్ద వర్షపు నీటి సమస్యను పరిష్కరించాలి.

- సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య.



**రామన్నపేట వెలుతురు న్యూస్ అక్టోబర్ 14**
రామన్నపేట-కొమ్మాయిగూడెం అండర్ పాస్ రైల్వే బ్రిడ్జి వద్ద వర్షం వచ్చినప్పుడు ప్రయాకులకు ఇబ్బంది కలగకుండా శాశ్వత పరిష్కారం చూపాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య రైల్వే అధికారులను డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం స్థానిక రైల్వే స్టేషన్లో ఎస్ఎస్ కు వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైల్వే అండర్ పాస్ ముందు చూపు ప్రణాళిక లేకుండా నిర్మించడంతో వర్షం పడిన ప్రతీసారి ప్రయాణాలు స్తంభించిపోతున్నాయి. నిత్యం వందలాది వాహనాలు హైదరాబాద్ వెళ్ళడానికి ఈ రహదారే ప్రధానం వర్షపు నీరు రావడంతో నిత్యం మండల కేంద్రానికి వచ్చే ప్రజలు, విద్యార్థులు ఇబ్బంది పాడాల్సి వస్తుందని, వెంటనే రైల్వే అధికారులు చొరవ చూపి సమస్య పరిష్కరించి నీటిని తొలగించాలని అన్నారు. లేని పక్షంలో ప్రజలతో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి శానగొండ వెంకటేశ్వర్లు, నాయకులు ఎర్ర కాటమయ్య, అంతటి సత్తయ్య, గుణగంటి మల్లేశం, శానగొండ రాము, ఆవనగంటి శేఖర్, ఆకిటి మల్లేశం, ఆకిటి శ్రీను, జల్లెల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు అన్ని రంగాల లో ముందుండాలి

- బాలికల సంరక్షణ ఎంతో అవసరం
- జనంపల్లి గురుకుల పాఠశాలలో అవగాహన సదస్సు
- హాజరైన ప్యానల్ అడ్వకేట్ మామిడి వెంకట్ రెడ్డి

**రామన్నపేట వెలుతురు న్యూస్ అక్టోబర్ 14**



బాలికల అన్ని రంగాలలో ముందుండాల ని, సంరక్షణ ఎంతో అవసరమని మామిడి వెంకట్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు మండల పరిధిలోని తెలంగాణ గురుకుల పాఠశాల ,కళాశాల నందు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా వారి అదేశాలనుసారం, మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో పాఠశాల ఇంఛార్జి ప్రిన్సిపల్ నాగమణి సమక్షంలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ను సందర్శించి, ప్యానల్ అడ్వకేట్ మామిడి వెంకట్ రెడ్డ, లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం లు కలిసి అంతర్జాతీయ బాలికల హక్కుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ అవగాహన సదస్సు కి మొత్తం 460 విద్యార్దులు హాజరైనారు. హాజరైన విద్యార్థులకి బాలికల చట్టాలు, బాల్య వివాహాలు, పొక్సో చట్టం, మహిళల రక్షణ, సంరక్షణ, విద్య, వైద్యం, సమాన హక్కులు, లింగ వివక్ష, తదితర అంశాలపై అవగాహన కల్పించడం కల్పించారు. అనంతరం విద్యార్థులకి కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలు, భోజన సదుపాయం పరిశీలించి, చదువు తో పాటు చట్టాలపై అవగాహన ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ నుండి రాఘవేందర్, వెంకట్, పాఠశాల ఉపాద్యాయులు, విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాలు మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలు

- కర్మాన్ తండా ముత్యాలమ్మ దేవాలయ అభివృద్ధికి సుంకిరెడ్డి సహకారం
- ఆలయానికి గ్రిల్స్ నిర్మాణంతో పాటు, పెయింటింగ్ పనుల పూర్తి చేస్తా
- ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సిఇ ఒ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హామీ
- సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన తండా వాసులు, ఆలయ కమిటీ సభ్యులు

**వెలుతురు, కల్వకుర్తి అక్టోబర్ 14 :**
దేవాలయాలు మన సంస్కృతి సంప్రదా యాలకు ప్రతీకలు అని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సిఇ ఒ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం తలకొండ పల్లి మండలం ఖానాపూర్ గ్రామ పంచాయతీ కర్మాన్ తండాలో పర్యటించారు. ఈ సందర్భంగా తం డాలోని హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వ హించి, తదుపరి నిర్మాణంలో ఉన్న ముత్యాలమ్మ దేవాలయాన్ని సంద ర్శించి ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ... దేవాలయాలు మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలు అని, వాటిని మన భవిష్య త్తు తరాలకు అందించడం మన బాధ్యత అన్నారు.

గత మూడు సంవత్సరాల నుండి నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపుగా 160 పైగా దేవాలయాల అభివృద్ధికి మా ఐక్య త ఫౌండేషన్ ద్వారా సహకారం అందించానని పేర్కొన్నారు. ఈ సం దర్భంగా కర్మాన్ తండా పర్యటన లో





బాగంగా తండావాసుల కోరిక మేరకు నిర్మాణంలో ఉన్న ముత్యా లమ్మ దేవాలయ అభివృద్ధికి తన వంతు తోడ్పాటును అందిస్తానని తెలుపుతూ, ఆలయానికి గ్రిల్స్ ని ర్మాణంతో పాటు, పెయింటింగ్ పనుల పూర్తికి హామీ ఇచ్చారు. తనను తండాకు ఆహ్వానించి,ఇంత గొప్ప స్వాగతం పలికిన తండా ప్రజ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపా రు.

ఈ సందర్భంగా తండావాసులు, ఆలయ కమిటీ సభ్యులు మాట్లా డుతూ అడిగిన వెంటనే మా ఆ హ్వానం మేరకు మా తండాకు విచ్చేసి, ఇంత పెద్ద మొత్తంలో మా ముత్యాలమ్మ దేవాలయ అభి వృద్ధికి సహకారం అందిస్తున్న సుం కిరెడ్డి రాఘవేందర్ రెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు, తండవాసులు సుంకిరెడ్డిని ఘనంగా సత్కరించి వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉం టామని తెలియజేశారు. ఈ కా ర్యక్రమంలో ఖానాపూర్ మాజీ సర్పంచ్ లు బొజ్జ వెంకట్రాం రెడ్డి గారితో పాటుశంకర్ నాయక్, గంగ నరసింహ,మాజీ ఉప సర్పంచ్ లు రవి,కరుణాకర్ రెడ్డి, స్థానిక నాయ కులు గోపాల్ నాయక్, శ్రీను, శివాజీ, మల్లేష్,యువజన నాయకులు రాజేందర్, నర్య, సంతోష్,చిన్న కృష్ణ, బాలకోటి, దేవేందర్, అంజ్య, శంకర్, రాజులతో పాటు తదితరులు పాల్గొన్నా రు.

# నల్గొండ బొట్టుగూడ ప్రభుత్వ స్కూల్ కు "కోమటి రెడ్డి ప్రతీక్" పేరు

**సుమారు 8కోట్లతో నూతన స్కూల్ భవన నిర్మాణం చేసిన కోమటి రెడ్డి ప్రతీక్ ఫౌండేషన్**

**శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ ప్రైమరీ, హై స్కూల్ స్థానంలో కార్పోరేట్ కు దీటుగా అత్యాధునాతన సౌకర్యాలతో భవనాన్ని నిర్మించిన మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**


**అన్ని సౌకర్యాలతో కూడిన పక్కా భవనంలో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే తన ప్రథమ లక్ష్యమన్న మంత్రి**

**నల్లగొండ లో పేదల విద్యా, వైద్యానికి ప్రథమ ప్రాధాన్యతనిస్తున్న మంత్రి**

**రాబోవు మూడేళ్లలో దశల వారీగా నియోజకవర్గంలోని అన్ని అంగన్వాడీలు, ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలు అధునాతన సౌకర్యాలతో ఆదర్శంగా తీర్చిదిద్దుతామన్న మంత్రి**

**స్కూల్ కు "కోమటి రెడ్డి ప్రతీక్" ప్రభుత్వ పాఠశాల గా నామకరణం చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మంత్రి కోమటి రెడ్డి**

**త్వరలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా పాఠశాలను ప్రారంభిస్తామని వెల్లడించిన మంత్రి**




**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 14:**
నల్గొండ జిల్లా కేంద్రంలోని బొట్టుగూడ ప్రభుత్వ స్కూల్ కు "కోమటి రెడ్డి ప్రతీక్" ప్రభుత్వ పాఠశాల గా నామకరణం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ ప్రైమరీ, హై స్కూల్ స్థానంలో కార్పోరేట్ స్కూల్స్ కు దీటుగా అత్యఅధునాతన సౌకర్యాలతో నూతన భవన నిర్మాణానికి పూనుకున్నారు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి. కోమటి రెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సుమారు 8కోట్ల వ్యయంతో నూతన స్కూల్ భవన నిర్మాణం చేశారు. ఈ పాఠశాలను తెలంగాణలో టాప్ మోడల్ స్కూల్ గా తీర్చిదిద్దుతామని మంత్రి పేర్కొన్నారు. 1,2వ తరగతి నుండే పిల్లలు ప్రపంచంతో పోటీపడే విధంగా ఉన్నత ప్రమాణాలతో విద్యను అందించేందుకు వీలుగా కంప్యూటర్ విద్య,డిజిటల్ క్లాసులు,ఇంగ్లీష్,ఉర్దూ మీడియం బోధనకు బెస్ట్ టీచింగ్ ఫ్యాకల్టీని ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా నియమించ నున్నట్లు తెలిపారు. కార్పోరేట్ కు దీటుగా మెరుగైన విద్యా "కోమటి రెడ్డి ప్రతీక్ బొట్టుగూడ ప్రభుత్వ స్కూల్లో అందనుందని, స్కూల్లో అడ్మిషన్ కోసం కార్పోరేట్ స్కూల్స్ కంటే డిమాండ్ పెరుగుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. అన్ని రకాల సకల సౌకర్యాలతో కూడిన పక్కా భవనంలో పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో బొట్టుగూడ స్కూల్ నిర్మించామని,రానున్న మూడేళ్లలో దశల వారీగా నియోజకవర్గంలోని అన్ని అంగన్వాడీలు, ప్రభుత్వ పాఠశా లలు, కాలేజీలు అధునాతన సౌకర్యాలతో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. బొట్టుగూడ స్కూల్ తో అది ప్రారంభించామని మంత్రి తెలిపారు. ఇప్పటికే నల్గొండలో సుమారు 10కోట్ల విలువ గల కోమటి రెడ్డి ప్రతీక్ జూనియర్ కళాశాల అధునాతన కాంప్లెక్స్ భవనం నిర్మించామని, తిప్పర్తి,కనగల్ జూనియర్ కళాశాలలు కోమటి రెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మోడల్ కాలేజీలుగా మార్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. PHC ల అప్ గ్రేడ్ కు శ్రీకారం చుట్టినట్టు గుర్తు చేశారు. బొట్టుగూడ ప్రభుత్వ స్కూలే కాకుండా పేదలకు నాణ్యమైన విద్యా,వైద్యం అందించ డమే లక్ష్యంగా ఎక్కడా ఖర్చుకు వెనుకాడకుండా ప్రభుత్వ పాఠశాలలు,కాలేజీలు,ప్రభుత్వ ఆసుపత్రులు కోమటి రెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెరుగు పరుస్తున్నామని గుర్తు చేశారు. ఇటీవల నల్గొండ GGH లో హైదరాబాద్ టాప్ కార్పోరేట్ హాస్పిటల్స్ లో కూడా లేని అధునాతన లాప్రోస్కోపీ యూనిట్ ను ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని, గైనకాల జిస్ట్ విభాగాన్ని అభివృద్ధి తెలిపారు. బొట్టుగూడ స్కూల్కు తన కుమారుడు "కోమటి రెడ్డి ప్రతీక్" ప్రభుత్వ పాఠశాలగా నామకరణం చేయడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేస్తూ.. భావోద్వేగానికి లోనయ్యారు. జీవో ఇచ్చిన ముఖ్యమంత్రి శ్రీ ఏ.రేవంత్ రెడ్డికి,అందుకు కృషి చేసిన అధికారులకు మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న ఒకటి,రెండు నెలల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పాఠశాలను ప్రారంభిస్తామని మంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు.

# మా రోడ్లును పట్టించుకునే నాయకుడే లేడు

- జనం పెల్లి, ఇస్కిల్లా, కక్కిరేణి గ్రామాల కెళ్ళి దారి గుంతలు గుంతలు గా ఉంది.
- బిజెవైయం యాదాద్రి జిల్లా కార్యదర్శి అక్కెన పల్లి సైదులు





**రామన్నపేట వెలుతురు న్యూస్ అక్టోబర్ 14**
మండల కేంద్రంలోని గ్రామలైన జనంపల్లి,ఇస్కిల, కక్కిరేణి ల 13 కీలో మిటర్ల రోడ్డు మార్గం గోరమైన గుంతలు,పూర్తిగా పాడైపోయింది. మనుషులు కూడా నడవలేని పరిస్థితి ఈ మూడు గ్రామల ప్రజలు మండల కేంద్రానికి వారి అవసరాల నిమిత్తం ఎమర్జెన్సీ సమయంలో కూడా ఈ రోడ్డు మార్గాన పోలేని పరిస్థితి, రామన్నపేట మండల కేంద్రం నుండి రాత్రి వేళ గ్రామాలకు పోవాలి అంటే తమ ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకొని రోడ్డు మార్గం గుండా ప్రయాణం చేసే పరిస్థితి, ప్రస్తుతం ఉన్న రోడ్డు వేసి 20సంవత్సరాల అవుతుంది.గత ప్రభుత్వం బిఆర్ఎస్ 10 ఏళ్లు అదికారంలో ఉండి ఏరోజు పట్టించు కోని పరిస్థితి, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడ రామన్నపేట నుండి కక్కిరేణి వరకు రోడ్డు గురించి పట్టించుకోని పరిస్థితి, ఈ రేవంత రెడ్డి అడ్డమైన హామిలు ఇచ్చి అధికారంలోకి రావడం తప్ప, రాకపోకల మార్గల గురించి కోంచే మైన ఆలోచన చేయాలనే పరిస్థితి ఈ పాలకులకు అధికారం కావలి. తప్ప ప్రజల ప్రాణాల గురించి వారికి అవసరం లేదు. ముఖ్యంగా నల్లగొండ జిల్లాకు చెందిన రోడ్డు రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరియు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పేరు కే ఊన్నరు, తప్ప ఏరోజు ఈ రోడ్డు మార్గం గురించి పట్టించుకునే పరిస్థితి లేదు.ఎన్నికల సమయంలో మంచి మయమాటలు చెప్పి ఓట్లు అడగడం తప్ప.ఈ నాయకులకు ప్రజల ఓట్లు కావాలి. తప్ప ప్రజలు ప్రాణాలు కోల్పోయిన ఈ ప్రభుత్వానికి ఈ నాయకులకు అవసరం లేదు.తక్షణమో రామన్నపేట నుండి కక్కిరేణి గ్రామం వరకు బిట్ రోడ్డు నిర్మాణం చెప్పటాలి. అని లేని ఏడలా గ్రామ ప్రజలచే పెద్ద ఎత్తున ధర్నాలు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి ఇల్లు ముట్టడి చేస్తాం. అని. భారతీయ జనతా యువ మొర్చ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తరపున మరియు మూడు గ్రామాల తరుపున.బిజెవైయం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి అక్కేనపల్లి సైదులు ఈ ప్రభుత్వాని హెచ్చరించడం జరుగుతుంది.

# అంగరంగ వైభవంగా పూస బాలకిషన్ జన్మదిన వేడుకలు

**జన్మదిన వేడుకల లో పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**



**రామన్నపేట వెలుతురు న్యూస్ అక్టోబర్ 14**
మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పూస బాలకిషన్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకకు హాజరై కేకు కట్ చేసి శు భాకాంక్షలు తెలియజేసిన., నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.

## ఇప్పర్తి గ్రామంలో పోషణ మాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించిన ఐసిడిఎస్



**మునుగోడు వెలుతురు అక్టోబర్ 14:**
మునుగోడు మండలంలోని ఇప్పర్తి గ్రామంలో పోషణ మాసం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి మాట్లాడుతూ చిరుధాన్యాలు నానబెట్టుకుని ప్రతిరోజు తీసుకోవాలని పండ్లు ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని గర్భిణీ బాలింతలకు రక్తహీనత లేకుండా చూసుకోవాలని తెలిపారు ఐ సి పి ఎస్ కోఆర్డినేటర్ రాము మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా చూసుకోవాలని బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించుకోవాలని తెలియజేశారు అలాగే చైల్డ్ ప్రొటెక్షన్ గ్రామస్థాయి కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు ఉపాధ్యాయులు శ్రీనివాసు జ్యోతి అంగన్వాడీ టీచర్లు ధనలక్ష్మి శంకరమ్మ మహిళా సంఘం అధ్యక్షులు మహేశ్వరి గ్రామ కార్యదర్శి లింగస్వామి బాలింతలు ప్రణయ అలివేలు అనూష బోష భవాని గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు



మంగళవారం రోజున ST.SC కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సార్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఇందులో పాల్గొన్న మునుగోడు మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు సురిగి నరసింహ గౌడ్ మరియు జర్నలిస్టు కోరే యాదగిరి పబ్లిక్ న్యూస్. అడ్వకేట్ ఎర్రోళ్ల భూపాల్ తదితరులు పాల్గొన్నారు

హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 14:

## హెచ్‌ఎంలకు పర్యవేక్షణ బాధ్యతలపై హర్షం

**- ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వివి నాయక్**



**సూర్యాపేట వెలుతురు అక్టోబర్ 14:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలల పర్యవేక్షణ బాధ్యతలను ఎఎఫ్‌ఎల్ హెచ్‌ఎం లకు అప్పగిస్తూ జీవో నెంబర్ 70ను విడుదల చేయడం హర్షనియమని ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎఫ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వివి నాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సంఘ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత కొంతకాలంగా ప్రాథమిక పాఠశాలల హెచ్‌ఎం లు చేసిన పోరాటాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం పర్యవేక్షణ బాధ్యతలను అప్పగించినట్లు గుర్తు చేశారు. పర్యవేక్షణ బాధ్యతలను గత 20 సంవత్సరాలుగా అనుభవం కలిగిన ఎల్‌ఎఫ్‌ఎల్ హెచ్‌ఎం, ఎస్ జి టి లకు ఈ బాధ్యతలను అప్పగించడం అభినందనీయమన్నారు. వీరి పర్యవేక్షణలో విద్యార్థుల విద్యాభివృద్ధి తో పాటు విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయని, ప్రాథమిక పాఠశాలల బలోపేతానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. జీవో నెంబర్ 70 అమలుకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, అందుకు సహకరించిన సంఘం రాష్ట్ర బాధ్యులకు మురళీధర్ గౌడ్, మురళిలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి, నాయకులు ఎస్ అంజయ్య, శ్రీనివాసరావు, శ్రీనివాస్ రెడ్డి, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 18న బంద్ ఫర్ జస్టిస్ ను విజయవంతం చేద్దాం.

**- మాజీ సర్పంచ్ తిరుమని బాలరాజు గౌడ్**



**ఉరకొండపేట వెలుతురు అక్టోబర్ 14:**
రిజర్వేషన్లు ఎవరు ఇచ్చే బిక్ష కాదు ఇది మా హక్కు అని ఉరకొండపేట గ్రామ మాజీ సర్పంచ్ తిరుమణి బాలరాజు గౌడ్ అని అన్నారు.బీసీలకు రావలసిన న్యాయమైన వాటాను దక్కకుండా కొంతమంది రిజర్వేషన్ వ్యతిరేకులు అడ్డుకోవడం సిగ్గు చేటని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లను రక్షించుకోవడమే ధ్యేయంగా బీసీ జేఏసీ పిలుపు మేరకు అక్టోబర్ 18న తెలంగాణ రాష్ట్ర బంద్ కు సంబంధించిన గోడపత్రికలను సహచర గ్రామస్థులతో కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, నిరంజన్ గౌడ్ రాజేందర్ ఆంజనేయులు శ్రీను సందీప్ లక్ష్మణ్ హరీష్ శివ లక్ష్మారెడ్డి సిద్దు మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పురేందర్ రెడ్డి...



**కూకట్ పల్లి అక్టోబర్ 14 వెలుతురు:** పిఏసి చైర్మన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రజల బాగోగులు చూసుకుంటూ, ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ బడుగు బలహీన వర్గాల నాయకుడు పేద ప్రజలు ఆశాజ్యోతి ఎమ్మెల్యే గాంధీ ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని ఆయన మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

## వృద్ధాశ్రమంలో కార్పొరేటర్ స్వర్ణరాజ్ జన్మదిన వేడుకలు, అన్నదానం

**ఉప్పల్, అక్టోబర్ 14 (వెలుతురు):**



ఉప్పల్ నియోజకవర్గం కాప్రా సర్కిల్ కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలను కాప్రా డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ.ఎస్. రావు నగర్ డివిజన్‌లోని రుక్మిణిపురి కాలనీలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ వృద్ధాశ్రమంలో వృద్ధుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ నాయకులు మనోజ్, సంతోష్ మాట్లాడుతూ.. కార్పొరేటర్ స్వర్ణరాజ్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అంకితభావంతో పనిచేస్తున్న గొప్ప నాయకుడని కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. వృద్ధాశ్రమంలోని వృద్ధులు స్వర్ణరాజ్ శివమణిని, ఆయన కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పవన్, సత్యనారాయణ, శ్రీహరి, మల్లారెడ్డి, బాబు, పూర్ణ యాదవ్, సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 18న రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయండి

**- బంద్ కు అన్ని విద్యా సంస్థలు సహకరించాలి**
**- బందుకు మద్దతుగా ఓయూలో విద్యార్థి సంఘాలు ప్రజాసంఘాల సంఘీభావం**
**- బీసీ నేత లింగంగౌడ్ వెల్లడి**



**హైదరాబాద్ వెలుతురు అక్టోబర్ 14:**
బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 18న జరిగే తెలంగాణ రాష్ట్ర బంద్ లో పార్టీలకతీతంగా సమస్త బీసీ శ్రేణులు పాల్గొని బీసీల ఐక్యతను చాటాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పిలుపునిచ్చారు.నేడు ఉస్మానియా విశ్వదాయంలోని ఆర్ట్స్ కళాశాల వద్ద వివిధ విద్యార్థి సంఘాలు ప్రజా సంఘాలు ఈ సందర్భంగా సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ ఈ బంద్ కు రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలు వ్యాపార వర్గాలు అన్ని వర్గాల ప్రజలు సహకరించి బంద్ ను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ బంద్ ద్వారా బీసీల ఐక్యతను చైతన్యాన్ని చాటి చెప్పాలని బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని దేశానికి వినిపించడం కోసమే బంద్ చేయాల్సి వస్తుందని బీసీలకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆపేది లేదని ఆయన హెచ్చరించారు.బీసీలకు న్యాయబద్ధంగా రావలసిన రిజర్వేషన్లను కోర్టులను వేదికలుగా చేసుకొని అగ్రకులాలు అడుగడుగునా అడ్డుకుంటున్నారని,ఇది ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు.ఈ రోజు తెలంగాణ రాష్ట్రంలో జరిగే బీసీ ఉద్యమం వ్యక్తుల ప్రయోజనాల కోసం కాదని బీసీ వ్యవస్థకు మేలు జరిగే ఉద్యమం అని,ఈ ఉద్యమంలో అన్ని రాజకీయ పార్టీలో ఉన్న బీసీ శ్రేణులు కలిసి వచ్చి ఈనెల 18న జరిగే రాష్ట్ర బంద్ ను చరిత్రలో కనివిని రీతిలో విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.బీసీల ఆత్మ అభిమానాన్ని దెబ్బతీస్తూ బీసీల రిజర్వేషన్లను తగ్గించాలని కుట్రలు చేసే వాళ్లకు బుద్ధి చెప్పేలా బీసీలు ఉద్యమించే సమయం ఆసన్నమైందన్నారు రాష్ట్ర బంద్ కు అఖిలపక్ష రాజకీయ పార్టీలు స్వచ్ఛందంగా మద్దతు ప్రకటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఎక్కడికక్కడ బీసీలు జేఏసీలుగా ఏర్పడి బంధు ను విజయవంతం చేయాలని లింగంగౌడ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బొల్లెపల్లి స్వామి గౌడ్,ఎన్ ఎం శ్రీకాంత్ యాదవ్, బూర శ్రీనివాస్,నామ సైదులు, జమలాపురం రామకృష్ణ, కాంపాటి వెంకట్ గౌడ్, బండి నరేష్, రాజు యాదవ్, అశ్వన్, ఆంజనేయులు ముదిరాజు, ప్రజాపతి సత్యనారాయణ, బూర రవికుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సంఘాన్ని ఎదుర్కోనలేక అవాస్తవాలు ప్రచారం

**- PRTUTS మండల శాఖ**
**- అసత్య ఆరోపణలు ఖండిస్తున్నాం.**
**- పి ఆర్ టి యు టి ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పరుశురాం.**



**తిరుమలగిరి (సాగర్) వెలుతురు న్యూస్ అక్టోబర్ 14:**
మంగళవారం తిరుమలగిరి మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు మొక్క పరశురాం, కూన్ రెడ్డి సైదిరెడ్డి మాట్లాడారు. PRTU సంఘాన్ని ఎదుర్కొనలేక UTF మండల శాఖ అధ్యక్షుడు ఎరనాగుల సైదులు అసత్య ఆరోపణలు చేయడాన్ని ఖండిస్తున్నాం.మండల కేంద్రంలో పదోన్నతులు తర్వాత ఉపాధ్యాయులను సర్దుబాటు చెయ్యాలని నిర్ణయించుకొని మండల విద్యాధికారి గారు ప్రత్యేకంగా దృష్టి సారించారు. పేద మధ్యతరగతి మరియు మారుమూల ప్రాంతం విద్యార్థులకు కూడా విద్యను అందించాలని లక్ష్యంతో మా సంఘం పనిచేస్తుంటే... విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించాలని మీరు పనిచేస్తున్నారు. మూతపడిన పాఠశాలను సైతం తెరిపించి అక్కడ ఉపాధ్యాయుల ఏర్పాటు చేయడంతో మా సంఘం ఉపాధ్యాయులు విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు తీవ్రంగా కృషి చేశారు. ఆ తరువాత కలెక్టర్ ఆర్డర్, MPPS తిరుమలగిరి మండల కేంద్రంలో, తల్లిదండ్రులు మరియు AAPC అభిప్రాయం మేరకు ఫ్రీ ప్రైమరీ ఏర్పాటు కారణంగా పని చేస్తున్న మా సంఘ బాధ్యుడి పై ఎలాంటి ఆధారాలు లేకుండా పదేపదే ఆరోపణలు చేయడం సిగ్గుచేటు. ఒక ఉపాధ్యాయ సంఘ నాయకుడిగా ఉండి మండలంలో ఎంతో మంది సీనియర్ ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు కావాల్సిన 15 సంవత్సరాల సర్వీస్ లేకున్నా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు తీసుకున్న విషయం సిగ్గుచేటు. అంతే కాకుండా సర్దుబాటులో భాగంగా మండల విద్యాదికారి గారు నెల్లికల్ పాఠశాలలో 15 మంది విద్యార్థుల ఉన్న దగ్గర ముగ్గురు ఉపాధ్యాయులు ఎందుకు అని జాల్ తండా 40 మంది విద్యార్థులు వున్న దగ్గర ఒక్కరే ఉపాధ్యాయులు వున్నారని విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని నెల్లికల్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నవంటి మీ సంఘ ఉపాధ్యాయురాలు డిప్యూటేషన్ భాగంగా జాల్ తండకు పంపినందుకు మా సంఘం వాళ్ళని పంపుతారా అని జీర్ణించుకోకుండ ఇవన్నీ అసత్య ప్రచారాలు చేస్తున్నారు.మీ సంఘనికి అనుకూలంగా పని చేస్తే ఎవరైనా ప్రశంసలు పొందుతారు అని,లేకుంటే వారి మీద ఇలా బురద చల్లె ప్రయత్నం చేస్తారు. మనం ఆలోచించాల్సిది పేద విద్యార్థుల గురించి అని మర్చిపోకండి. ఈ తప్పుడు ప్రచారాలు అనేది సరైన పద్ధతి కాదు మనం గౌరవ ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నాము అని మర్చిపోకండి. ఎలాంటి ఆధారాలు లేకుండా ఇలాంటి అసత్య ప్రచారాలు చేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం అని మేము PRTUTS తిరుమలగిరి మండల శాఖ తరపున హేచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమం లో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జార్జి, జిల్లా కార్యదర్శి లక్ష్మీ రామ్, ఉపాధ్యాయులు అమృతయ్య, బానునాయక్, ప్రభాకర్ రెడ్డి,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

**- జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్**





**జనగామ రూరల్ వెలుతురు అక్టోబర్ 14:**
ప్రజా ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల రైతులు వినియోగించుకోవాలని జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ కోరారు.మంగళవారం మండలం లోని పెంబర్తి గ్రామంలో పీఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక పీఏసీఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్ రెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని,పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తామన్నారు.

### దళారులను నమ్మి మోసపోవద్దు

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే విక్రయించుకొని మద్దతు ధర పొందాలని ప్యాక్స్ చైర్మన్ మహేందర్ రెడ్డి అన్నారు.పీఏసిఎస్ సెంటర్ వద్ద రైతుల అవసరార్థం సీనియర్ నాయకులు డా.సి.హెచ్ రాజమౌళి తన వంతు సహాయంగా రూ.10 వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.జిల్లా నాయకులు డా.రాజమౌళి,గోదల వంశీధర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు బండ్రు సిద్దులు,అంబాల శంకర్ గౌడ్,గొలుసుల దుర్గాచలం,సంకటి యాదగిరి,మార్కెట్ డైరెక్టర్ శీలం కొండల్ రెడ్డి,ఎంబరి హన్మంత రావు,బస్వరాజు మల్లేష్,అంబాల రఘునాథ్,పార్టీ యూత్ అధ్యక్షుడు భాను,ప్యాక్ డైరెక్టర్స్ భంగిమఠం నాగభూషణం,సంకటి సుశీల,డిసిఓ కోదండరాం,సీఈఓ రామ్మోహన్,ఎఇఓ రిషిత,హమలీలు రైతులు పాల్గొన్నారు.

## దండు మల్కాపురంలోనే టెక్స్ టైల్ పార్కును సందర్శించిన చేనేత జౌళి శాఖ జెడి ఎన్ వి రావు





**దండు మల్కాపురం (చౌటుప్పల్ మండలం) వెలుతురు అక్టోబర్ 14:**
దండు మల్కాపురం లోని టెక్స్ టైల్ పార్కును చేనేత జౌళి శాఖ జాయింట్ డైరెక్టర్ ఎన్వి రావు మంగళవారం సందర్శించారు. ఈ పార్కులో ఉత్పత్తి చేసిన వస్తువులను



అమ్మకానికి ఏర్పాటుచేసిన ప్రదర్శనశాలను ఆయన పరిశీలించారు. ప్రఖ్యాత చిత్రకారిణి రిజిమ కళాఖండాలను తిలకించి ప్రశంసించారు. కళాకారుడు శ్రవణ్ వెదురుతో తయారుచేసిన ఉత్పత్తులను పరిశీలించారు. ప్రాచీన బాతిక్, బ్లాక్, స్క్రీన్, టై అండ్ డై పద్ధతులను నవీకరించి ప్రముఖ అష్ట కళాకారుడు కే. కృష్ణమూర్తి తయారుచేసిన వస్త్రాలను పరిశీలించి అభినందించారు. ఈ పార్కులోని మరమగాలపై దేవాలయాలకు సరఫరా చేయడానికి కందువాలను %స్త్రంఔశీ% ద్వారా తయారు చేయిస్తున్నట్టు తెలిపారు. మరమగాలపై నేస్తున్న కందువాలను పరిశీలించారు. టెక్స్టైల్ పార్కులో సౌకర్యాలు కల్పించాలని, నిర్వహణ బాధ్యతలను టీజీ ఐఐసీకి అప్పగించాలని ఐలా సర్వీస్ కమిటీ అధ్యక్షుడు ఎం కే డి



ప్రసాద్ వినతి పత్రం అందజేశారు. మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, ఐ ఐ హెచ్ టి సహాయ ప్రిన్సిపల్ కుమార్, సలహాదారు కోప్రసాచారి, చేనేత జౌళి శాఖ ఏడి శ్రీనివాసరావు, అభివృద్ధి అధికారి బాల మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం నీరుగారేలా అధికారుల నిర్లక్ష్యం

**- జహీరాబాద్ లో పాడైన బోర్లు, మూసేసిన వాటర్ ట్యాంక్ పై ఆగ్రహం**




**జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 14:** ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన పథకాలు అధికారుల నిర్లక్ష్యంతో నీరుగారిపోతున్నాయని జాగో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి. రాములు నేత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల మంచినీటి అవసరాల కోసం ప్రభుత్వం జహీరాబాద్ పట్టణంలోని వివిధ వార్డులలో బోర్లు వేయించి, పంపు సెట్లు అమర్చి, మినీ వాటర్ ట్యాంకులు నిర్మించినప్పటికీ, వాటిలో చాలా బోర్లు పాడైపోయి నెలల తరబడి మరమ్మతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి పక్కన ఏర్పాటు చేసిన బోరు పాడైపోయి నెలలుగా నిరుపయోగంగా మారిందని, ఆ ప్రాంతంలోని ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యం ఆ ప్రభుత్వ వాటర్ ట్యాంక్‌ను కనబడకుండా మూసివేసి తమ ప్రచారాన్ని కొనసాగిస్తున్నదని ఆయన ఆరోపించారు. పురపాలక సంఘం ప్రతి నెల కోట్ల రూపాయల బిల్లులు బోర్ల మరమ్మతుల పేరుతో కాంట్రాక్టర్లకు చెల్లిస్తున్నప్పటికీ, ప్రజలకు నీటి సౌకర్యం అందడం లేదని పి. రాములు నేత విమర్శించారు. జహీరాబాద్ పట్టణంలో దాదాపు వందకు పైగా బోర్లు ఇలాగే పనిచేయక నిలిచిపోయాయని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజా ప్రయోజనాలను దెబ్బతీసే అధికారుల నిర్లక్ష్యాన్ని నిలువరించాలని పి. రాములు నేత డిమాండ్ చేశారు.

# బీసీ రిజర్వేషన్ లపై బంద్ కు సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దత్తు

**- బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు 18న బంద్ విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపు...**

**- బీజేపీ అగ్రవర్ణాలకు మద్దతు, బీసీలపై వివక్షత చూపుతోందని ఆరోపణ...**

**- జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్...**



**జహీరాబాద్ వెలుతురు, అక్టోబర్ 14:** బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని ప్రజలంతా కోరుతున్న ఈ సమయంలో, వాటిపై హైకోర్టు స్టే విధించడం తగదని సిపిఐ పార్టీ పేర్కొంది. రిజర్వేషన్లు వెంటనే కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18న బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు జరగబోయే బంద్‌కు సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్ మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్ల విషయంలో బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, అగ్రవర్ణాల కోసం ప్రత్యేక రిజర్వేషన్లు అమలు చేసి బీసీలపై వివక్షత చూపుతోందని విమర్శించారు. బీసీలకు న్యాయం జరిగేంత వరకు సిపిఐ పార్టీ పోరాటానికి నాయకత్వం వహిస్తుందని ఆయన స్పష్టం చేశారు. అలాగే, తెలంగాణ రాష్ట్రం చరిత్రపరంగా ఉద్యమాలకు నిలయమని గుర్తుచేస్తూ, బీసీల కోసం కూడా అలాంటి ఉద్యమం ఉధృతమవకముందే కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలని ఆయన డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో బీజేపీని ప్రజలు తిరస్కరించే పరిస్థితి తలెత్తుతుందని హెచ్చరించారు.

# డిగ్రీ సెమిష్టర్ ఫీజులు తగ్గించాలి

**- కెయూలో విద్యార్థుల ఆందోళన**




**హనుమకొండ, అక్టోబరు14( వెలుతురు):** కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని ఉమ్మడి వరంగల్, ఖమ్మం, అదిలాబాద్ జిల్లాలలో చదువుతున్న డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు పెంచిన మొదటి సెమిస్టర్ ఫీజులను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు కేయూలో ఆందోళన చేపట్టారు. కేయూ పరిపాలన భవనం ఎదుట బైఠాయించి అధికారులకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. యూనివర్సిటీ ఇచ్చిన ఫీజు పట్టికను అనుసరించకుండా అధిక ఫీజులు తీసుకుంటున్న ప్రైవేటు డిగ్రీ కాలేజీపై చర్యలు తీసుకోవాలని డెమొక్రటిక్ స్టూడెంట్స్?అసోసియేషన్(డీఎస్ఏ) డీఎస్ఏ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీ విడుదల చేసిన మొదటి సెమిస్టర్ ఫీజు ప్రకటనలో భారీగా మార్పులు జరిగాయని విద్యార్థుల తల్లిదండ్రులు పేద మధ్యతరగతి కుటుంబాలని వారు పొద్దున లేస్తే ఎర్రని ఎండలో పనిచేస్తూ వాళ్ల పిల్లలు బాగా చదువుకోవాలని ఆశతో డిగ్రీలు చదివిస్తుంటే యూనివర్సిటీ అధికారులు మాత్రం ఏమాత్రం కనికరం లేకుండా భారీగా ఫీజులు పెంచుతుంటే పేద కుటుంబాల విద్యార్థులు ఎలా చదువుకోవాలని ప్రశ్నించారు. ఇంతకుముందు ఉన్న రిజిస్ట్రేషన్ ఫీజు రూ.80 ఇప్పుడు ఏకంగా రూ.1200 పెంచడం సిగ్గుచేటని, వివిధ రకాల పేర్లతో మొత్తం ఫీజు విద్యార్థులు కట్టాల్సింది రూ.1340 కానీ ఇప్పుడు రూ.3250 పెంచడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. వెంటనే పెంచిన ఫీజులు మొత్తం తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు సంజయ్, జాషువా రాజ్‌కుమార్, శశిధర్, శ్రీధర్, డిగ్రీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు

**- 10వేల కోట్ల పెట్టుబడులు వస్తాయి: పెమ్మసాని**

**న్యూఢిల్లీ, అక్టోబరు14( వెలుతురు):** విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ద్వారా ఏపీ ప్రభుత్వానికి రూ.10 వేల కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉందని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. దీనితో పాటు ఇతర టెక్ సంస్థలూ విశాఖకు వచ్చే అవకాశం ఉందన్నారు. గూగుల్.. విశాఖకు రావడానికి ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ విశేషంగా కృషి చేశారని చెప్పారు. విశాఖపట్నంలో 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గూగుల్‌తో మంగళవారం ఢిల్లీలో చారిత్రక ఒప్పందం కుదర్చుకుంది. ఈ ప్రాజెక్టు ద్వారా గూగుల్ సుమారు 15 బిలియన్ అమెరికన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ సందర్భంగా మంత్రి పెమ్మసాని మాట్లాడుతూ ఇది ఓ పెద్ద ముందడుగు అన్నారు. గూగుఉలతో అనేకమందికి ఉద్యోగావకాశాలు వస్తాయన్నారు. విశాఖ రూపురేఖలు మారుతాయన్నారు.

# ప్రైవేట్ వ్యక్తుల ధ్వంసంపై ఐడిఎస్ఎంటి కాలనీ వాసుల ఆందోళన

**- కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పణ...**




**జహీరాబాద్ వెలుతురు అక్టోబర్ 14:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఐడిఎస్ఎంటి కాలనీ వాసులు తమ ఇండ్లు, ప్లాట్లు ప్రైవేట్ వ్యక్తులు బుల్డోజర్లతో ధ్వంసం చేస్తున్నారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిరసన తెలిపి, జిల్లా రెవెన్యూ అధికారి పద్మజా రాణికి వినతి పత్రం సమర్పించారు. 1989లో జహీరాబాద్ మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన 158 సర్వే నంబర్ (10 ఎకరాల విస్తీర్ణంలో) లేఔట్‌లో తాము ప్రభుత్వ రుసుములు చెల్లించి చట్టబద్ధంగా ప్లాట్లు కొనుగోలు చేసుకున్నామని, గత 25 ఏళ్లుగా నివాసం ఉంటున్నామని వాసులు తెలిపారు. ప్రభుత్వం రోడ్లు, మురికికాలువలు, విద్యుత్, మంచినీటి పైపులు ఏర్పాటు చేసిన స్థలాన్ని ఇప్పుడు కొందరు ప్రైవేట్ వ్యక్తులు బుల్డోజర్లతో ధ్వంసం చేస్తూ, కంచెలు వేస్తున్నారని వారు పేర్కొన్నారు. ఇప్పటికే అనేకసార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినా స్పందనలేదని, కోర్టులో విచారణ కొనసాగుతోందని, అయినప్పటికీ నిర్మాణాలు కూల్చివేత కొనసాగుతోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే చర్యలు తీసుకుని తమ హక్కులను రక్షించాలని జిల్లా అధికారులను కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ కౌన్సిలర్ నామ రవికిరణ్, నాయకులు వెంకటేశం గుప్తా, నరసింహారెడ్డి, వెంకట్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.






# బీసీల 42 శాతం రిజర్వేషన్లపై ద్వంద వైఖరి...

**- రంగారెడ్డి జిల్లాబిసి కుల సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులువడ్డగోని అజయ్ గౌడ్**




**రంగారెడ్డి జిల్లా వెలుతురు అక్టోబర్ 14:** తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అనే అంశం మీద ఒక్కొక్క వ్యక్తి ఒక్కొక్క నాయకుడు ఒక్కొక్క సంఘ నాయకులు ఒక్కొక్క ధోరణితో, ద్వంద వైఖరితో వ్యవహరిస్తున్నారనీరంగారెడ్డి జిల్లాబిసి కుల సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులువడ్డగోని అజయ్ గౌడ్ ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ మేరకు మంగళవారం రోజున పత్రిక ప్రకటన విడుదల చేశారు. అందులో ఆయన పేర్కొన్న విశేషాలు ఏమిటంటే.. 42 శాతంలో ముస్లింలు ఉండకూడదని కొంతమంది చాలా బలంగా వాదిస్తున్నారు. మరి కొంతమంది ముస్లింల గురించి మాట్లాడటం లేదు దొంగ వైఖరి ప్రవర్తిస్తున్నారు బీసీ నాయకులు అందరు కూడా ఒక్కొక్కరు ఒక్కొక్క పార్టీకి అనుబంధంగా ఉండటం వలన ఈ యొక్క ఉద్యమము ముందుకు వెళ్లలేక పోతుంది బీసీ సంఘాలకు సంబంధించిన నాయకులు ఒకవేళ పదవులు పొందాలి అనుకున్నప్పుడు అధ్యక్ష పదవిని వదులుకోవాలి. అధ్యక్ష పదవి కావాలనుకుంటే గవర్నమెంట్ పదవిని వదులుకోవడానికి సిద్ధంగా ఉండాలి.సంఘానికి అధ్యక్షులుగా ఉండి మరియు పార్టీల తరఫున పదవులు పొందినప్పుడు ఆ నాయకుడు తన లక్ష్యాన్ని చేరుకోలేడు.ఏదైనా సమస్యకు పరిష్కారం లభించాలంటే సమస్య ఎక్కడ పుట్టిందో పరిష్కారం కూడా అక్కడే వెతుక్కోవాలి తెలంగాణ ఉద్యమంలో మిలియన్ మార్చ్, రోడ్లపైనే వంటావార్పు, గవర్నమెంట్ ఆఫీసులను దిగ్బంధం లాంటి కార్యక్రమాలు సత్ఫలితాలను ఇచ్చాయి. వాటిని తిరిగి అన్ని సంఘాలు, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, కూలి చేసుకొనే జనాలు సైతం ఏకమై ఇదే రాష్ట్రంలో గనుక మనము దర్నా చేయగలిగితే తప్పకుండా విజయం సాధిస్తాం. ఢిల్లీకి పోవడం అనేది వ్యయప్రయాసలతో ధనంతో, కష్టంతో కూడుకున్న పని అలాంటి పనులు చేయటం వలన ఒరిగేది ఏమీ లేదు దయచేసి రాస్తారోకోలు అన్ని గవర్నమెంట్ ఆఫీసులను దిగ్బంధం చేయటం వలన మాత్రమే బీసీలం మనం అనుకున్నది సాధించగలము.ముఖ్యంగా అన్ని బీసీల సంఘాల నాయకులు ఏకమై ఒక జాయింట్ యాక్షన్ కమిటీని ఏర్పాటు చేసుకొని ఒక పకడ్బందీ వ్యూహం ప్రకారం ఒక వారం రోజులు గనుక రోడ్ల పైననే తిష్ట వేసినట్లయితే తప్పకుండా అనుకున్నది అనుకున్నట్లుగా సాధించగలమనీ వడ్డగోని అజయ్ గౌడ్ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

# గాడిద చర్మం నుంచి ఔషధాల తయారీ

**- పాక్ నుంచి 2వేల గాడిదలు కొన్న చైనా**

**లాహోర్, అక్టోబరు14( వెలుతురు):** చైనా తాజాగా పాకిస్థాన్ నుంచి రెండు వేల గాడిదలను కొనుగోలు చేసింది. పాకిస్థాన్ నుంచి చైనా అత్యధికంగా గాడిదలను దిగుమతి చేసుకుంటోంది. ఈ నేపథ్యంలో 2024లో ఈ రెండు దేశాల మధ్య డీల్ కుదిరింది. ఈ డీల్ ప్రకారం చైనాకు పాకిస్థాన్ 20 వేల గాడిదలను ఎగుమతి చేయాలి. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌లోని కరాచీ పోర్ట్‌కు సమీపంలో ఓ భారీ కబేళాను నిర్మించాలని చైనా భావిస్తోంది. పాకిస్థాన్‌లో ప్రస్తుతం 52 లక్షల గాడిదలు ఉన్నాయి. ప్రపంచంలో అత్యధిక గాడిదలను కలిగిన మూడో దేశంగా పాకిస్థాన్ ఉంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ గాడిదలను దిగుమతి చేసుకునేందుకు చైనా గతేడాది ఒప్పందం కుదుర్చుకుంది. గాడిద చర్మంతో చైనాలో సాంప్రదాయ ఔషధాలను తయారు చేస్తారు. గాడిద చర్మాన్ని ఉపయోగించి ఎజియావో అనే సాంప్రదాయ ఔషధాన్ని చైనీయులు తయారు చేస్తారు. ఈ ఔషధం రోగనిరోధక శక్తిని మెరుగుపరచడానికి, అలసట, కణితులను తగ్గించడానికి, రక్తహీనత చికిత్సకు సాయపడుతుందని చైనీయులు నమ్ముతారు. ఎజియావో ఔషధానికి చైనాలో భారీ డిమాండ్ ఉంది . అయితే ఈ ఔషధ తయారీకి తగినన్ని గాడిదలు చైనాలో లేవు. దీంతో గాడిదల కోసం పాకిస్థాన్‌పై ఆధారపడుతున్నారు. అయితే చైనా డీల్ కారణంగా పాక్‌లో గాడిదలకు విపరీతమైన డిమాండ్ పెరిగిందని సమాచారం.



ఐదేళ్ల క్రితం ఒక్కో గాడిద ఖరీదు రూ.30 వేలుగా ఉండేదట. ప్రస్తుతం పాక్‌లో ఒక్కో గాడిద ఖరీదు రూ.2 లక్షలకు పైగా పలుకుతోందట. దీంతో గాడిదలను ఉపయోగించి పనులు చేసుకుని పాక్ వాసులు కష్టాలు పడుతున్నారట.

## ప్రధాని పర్యటనపై మంత్రి మండిపల్లి సమీక్ష

**- ప్రత్యేక బస్సులు ఏర్పాటుకు ఆదేశాలు**



**అమరావతి, అక్టోబరు14( వెలుతురు):** ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్లపై రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. జీఎస్టీ తగ్గింపుపై మోదీని ఆయన అభినందించారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని తీసుకున్న జీఎస్టీ నిర్ణయం చరిత్రాత్మకమన్నారు. ఈ నెల 16న కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ప్రధాని పర్యటన నేపథ్యంలో ఆర్టీసీ ఏర్పాట్లపై మంత్రి ఆరా తీశారు. ప్రధాని పర్యటన దృష్ట్యా 3,500 బస్సులు సిద్ధం చేయాలని నిర్ణయించారు. కర్నూలు జిల్లా నన్నూరులో నిర్వహించనున్న సభకోసం 3,070 ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయనున్నారు. శ్రీశైలం పర్యటన కోసం అదనంగా 150 బస్సులు సిద్ధం చేయనున్నారు. పోలీసులు, భద్రతా సిబ్బంది రవాణా కోసం 80 బస్సులు కేటాయించారు.

# దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు జాతీయ కుటుంబ ప్రయోజన పథకం ద్వారా కేంద్రం సహాయం

**- కుటుంబ పోషణ నిమిత్తం బాధిత కుటుంబానికి ఒకేసారి రూ. 20,000/- సహాయం**



**మేడ్చల్-మల్కాజిగిరి,అక్టోబరు14( వెలుతురు):** జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కేంద్ర సహాయం %చీఖీుూ%లో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు, వారి కుటుంబ ప్రధాన జీవనాధారదారుడు (మహిళ/పురుషుడు) మరణించిన సందర్భంలో, కుటుంబ పోషణ నిమిత్తం బాధిత కుటుంబానికి ఒకేసారి రూ. 20,000/- (ఇరవై వేలు రూపాయలు మాత్రమే) సహాయంగా అందించబడుతుందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కుటుంబ ప్రధాన జీవనాధారదారుడి వయస్సు 18 సంవత్సరాలకు మించి 60 సంవత్సరాల లోపు ఉన్న వారు మరణించిన సందర్భంలోఈ పథకం కుటుంబ ప్రధాన జీవనాధారదారుడు పై ఆధారపడి ఉన్న జీవిత భాగస్వామి మైనర్ పిల్లలు, పెళ్లికాని కుమార్తెలు మరియు ఆధారపడిన తల్లిదండ్రులు, మైనర్ సోదరులు/సోదరీమణులు కుటుంబంగా పరిగణిస్తూ బాధిత కుటుంబానికి ఒకేసారి 20 వేలరూపాయలు ఆర్థిక సహాయంగా అందించడం జరుగుతుందన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న కుటుంబం మాత్రమే %చీఖీదీూ% కింద అర్హత కలిగి ఉండి వితంతువు మరియు/లేదా మైనర్ పిల్లలను %బాజ/నూ% గృహాలకు చెందిన కుటుంబాలు, మైనర్ పిల్లలు అనాథలుగా ఉన్న కుటుంబాలకు, ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మంది మైనర్ పిల్లలు వైకల్యంతో ఉన్న కుటుంబాలకు, ఒకే ఒక్క బిడ్డ ఆడపిల్ల అయిన కుటుంబాలకు, ఒకటి లేదా అంతకంటే ఎక్కువ మంది మైనర్ పిల్లలు అందరూ బాలికలే ఉన్న కుటుంబాలకు, ఒకే బిడ్డ ఉన్న కుటుంబాలకు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు, మైనారిటీలు మరియు %దీజ/టాజ% వర్గాలకు చెందిన కుటుంబాలకు ఈ పథకం ద్వారాప్రయోజనం కలుగుతుందని తెలిపారు. అర్హులైన వారు పరిధిలోని మండల తహసీల్దారు కార్యాలయంలో దరఖాస్తు చేసుకొని కేంద్ర ప్రభుత్వం జాతీయ కుటుంబ ప్రయోజనం పథకం కింద లబ్ది పొందాలని ఆ ప్రకటనలో కలెక్టర్ సూచించారు.

# కల్తీమద్యం కేసులో ఎవ్వరినీ వదలబోం

**- కుట్రదారులు ఎక్కడ దాక్కున్నా పట్టుకుంటాం**

**- విజయవాడలో మద్యం దుకాణాల్లో మంత్రి ఆకస్మిక తనిఖీలు**

**విజయవాడ, అక్టోబరు14( వెలుతురు):**
కల్తీ మద్యం అంటూ కుట్రకు తెరలేపిన ఏ ఒక్కరినీ వదలమని మంత్రి కొల్లు రవీంద్ర వార్నింగ్ ఇచ్చారు. కుట్రకు పాల్పడ్డ నిందితులు ఎక్కడ దాక్కున్నా పట్టుకొచ్చి శిక్షిస్తామని అన్నారు. శవరాజకీయాల్లో ఆరితేరిన జగన్ కులాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వంపై కుట్రలు పన్నుతూ వైసీపీ నకిలీ మద్యం అంటూ ప్రజల్ని భయపెట్టాలని చూస్తోందన్నారు. వైసీపీ చేస్తున్న ఫేక్ ప్రచారాలపై వాస్తవాలు అన్నీ బహిర్గతం చేస్తున్నామని తతెలిపారు. విజయవాడలో మద్యం దుకాణాల్లో మంత్రి కొల్లు రవీంద్ర మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ అమలును మంత్రి స్వయంగా పరిశీలించారు. యాప్ ఉపయోగాలపై వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గతంలో జోగి రమేష్.. చంద్రబాబు ఇంటికి వచ్చినందుకే వైసీపీ నేతలు డిపాజిట్లు కోల్పోయి పార్టీ అడ్రెస్ గల్లంతైందన్నారు. మళ్లీ చంద్రబాబు ఇంటికొస్తా అంటున్న జోగిరమేష్ కారుకూతలు కూస్తే తోలు తీస్తామని హెచ్చరించారు. ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు కుట్ర పన్నారని జనార్దన్ రావు స్పష్టమైన వాంగ్మూలం ఇచ్చారన్నారు. బందరు పిచ్చోడు పేర్ని నాని రాత్రులు ఆంబోతులా రంకెలు వేసి ఉదయం అదే పోలీసుస్టేషన్‌కు వెళ్లి గడ్డాలు పట్టుకోవటం చూశామన్నారు. ఇప్పటి వరకూ 19వేల మంది యాప్ డౌన్లోడ్ చేసుకున్నారని.. ఎక్సైజ్ విధానాన్ని ప్రభుత్వం పారదర్శకంగా అమలు చేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వం విధ్వంసం చేసిన వ్యవస్థను గాడిలో పెట్టామని.. శాఖాపరంగా ఎవరు తప్పు చేసినా వదిలి పెట్టమని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# పర్వతారోహకుడు భరత్ రికార్డు

**- మౌంట్ చో ఒయు పర్వతం అధిరోహణ**



**అమరావతి, అక్టోబరు14( వెలుతురు):**
కర్నూలుకు చెందిన 36 ఏళ్ల పర్వతారోహకుడు భరత్ తమ్మినేని అరుదైన ఘనత సాధించారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన 14 శిఖరాల్లో ఒకటైన చైనాలోని 8,188 మీ ఎత్తున్న మౌంట్ చో ఒయు పర్వతాన్ని అధిరోహించారు. కాగా ఇప్పటికే భరత్ 8 అత్యంత ఎత్తైన పర్వతాలను విజయవంతంగా అధిరోహించినట్లు సమాచారం. తాజాగా మౌంట్ చో ఒయు పర్వతాన్ని ఎక్కి.. ప్రపంచంలోని ఎత్తైన శిఖరాలలో తొమ్మిదింటిని అధిరోహించిన మొదటి భారతీయుడిగా నిలిచాడు. భరత్ తమ్మినేని మే 2017లో మౌంట్ ఎవరెస్ట్.. సెప్టెంబర్ 2018లో మౌంట్ మనస్లు, మే 2019లో మౌంట్ లోట్సే, మార్చి 2022లో అన్నపూర్ణ, ఏప్రిల్ 2022లో కాంచన్‌జంగా, మే 2023లో మకాలు, అక్టోబర్ 2024లో శిశాపాంగ్మా, ఏప్రిల్ 2025లో మౌంట్ ధౌలగిరి....తదితర 8,000 మీటర్లకు పైగా ఎత్తైన శిఖరాలను అధిరోహించినట్లు అధికారులు పేర్కొన్నారు. మంగళవారం ఉదయం 6.55గంటలకు ట్రెక్కింగ్ ప్రారంభించి, 8.55గంటలకు పర్వత శిఖరాన్ని చేరుకున్నట్లు తెలిపారు. దీంతో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన 14 శిఖరాల్లో తొమ్మిదింటిని విజయవంతంగా అధిరోహించి..రికార్డు నెలకొల్పారు.

# ఎక్స్ వేదికగా చంద్రబాబు ఆసక్తికర పోస్ట్

**- గూగుల్ కమ్స్ టు ఏపి అంటూ హ్యాష్ ట్యాగ్**

**న్యూఢిల్లీ, అక్టోబరు14( వెలుతురు):**
ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఎక్స్ వేదికగా చేసిన ఓ ఆసక్తికర పోస్ట్ అందరినీ ఆకర్శిస్తోంది. ఓకే గూగుల్..సింక్రనైజ్ ఫర్ వికసిత్ భారత్ అంటూ సీఎం ఎక్స్ లో పోస్ట్ చేశారు. ఇక్కడ 'ఓకె గూగుల్' అనేది గూగుల్ అసిస్టెంట్ ను ప్రారంభించే వాయిస్ యాక్టివేటెడ్ ట్రిగ్గర్. దీన్ని వాడి సీఎం చంద్రబాబు నాయుడు పెట్టిన పోస్ట్ అందరిని ఆకట్టుకుంటోంది. అలానే 'గూగుల్ కమ్స్ టు ఏపీ'హ్యాష్ ట్యాగ్‌తో చేసిన పోస్టులో ఆయన పలువురు ప్రముఖులకు ట్యాగ్ చేశారు. విశాఖపట్నంలో 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటుపై ఏపీ సర్కార్ గూగుల్‌తో చారిత్రక ఒప్పందం కుదర్చుకుంది. ఈ క్రమంలో మంగళవారం ఢిల్లీలోని తాజ్‌మాన్‌సింగ్ హోటల్‌లో ఓ ముఖ్య కార్యక్రమం జరిగింది. ఈ ప్రోగ్రామ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఐటీ మంత్రి అశ్వినీ వైష్ణవ్, రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మంత్రులతో పాటు గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్, గ్లోబల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వైస్ ప్రెసిడెంట్ బికాస్ కోలే, గూగుల్ క్లౌడ్ ఆసియా ఫసిఫిక్ విభాగం అధ్యక్షుడు కరణ్ బజ్వాలు పాల్గొన్నారు. విశాఖలో రూ.87,520 కోట్ల పెట్టుబడులతో ఏఐ డేటా సెంటర్‌ను గూగుల్ ఏర్పాటు చేయనుంది. ఒక గిగా వాట్ కెపాసిటీతో ఏఐ డేటా సెంటర్ ర్పాటుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ డేటా సెంటర్ వైద్యారోగ్యం, విద్య, వ్యవసాయం, పరిశ్రమలు తదితర రంగాల్లో సేవలు అందించనుంది.

# గూగుల్ రాకతో పెరిగిన ఎపి ప్రతిష్ట

**- చంద్రబాబు నాయకత్వ పటిమే ఇందుకు కారణం**

**- రెవెన్యూ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్**



**కర్నూలు, అక్టోబరు14( వెలుతురు):**
విశాఖపట్నానికి గూగుల్ ఏఐ హబ్ రావడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతిష్టను మరింత పెంచుతుందని ఏపీ రెవెన్యూ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యాఖ్యానించారు. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన గూగుల్ టెక్ సంస్థ విశాఖపట్నానికి రావడం నవ్యాంధ్రప్రదేశ్‌కు శుభపరిణామమని అభివర్ణించారు. మంగళవారం కర్నూలు జిల్లాలో మంత్రి అనగాని సత్యప్రసాద్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం చంద్రబాబు ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ సంస్థలని తీసుకువచ్చి హైదరాబాద్‌ని అభివృద్ధి చేశారని.. ఇవాళ విశాఖకు గూగుల్‌ని తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రాన్ని మార్చుతున్నారని ప్రశంసించారు. పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణం, సమర్థవంతమైన నాయకత్వం ఉండటంతో ఏపీకి గూగుల్, టీసీఎస్, ఆక్సెంచర్ వంటి టెక్ దిగ్గజాలు వస్తున్నాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ వివరించారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ రాత్రింబవళ్లు కష్టపడుతూ వివిధ కంపెనీల ప్రతినిధులతో గంటల కొద్దీ చర్చలు జరిపి ఏపీకి పరిశ్రమలను తీసుకొస్తున్నారని కొనియాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 16 నెలల్లో ఏపీకి రూ.11.20 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు 9.5 లక్షల ఉద్యోగావకాశాలు వచ్చాయని వెల్లడించారు. గూగుల్ కంపెనీ రాకతో యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు అందుతాయని తెలిపారు. సిటీ ఆఫ్ డెస్టినీగా ఉన్న విశాఖ నగరం.. నేడు ఏఐ, డిజిటల్ సిటీకి రాజధానిగా మారతుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.

# తెలంగాణ రైజింగ్ విజన్ -2047 సర్వేలో ఉద్యోగులందరూ పాల్గొనాలి

**మేడ్చల్-మల్కాజిగిరి, అక్టోబర్ 14, వెలుతురు**
తెలంగాణా రాష్ట్రాన్ని రానున్న రోజుల్లో అభివృద్ధి, సంక్షేమ రంగంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రైజింగ్ విజన్ -2047 డాక్యుమెంటు ను రూపొందిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందిస్తున్న ఈ విజన్ 2047 డాక్యుమెంట్ తయారీలో ప్రతి ఒక్క పౌరుడు భాగస్వామ్యం పొందేలా సిటిజన్ సర్వే చేపట్టారు. అక్టోబర్ 10 వ తేదీన ప్రారంభమైన ఈ సర్వేలో రాష్ట్ర ప్రజలు, ఎన్.ఆర్.ఐ లు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. కాగా, ఈ తెలంగాణ రైజింగ్ విజన్ -2047 సర్వే లో రాష్ట్రంలోని

TELANGANA RISING 2047

Take Citizen Survey Now

ప్రతీ ఉద్యోగి పాల్గొని తమ విలువైన సలహాలు, సూచనలు అందించాల్సిందిగా కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశిస్తూ నేడు సర్క్యులర్ జారీ చేసింది. ఈనెల 25 వ తేదీ వరకు జరిగే విజన్-2047 సర్వేలో అందరు ఉద్యోగులు పాల్గొనడం తోపాటు ఈ సర్వే లింక్ ను, QR కోడ్ ను తమ తమ కార్యాలయాల్లో ప్రదర్శించడంతో పాటు విస్తృత ప్రచారం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జారీ చేసిన ఆ సర్క్యులర్ లో ఆదేశించారు. ఈ సర్వేలో పాల్గొనేందుకుగాను http //www.telangana.gov.in/telanga-narising/ అనే లింక్ ద్వారా పాల్గొనాలని ఒక ప్రకటనలో తెలియచేసారు.

# ధాన్యం సేకరణలో అక్రమాలకు తవ్వివకుండా, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సజావుగా కొనుగోళ్ళు చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి**




**రంగారెడ్డి జిల్లా అక్టోబరు14( వెలుతురు):**
ధాన్యం సేకరణలో అక్రమాలకు తవ్వివకుండా, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సజావుగా కొనుగోళ్ళు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో వానాకాలం పంట ధాన్యం కొనుగోళ్ళకు సంబంధించి నుండి కొనుగోలు కేంద్రాల అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, మిల్లర్స్, సివిల్ సప్లయ్ అధికారులతో అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి అవగాహన సదస్సు నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత వానాకాలం సీజన్ లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే విషయంలో అక్రమాలకు తావిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఏ దశలోనూ రైతులకు ఇబ్బందులు ఏర్పడకుండా సాఫీగా ధాన్యం సేకరణ ప్రక్రియ కొనసాగేలా సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్లాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లాలో 34 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, దాదాపు 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని, జిల్లాలో 6 లక్షల గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పంట విక్రయం విషయంలో రైతులు ఇబ్బందులకు గురికాకుండా, పారదర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. అధికారులు, ధాన్యం సేకరణ ప్రక్రియలో బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. అన్ని శాఖలతో పరస్పర సమన్వయం పెంపొందించుకుని వరి ధాన్యం కొనుగోళ్ళు సజావుగా జరిగేలా కృషి చేయాలని ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి తప్పనిసరిగా అనువైన ప్రదేశాన్ని ఎంపిక చేస్తూ, ఆ కేంద్రంలోనే ధాన్యం కోనుగోలు ప్రక్రియ జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి కేంద్రంలోనూ తాగునీరు, తగిన నీడ వంటి కనీస వసతులు అందుబాటులో ఉండాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయిలో మద్దతు ధర అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలకు లోబడి బాగా ఆరబెట్టి, శుభ్రపర్చిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా క్షేత్ర స్థాయిలో రైతులను చైతన్యపరచాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. పచ్చి ధాన్యం కోయకుండా రైతులను, హార్వేస్టర్ల యజమానులకు అవగాహన కల్పించాలన్నారు. ధాన్యం రవాణాకు సరిపడా సంఖ్యలో వాహనాలను సమకూర్చుకోవాలని, ధాన్యం ఎగుమతులు, దిగుమతులు వెంట వెంట జరిగేలా అవసరమైన సంఖ్యలో హమాలీలు ఏర్పాటు చేసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ చేసేందుకు తగిన ప్రదేశాలను గుర్తించాలని సూచించారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచాలని, బాగా ఆరబెట్టిన, శు భ్రపర్చిన ధాన్యం మిల్లులకు పంపాలని అన్నారు. తూకం యంత్రాలు, గ్రెయిన్ క్యాలిపర్స్, తేమ కొలిచే యంత్రాలు వంటివి సరిపడా అందుబాటులో ఉండాలన్నారు. క్రాప్ బుకింగ్, ధాన్యం సేకరణ వివరాలను వెంట వెంటనే నమోదు చేస్తూ, రిజిస్టర్లను జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. ట్రక్ షీట్లలో అవకతవకలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణకు అవసరమైన గన్నీ బ్యాగులను అన్ని కేంద్రాలకు సమకూరుస్తున్నామని, అయితే గన్నీ బస్తాల పంపిణీ ఇష్టారీతిన కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలకు లోబడి ధాన్యం తరలించిన రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లకు జిల్లా యంత్రాంగం తరపున అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని, ఏ చిన్న ఇబ్బందికి సైతం తావులేకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. ఈ సదస్సులో డీఎస్ఓ వనజాత, సివిల్ సప్లైస్ డీ.ఎం హరీష్, డీసీఓ సుధాకర్, జిల్లా వ్యవసాయ అధికారి ఉష, వ్యవసాయ శాఖ అధికారులు, మిల్లర్స్, కొనుగోలు కేంద్రాల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

**- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

**రంగారెడ్డి జిల్లా అక్టోబరు14( వెలుతురు):**
బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రాష్ట్ర సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగల సంక్షేమ శాఖల అధికారులతో బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో చదివే షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగల విద్యార్థుల సంక్షేమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలల పథకం క్రింద ఎంపిక చేసిన పాఠశాలలో చదివే షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్ తెగలకు చెందిన విద్యార్థుల సంక్షేమంపై ఆయా జిల్లాల కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, విద్యార్థులకు అందిస్తున్న బోధన,




ఆరోగ్యం, మెనూ ప్రకారం భోజనం, ఇతర మౌలిక వసతుల అమలుపై పాఠశాలలను సందర్శించి పరిశీలించాలని తెలిపారు. ఎంపికైన ప్రతి విద్యార్థి పాఠశాలలో ఉండాలని, సమస్యల పరిష్కారంపై ఆయా పాఠశాలల యాజమాన్యాలతో చర్చించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఎలాంటి ఆటంకం లేకుండా విద్యాబోధన కొనసాగించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల సంక్షేమంపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విద్యా బోధన, విద్యార్థుల ఆరోగ్యంపై నిరంతరం పర్యవేక్షించాలని, ఆయా పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు



రామరావు, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నవీన్ కుమార్, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి రామేశ్వరి దేవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గేమ్ ఛేంజర్ గా విజయ్...

**చెన్నై, అక్టోబరు14( వెలుతురు):**
తమిళనాడులో త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఈసారి తమిళ సుప్రసిద్ధ నటుడు తమిళనాడు రాజకీయాలను శాసించే పరిస్థితి కనిపిస్తోంది. ఆయన ఏర్పాటు చేసిన టీవీకే కు అక్కడి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. మధురై నుంచి మొదలు పెడితే చెన్నై వరకు ఆయన నిర్వహించిన సభలకు భారీగా జనం వచ్చారు. దీంతో అక్కడ అధికార పార్టీలో ప్రకంపనలు మొదలయ్యాయి. దీనికి తోడు వారంతా కూడా విజయ్ పార్టీ మీద విమర్శలు చేయడం మొదలుపెట్టారు. ఇది ఇలా ఉండగానే కరూర్ ఘటన జరిగింది. దీంతో విజయ్ మీద అధికార పార్టీ విమర్శలు చేయడం మొదలుపెట్టింది. రాజకీయంగా తొక్కే ప్రయత్నాన్ని విజయవంతంగా చేసింది.ఎప్పటికైనా నిజమే గెలుస్తుంది అనే సిద్ధాంతాన్ని నమ్మిన విజయ్.. తనమీద జరుగుతున్న కుట్రలకు వ్యతిరేకంగా పోరాడాలని నిర్ణయించుకున్నారు. కరూర్ ఘటనలో తన ప్రమేయం లేకపోయినప్పటికీ ఇబ్బంది పెడుతున్నారని.. పార్టీని అనవసరంగా విమర్శిస్తున్నారని అతడేకంగా సుప్రీంకోర్టు మెట్లు ఎక్కారు. దీంతో సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది.. కరూర్ ఘటనపై తమిళనాడు ప్రభుత్వంపై ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని తప్పు పట్టింది. ఇదంతా కూడా రాజకీయ కక్షతో చేస్తున్నారని ప్రశ్నించింది. కరూర్ ఘటనపై నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని కేంద్ర దర్యాప్తు బృందాన్ని



ఆదేశించింది. అంతేకాదు ఈ వ్యవహారం మొత్తాన్ని కూడా సిబిఐ మాత్రమే చేయాలని సోమవారం ఆదేశాలు జారీ చేసింది. దీంతో టీవీకే పార్టీ అధినేత విజయ్ కి కాస్త ఉపశమనం లభించింది.గత నెల 27న కరూర్ ప్రాంతంలో తమిళ వెట్రి కట్చి అధినేత విజయ్ కరూర్ ప్రాంతంలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ పెట్టారు. ఈ మీటింగ్ కు భారీగా జనం వచ్చారు. ఆ సమయంలో తొక్కిసలాట జరిగింది. ఆ ప్రమాదంలో 41 మంది చనిపోయారు. ఇంతమంది చనిపోయిన నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించింది. తమిళనాడు అధికారులు దర్యాప్తు చేయడం పట్ల విజయ్, ఇతర నేతలు అభ్యంతర వ్యక్తం చేశారు. ఏకంగా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టులో జస్టిస్ మహేశ్వరి, జస్టిస్ ఆంజరియా తో కూడిన ధర్మసనం తమిళనాడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తీర్పు చెప్పింది. విజయ్ కోరినట్టుగానే సిబిఐతో ఈ కేసును విచారించాలని ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటివరకు ఈ కేసులో తమిళనాడు రాష్ట్ర ప్రత్యేక దర్యాప్తు బృందం సేకరించిన ఆధారాలను సిబిఐ కి అప్పగించాలని పేర్కొంది.. ఈ ఘటనలో నిజాలను వెలికి తీసి.. ప్రజల ముందు ఉంచాలని.. సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.సుప్రీంకోర్టు దాకా ఈ కేసును తీసుకువెళ్లడంలో టీ వీ కే కార్యదర్శి బుస్సి ఆనంద్ కీలక పాత్ర పోషించారు. ఆయన విజయ్ కి నమ్మినబంటు లాగా ఉన్నారు. పార్టీ కార్యకలాపాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విజయవంతమవుతున్నారు. ఆయన సీనియర్ రాజకీయ నాయకుడు కావడంతో.. రాజకీయ అనుభవాన్ని ఉపయోగించుకుంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఇంతటి కష్టకాలంలో విజయ్ అంతటి ధైర్యంతో ఉన్నారంటే దానికి ప్రధాన కారణం ఆనంద్ అనడంలో ఎటువంటి సందేహం లేదు. సుప్రీంకోర్టు టీవీ కేకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన నేపథ్యంలో ఆనంద్ హర్షం వ్యక్తం చేశారు. త్వరలోనే నిజం బయటపడుతుందని.. డీఎంకే పార్టీ చేసిన దారుణం వెలుగులోకి వస్తుందని ఆనంద్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# మార్పులతో బీహార్ ఎలక్షన్స్




**పాట్నా, అక్టోబరు14( వెలుతురు):**
బీహార్ అసెంబ్లీకి నవంబర్‌లో ఎన్నికలు జరుగనున్నాయి. రెండు విడతల్లో ఎన్నికలు నిర్వహించేలా ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. ఈ ఎన్నికల్లో గతంలో ఎన్నడూ అమలు చేయని మూడు కీలక చర్యలను ఎన్నికల సంఘం ప్రవేశపెట్టింది. అధికార, విపక్ష పార్టీలకు అభ్యంతరం చెప్పే వీలు లేకుండా, ఈ మార్పులు ఓట్ల క్రమబద్ధమైన లెక్కింపు, ఫేక్ ఓటింగ్ నిరోధానికి దోహదం చేయనున్నాయి. ఈసీ చేపట్టిన మూడు మూడు మార్పుల్లో మొదటిది ఇది. ప్రతీ పోలింగ్ బూత్‌లో ఓటింగ్ ప్రారంభం నుంచి అంటే ఈవీఎంల స్టిక్కర్లు తొలగించి పోలింగ్ తర్వాత మళ్లీ ఈవీఎంలకు సీల్ వేసే వరకూ వెబ్‌కాస్టింగ్ జరుగుతుంది. నేరుగా ఈ ప్రసారం మానిటరింగ్ బృందాలకు చేరుతుంది. పోలింగ్ అనంతరం కూడా మానిటరింగ్‌పై సమగ్రంగా సంతకాలతో ధృవీకరణ ఉంటుంది. దీంతో రిగ్గింగ్, ఓట్ల దొంగతనం వంటి తప్పిదాలు తక్షణమే గుర్తించడం, నిరోధించడం సాధ్యం. ఇక రెండో కీలక మార్పు ఇదీ.. ఇప్పటి వరకు ఈవీఎం ఓట్లు సరిచూసిన తర్వాత పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు జరిగేది. ఇకపై ముందుగా పోస్టల్ ఓట్ల లెక్కింపు పూర్తయి చివర్లో ఈవీఎం ఓట్ల చివరి రౌండ్ కౌంటింగ్ జరుగుతుంది. పోస్టల్ ఓట్లలో అవకతవకలకు అవకాశమే లేకుండా, ఫలితాలపై ప్రభావం జరగకుండా ఉంటుంది. మూడోది అత్యంత కీలకమైనది ఇది. బుర్కా ధరించి వచ్చే మహిళా ఓటర్ల గుర్తింపుపై ప్రతిసారి వివాదం జరుగుతోంది. మిగతా సందర్భాల్లో బుర్కా తొలగించేందుకు అభ్యంతరం చెప్పని ముస్లిం మహిళలు.. పోలింగ్ కేంద్రాల్లో మాత్రం అభ్యంతరం చెబుతున్నారు. దీంతో ఈసారి అలాంట సమస్య ఉండకుండా ముస్లిం మహిళా ఓటర్ల బుర్కా తొలగించి ఓటర్ ఐడీ లేదా ఇతర గుర్తింపు కార్డుతో ముఖాన్ని పోల్చేందుకు అంగన్‌వాడీ మహిళలను నియమించారు. గుర్తింపు కార్డుతో ప్రత్యక్ష ముఖచిత్రం సరిపోలిన తర్వాతే ఓటు వేయాలని కొత్త విధానం. దీంతో ఫేక్ ఓటింగ్, ఐడెంటిటీ మోసాలను అరికట్టే అవకాశం ఉంది. ఇది బిహార్‌లో విజయవంతమైతే దేశవ్యాప్తంగా అమలు చేయవచ్చు. ఓటరు గుర్తింపు జాబితాలో అభ్యర్థుల ఫొటోలు బ్లాక్-అండ్-వైట్ స్థానంలో కలర్ రూపంలో ఉండనున్నాయి. దీనివల్ల గుర్తుపట్టడం సులభం. ఈ విధానాలు విజయవంతమైతే, బీహార్‌లోనే కాకుండా దేశవ్యాప్తంగా ఓటర్ల నిజమైన హక్కులను రక్షించే కొత్త ఎన్నికల ప్రమాణంగా నిలుస్తాయి. ముఖ్యంగా నిరంతర వెబ్‌కాస్టింగ్, పోస్టల్ ఓట్ల క్రమబద్ధత, బుర్కా ధ్రువీకరణ ఇవి ఓటు ప్రక్రియలో పరివర్తనాత్మక మార్పులు.

# బీహార్ ఎన్డీయే లెక్క తేలింది

**పాట్నా, అక్టోబరు14( వెలుతురు):**




బీహార్‌లో సీట్ల పొత్తు చర్చలు కొలిక్కి వస్తున్నాయి. ఎన్డీఏ కూటమిలో సీట్ల సర్దుబాటుపై ఢిల్లీలో బీజేపీ నేతల కీలక సమావేశం జరిగింది. బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా నివాసంలో జరిగిన భేటీ అమిత్‌షాతో పాటు పలువురు కీలక నేతలు హాజరయ్యారు. అక్టోబర్ 13వ తేదీన బీజేపీ అభ్యర్థుల జాబితా విడదలయ్యే అవకాశం ఉంది. ఎల్‌జేపీ అధ్యక్షుడు చిరాగ్ పాశ్వాన్‌తో బీజేపీ నేతల మంతనాలు జరిపారు. సీట్ల సర్దుబాటు కోలిక్కి రావడంతో సంతోషంగా ట్వీట్ చేశారు. త్వరలో జరగనున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు, ఎన్డీఏ సభ్యులందరూ పరస్పర అంగీకారంతో సీట్ల పంపిణీని సుహృద్భావ వాతావరణంలో పూర్తి చేశారని, బీజేపీ బీహార్ ఇన్‌చార్జ్ వినోద్ తవ్డే అన్నారు. ఈ నిర్ణయాన్ని అన్ని ఎన్డీఏ పార్టీల నాయకులు, కార్యకర్తలులు ఆనందంగా స్వాగతించారని వినోద్ తవ్డే అన్నారు. బీహార్‌లో మరో ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అన్ని మిత్రదేశాలు సిద్ధంగా ఉన్నాయని, దృఢ సంకల్పంతో ఉన్నాయని ఆయన తెలిపారు. అన్ని ఎన్డీఏ పార్టీల నాయకులు, కార్యకర్తలు దీనిని ఆనందంగా స్వాగతించారని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. బీజేపీ - 101 సీట్లు, జేడీయూ - 101 సీట్లు, ఎల్‌జేపీ (రామ్ విలాస్) - 29 సీట్లు, ఆర్ఎల్ఎమ్వో - 06 సీట్లు, హామ్ - 06 సీట్లు, ఎన్డీఏ లో సీట్ల పంపకాల ఏర్పాటు గురించి కేంద్ర మంత్రి, హామ్ వ్యవస్థాపకుడు జితన్ రామ్ మాంఝీ మాట్లాడుతూ, "ఎటువంటి ఆగ్రహం లేదా ఫిర్యాదు లేదు. మేమందరం సంతృప్తి చెందాము. మాకు ఆరు సీట్లు వచ్చాయి. కాబట్టి ఇది హైకమాండ్ నిర్ణయం. మేము దానిని అంగీకరిస్తున్నాము" అని అన్నారు. బీహార్‌లో మెత్తం 243 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. రెండు దశల్లో ఎన్నికలు జరుగుతాయి. మొదటి దశ పోలింగ్ నవంబర్ 6న జరుగుతుంది. 121 స్థానాలకు. రెండవ దశ పోలింగ్ నవంబర్ 11న జరుగుతుంది. 122 స్థానాలకు. ఫలితాలు నవంబర్ 14న ప్రకటిస్తారు. ఈ ఎన్నికల్లో 74.2 మిలియన్ల ఓటర్లు ఉన్నారు. వీరిలో 39.2 మిలియన్లు పురుషులు, 34.9 మిలియన్లు మహిళలు. రెండు దశల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు ఎన్డీఏ కూటమిలో ఐదు పార్టీలు కలిసి పోటీ చేస్తున్నాయి. బీహార్‌లో థర్డ్‌ఫ్రంట్ నుంచి మజ్లిస్ పార్టీ అభ్యర్థులను బరిలోకి దింపుతోంది. 16 జిల్లాల్లో 32 మంది అభ్యర్థుల తొలి జాబితాను మజ్లిస్ పార్టీ విడుదల చేసింది. 100 సీట్లలో పోటీ చేస్తామని ఆ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ప్రకటించారు. మరోవైపు అక్టోబర్ 15వ తేదీ నుంచి బీహార్ ఎన్నికల ప్రచార రంగంలోకి దిగనున్నారు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ. ఈ నెల 15న బీజేపీ కార్యకర్తలతో మోదీ మాట్లాడుతారు. మేరా బూత్ సబ్‌సే మజ్‌బూత్ ప్రచారంలో పాల్గొనాలని.. తమ సూచనలు నమో యాప్‌లో పంచుకోవాలని కార్యకర్తలకు సూచించారు. కార్యకర్తల సూచనలపై ప్రధాని మోదీ సమావేశంలో చర్చిస్తారు.

# జాతీయ రహదారిపై వ్యతిరేక దిశలో ప్రయాణం అత్యంత ప్రమాదకరం.

**ఆలమూరు. (కొత్తపేట) అక్టోబరు14( వెలుతురు):**
జాతీయ రహదారిపై వ్యతిరేక దిశలో ప్రయాణం అత్యంత ప్రమాదకరమైందని, జాతీయ రహదారుల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆలమూరు ఎస్సై జి నరేష్ పేర్కొన్నారు. ఇటీవల కాలంలో అధికంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల ప్రాంతాలను (బ్లాక్ స్పాట్) గుర్తించి ఆ ప్రాంతాల్లో ఆదివారం రాత్రి వాహన తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా మూలస్థాన అగ్రహారం, చొప్పెల్ల, చెముడులంక, మడికి సెంటర్ వద్ద జాతీయ రహదారిపై ముమ్మర తనిఖీలు నిర్వహించి ఇటువంటి ప్రయాణ వలన జరిగే ప్రమాదాలపై వాహనదారులకు అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించకుండా, మద్యం సేవించి వాహనాలు నడపడం వలన జరిగే దుష్ఫలితాలు పై వాహనదారులు వివరించారు. అనంతరం మద్యం సేవించి (డ్రంక్ అండ్ డ్రైవ్), వ్యతిరేక దిశలో వస్తున్న పలువురు వాహనదారులపై కేసులను నమోదు చేసి అపరాధ రుసుం విధించారు. ఈ దాడుల్లో ఆలమూరు పోలీస్ స్టేషన్ సిబ్బందితోపాటు హైవే పెట్రోలింగ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 15 నెలల్లో ఏడు ప్లాంట్లు.. కంపెనీలను ఆకర్షిస్తున్న జిల్లా..

**కర్నూలు , అక్టోబరు14( వెలుతురు):**
ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల కారణంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకు వస్తున్నాయి. ముఖ్యంగా ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. ఈ క్రమంలోనే గత 15 నెలల కాలంలో ఏపీలో 12 వేలకోట్లకు పైగా పెట్టుబడులతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు పలు సంస్థ ముందుకు వచ్చాయి. తాజాగా కర్నూలు జిల్లాలో రిలయన్స్ సంస్థ రూ.1700 కోట్లతో ప్లాంట్ ఏర్పాటు చేసే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కర్నూలు జిల్లాలోనే ఏడు మెగా ఫుడ్ ప్రాసెసింగ్ ప్లాంట్లు ఏర్పాటు కానుండటం విశేషం. ఏపీలోని యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం.. ఆ దిశగా చర్యలు తీసుకుంటోంది. ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న పారిశ్రామిక విధానాల కారణంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకు వస్తున్నాయి. ఈ క్రమంలోనే ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ రంగం గత 15 నెలల కాలంలో భారీగా పెట్టుబడులను ఆకర్షించింది. ఏపీలో ఎన్డీఏ కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలోకి రూ.12 వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చినట్లు లెక్కలు చెప్తున్నాయి. ఏపీలో 12 వేల కోట్లకు పైగా పెట్టుబడులతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు పలు సంస్థలు ముందుకు వచ్చాయి. ఇందులో ప్రధానంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ కర్నూలు జిల్లాలో రూ.1700 కోట్లతో యూనిట్ ఏర్పాటు చేయనుంది. మరోవైపు ఏపీలో టీడీపీ



కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కర్నూలు జిల్లాలో ఎక్కువగా ఫుడ్ ప్రాసెసింగ్ ప్లాంట్లు ఏర్పాటవుతున్నాయి. ఈ 15 నెలల కాలంలో ఏడు మెగా ఫుడ్ ప్రాసెసింగ్ ప్లాంట్లు కర్నూలులోనే ఏర్పాటు చేసేందుకు చర్యలు ప్రారంభం కావటం విశేషం. ఇటు హైదరాబాద్, అటు బెంగళూరుకు సమాన దూరంలో ఉండటం కర్నూలు జిల్లాకు కలిసి వస్తోంది. కర్నూలు నుంచి హైదరాబాద్ రోడ్డు మార్గంలో రావాలంటే మూడు గంటలు సమయం పడుతుంది. అలాగే కర్నూలు నుంచి బెంగళూరుకు రోడ్డు మార్గంలో వెళ్లాలంటే ఐదు గంటలు పడుతుంది. ఈ నేపథ్యంలో కర్నూలు జిల్లావైపు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసే సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. రోడ్డు మార్గం ద్వారా ఉత్పత్తుల రవాణా సులభంగా, వేగంగా జరపవచ్చనే ఆలోచనతో కర్నూలు వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలిసింది. కర్నూలు జిల్లాలోని ఓర్వకల్‌లో సాఫ్ట్ డ్రింక్స్, పండ్ల రసాల ప్లాంట్ ఏర్పాటు చేయాలనే రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రతిపాదనను ఏపీ కేబినెట్ ఇటీవల ఆమోదించింది. ఈ ప్లాంట్‌ను దాదాపు రూ.1,700 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయనున్నారు. దీని ద్వారా దాదాపు 1,200 మందికి ఉపాధి దొరుకుతుందని అంచనా. పశువుల దాణా, గోతాముల తయారీలో ప్రముఖ సంస్థ ఒకటి గుంటూరు, నెల్లూరు, చిత్తూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో 11 యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. ఈ కంపెనీ దాదాపు రూ. 450 కోట్లతో ఈ ప్లాంట్లు ఏర్పాటు చేయనుంది. కుప్పం నియోజకవర్గంలో రూ.250 కోట్లతో మహిళా స్వయం సహాయక బృందం పాడి, పశువుల దాణా ప్లాంటును ఏర్పాటు చేస్తోంది. అలాగే కుప్పం నియోజకవర్గంలోని శాంతిపురంలో రూ.430 కోట్లతో మదర్ డెయిరీ పండ్ల ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తోంది. అలాగే ఏస్ ఇంటర్నేషనల్ రూ.750 కోట్లతో కుప్పం నియోజకవర్గంలో భారీ డెయిరీని ఏర్పాటు చేస్తోంది. మరోవైపు ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఏపీకి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని ఏపీ పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ వెల్లడించారు. పామాయిల్ తయారీలో ప్రముఖ సంస్థ ఒకటి రూ.250 కోట్లతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రిఫైనరీ ఏర్పాటు చేయనుందని వెల్లడించారు. ఏబీఎస్ ప్రోటీన్స్ అనే సంస్థ రూ.400 కోట్లతో ఏపీలో చికెన్ వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు చేసిందని వెల్లడించారు. ఎంఎస్ఎంఈ యూనిట్ల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ సెక్టార్‌లోక వేయి కోట్లు పెట్టుబడులు రాబట్టినట్లు మరో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వివరించారు.

# గ్రామ పంచాయితీల్లో భారీగా మార్పులు

## - 4 గ్రేడ్లుగా పంచాయితీలు

**కాకినాడ, అక్టోబరు14( వెలుతురు):**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామ పంచాయతీల్లో క్లస్టర్ వ్యవస్థ రద్దుతో పాటు.. గ్రామ పరిపాలనా వ్యవస్థలో పలు నూతన సంస్కరణలకు ఏపీ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచన మేరకు రూపొందించిన ఈ సంస్కరణలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇకపై గ్రామ పంచాయతీలను స్వతంత్ర పరిపాలనా యూనిట్లుగా మార్చనున్నారు. దీని వల్ల పంచాయతీల్లో కొలువులు కూడా పెరగనున్నాయి. గ్రామ కార్యదర్శి హోదాను కూడా పెంచనున్నారు. ఆ వివరాలు..ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామ పంచాయతీలను బలోపేతం చేసేందుకు.. వాటికి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు సంపూర్ణ సంస్కరణలు అమలు చేసేందుకు సిద్ధమయ్యింది. పునర్వ్యవస్థీకరణతో గ్రామ పంచాయతీలను బలోపేతం చేయడానికి కూటమి ప్రభుత్వం ముందుకు వచ్చింది. దీనిలో భాగంగా గ్రామ పంచాయతీల్లో క్లస్టర్ వ్యవస్థను రద్దు చేసింది. దీంతో 7,244 క్లస్టర్ల స్థానంలో ఉన్న 13,351 గ్రామ పంచాయతీలు.. ఇక మీదట ఇకపై స్వతంత్ర పరిపాలనా యూనిట్లుగా వ్యవహరిస్తాయి. గ్రామ పంచాయతీలను నాలుగు గ్రేడ్లుగా పునర్ వ్యవస్థీకరించేందుకు కూటమి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. వీటితో పాటు అనేక సంస్కరణలు చేయగా.. ఏపీ కేబినెట్ వీటికి ఆమోదం తెలిపింది. నాలుగు గ్రేడ్లుగా గ్రామ పంచాయతీలను విభజించాలని భావించిన ప్రభుత్వం.. 10 వేలు జనాభా దాటిన పంచాయతీలను రూర్బన్



పంచాయతీలుగా గుర్తించింది. వీటిల్లో పట్టణ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించి.. వాటిని రూర్బన్ పంచాయతీలుగా రూపొందించనున్నారు. అలానే గ్రామ కార్యదర్శి హోదాను.. పంచాయతీ అభివృద్ధి అధికారి (పీడీఓ)గా మారుస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వీటితో పాటు పంచాయతీరాజ్‌లో ప్రత్యేకంగా ఐటీ విభాగం ఏర్పాటు చేసేందుకు కూటమి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. కొత్తగా తీసుకువచ్చిన సంస్కరణల ప్రకారం, గ్రామ పంచాయతీలను స్పెషల్, గ్రేడ్-1, గ్రేడ్-2, గ్రేడ్-3 అనే నాలుగు రకాలుగా వర్గీకరిస్తారు. పట్టణాలకు సమీపంలో.. మైదాన ప్రాంతాల్లో ఉండి.. కనీసం 10,000 జనాభా కలిగి ఉండి.. కోటి రూపాయల ఆదాయం ఉన్న పంచాయతీలను ఇక మీదట రూరల్ అర్బన్ పంచాయతీలుగా పరిగణిస్తారు. అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతాల్లో 5,000 జనాభా ఉన్న పంచాయతీలు కూడా ఈ కోవలోకి వస్తాయి. ఈ రూరల్ అర్బన్ పంచాయతీలు.. పురపాలికల మాదిరిగానే పాలనను కొనసాగిస్తాయి. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 359 పంచాయతీలు ఈ పరిధిలోకి వస్తాయి. గ్రేడ్ 1 కిందకు వచ్చే పంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న 359 మంది కార్యదర్శుల వేతనాల పెంపుతోపాటుగా వారికి డిప్యూటీ ఎంపీడీఓ హోదా కల్పించారు. వీరిని రూర్బన్ పంచాయతీల్లో నియమించనున్నారు. అలాగే, 359 మంది జూనియర్ అసిస్టెంట్లకు.. సీనియర్ అసిస్టెంట్లుగా ప్రమోషన్ ఇచ్చి రూర్బన్ గ్రేడ్ పంచాయతీల్లో నియమించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీనితో పాటు పంచాయతీ రాజ్ శాఖలో ప్రత్యేక ఐటీ విభాగం ఏర్పాటు చేయనున్నారు. ఈ కొత్త వ్యవస్థతో పంచాయతీల్లో ఉద్యోగాల సంఖ్య భారీగా పెరుగుతుందని భావిస్తున్నారు. గతంలో గ్రామ పంచాయతీల్లో కేవలం సర్పంచి, కార్యదర్శి, గుమస్తా, పారిశుద్ధ్య కార్మికులు మాత్రమే ఉండేవారు. ఇప్పుడు ప్రతి పంచాయతీలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, అటెండర్లు, స్వీపర్లు, క్లర్క్/బిల్ కలెక్టర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, వాచ్‌మెన్, స్కావెంజర్లు, ఎలక్ట్రీషియన్/ఫిట్టర్ వంటి ఉద్యోగాలు కూడా రానున్నాయి. అలానే కాంట్రాక్ట్ బేస్డ్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది వేతనాలను గ్రామ పంచాయతీ జనరల్ ఫండ్ నుంచే చెల్లించాలని నిర్ణయించారు. గ్రామ పంచాయతీలకు పూర్వవైభవం తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకున్న డిప్యూటీ సీఎం పవన్ సూచనల మేరకు రూపొందించిన ఈ సంస్కరణలకు ఏపీ మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

# బనకచర్ల డీపీఆర్ కోసం టెండర్లు

**మహబూబ్ నగర , అక్టోబరు14( వెలుతురు):**
పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టు విషయంలో ఏపీ, కేంద్రం ఒక్కటయ్యాయి. ప్రాజెక్టుపై తెలంగాణతో పాటు కర్నాటక, తాజాగా మహారాష్ట్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నా పట్టించుకోని ఏపీ సీఎం చంద్రబాబు.. తన మిత్ర పక్షమైన బీజేపీ అండతో బనకచర్లపై వేగం పెంచారు. ఈ క్రమంలో డిటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టు (డీపీఆర్) తయారీ కోసం ఏపీ ప్రభుత్వం టెండర్లను పిలిచింది. అదే రోజు నుంచి సంస్థలకు టెండర్ డాక్యుమెంట్ అందుబాటులో ఉంచింది. ఈ నెల 22న ఉదయం 11 గంటల వరకు టెండర్డాక్యుమెంట్లను సమర్పించేలా గడువు విధించింది. టెండర్డిపాజిట్రూ.7.75 లక్షలుగా పేర్కొన్న ఏపీ.. పని విలువను రూ.9.2 కోట్లుగా వెల్లడించింది. ఈ విషయమై 20 రోజుల క్రితమే తెలంగాణ సర్కార్‌కు కేంద్ర జలశక్తి శాఖ లేఖ రాసినట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ప్రాజెక్టుకు టెక్నో ఎకనామికల్ అప్రైజల్స్ఇవ్వబోతున్నామని ఆ లేఖలో పేర్కొన్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ప్రాజెక్టుకు సంబంధించి ప్రీ ఫీజిబిలిటీ రిపోర్టు (పీఎఫ్ఆర్)ను కొద్ది నెలల క్రితం కేంద్రానికి ఏపీ సమర్పించింది. దీంతో ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు ఇవ్వవద్దంటూ కేంద్ర మంత్రికి సీఎం రేవంత్ రెడ్డి లేఖ రాయగా, ఈ మేరకు కేంద్రం రిప్లై ఇచ్చినట్టు తెలిసింది. ఏపీ చేపట్టిన పోలవరం బనకచర్ల ప్రాజెక్టుపై మహారాష్ట్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ప్రాజెక్టును వరద జలాల ఆధారంగా కడుతున్నట్టు ఏపీ చెబుతున్నదని.. అయితే, ఆ వరద జలాలు ఎగువ రాష్ట్రాలు వాడుకోగా మిగిలిన జలాలనే మళ్లిస్తారా లేదా అన్నది క్లారిటీ లేదని పేర్కొంది. ఎగువ రాష్ట్రాలు ఇప్పటికే చేపట్టిన ప్రాజెక్టులకు దీని వల్ల నష్టం జరిగే అవకాశం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేసింది.



గోదావరి జలాలను కృష్ణా బేసిన్మీదుగా పెన్నా బేసిన్‌కు తరలిస్తున్నారు కాబట్టి.. బచావత్ట్రిబ్యునల్అవార్డు ప్రకారం ఆ తరలించే జలాల్లో తమకూ వాటా ఇవ్వాల్సిందేనని తేల్చి చెప్పింది. ఈ మేరకు పోలవరం బనకచర్ల ప్రాజెక్ట్పీఎఫ్ఆర్‌పై తాజాగా సెంట్రల్వాటర్కమిషన్(సీడబ్ల్యూసీ)కు మహారాష్ట్ర తన అభ్యంతరాలను తెలియజేసింది. పీఎఫ్ఆర్‌లో పేర్కొన్న అంశాలపై ఎగువ రాష్ట్రాలు క్రాస్ ఎగ్జామినేషన్చేసే అవకాశం ఇవ్వాలని కోరింది. 1978 బచావత్ ట్రిబ్యునల్ అవార్డు కూడా పోలవరం ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని కృష్ణా బేసిన్‌కు మళ్లిస్తున్న 80 టీఎంసీల జలాల్లో కృష్ణా బేసిన్‌లోని రాష్ట్రాలైన నాటి ఉమ్మడి ఏపీకి 45 టీఎంసీలు, కర్నాటకకు 21, మహారాష్ట్రకు 14 టీఎంసీల చొప్పున వాటాను కేటాయించిందని గుర్తు చేసింది. ప్రస్తుతం ఏపీ పోలవరం ద్వారా ఇప్పటికే 80 టీఎంసీలను మళ్లిస్తున్నదని, పోలవరం బనకచర్ల లింక్ ప్రాజెక్టు ద్వారా ఇప్పుడు మరో 243 టీఎంసీలను మొత్తంగా 323 టీఎంసీలను కృష్ణాకు మళ్లించనుందని పేర్కొంది. కాబట్టి బచావత్ ట్రిబ్యునల్ అవార్డు గతంలో నిర్దేశించిన నిష్పత్తి ప్రకారం ఆ మళ్లించే జలాల్లోనూ తమకు వాటా ఇవ్వాల్సిందేనని తేల్చి చెప్పింది. కేంద్రం పీబీ లింక్ ప్రాజెక్టుకు అనుమతిస్తే అవార్డు ప్రకారం తమ వాటా వినియోగించుకుంటామని ఆ లేఖలో స్పష్టం చేసింది. ఇందులో పొరుగు రాష్ట్రాలతో సంప్రదించాల్సిన పనికూడా లేదని స్పష్టం చేసింది. వరద జలాల ఆధారంగా ప్రాజెక్టులను నిర్మించినట్టయితే.. వాటి డీపీఆర్‌ల తయారీకి మార్గదర్శకాలు ఉంటే పంపించాలని, తాము కూడా వరద ఆధారిత ప్రాజెక్టుల డీపీఆర్‌లను పంపుతామని మహారాష్ట్ర తెలిపింది. తమ రాష్ట్రంలోనూ విదర్భ తదితర కరువు పీడిత ప్రాంతాలున్నాయని ఆ లేఖలో గుర్తుచేసింది. బనకచర్ల విషయంలో ఏపీ దూకుడుపై తెలంగాణ ప్రభుత్వం మొదటి నుంచీ ఆందోళన వ్యక్తం చేస్తున్నది. బనకచర్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు ఇవ్వవద్దని స్వయంగా సీఎం రేవంత్రెడ్డి, ఇరిగేషన్శాఖ మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి కేంద్రానికి లేఖలు రాయడంతో పాటు.. రెండు రాష్ట్రాల సీఎంలతో కేంద్రం ఏర్పాటు చేసిన మీటింగులోనూ పాల్గొన్నారు. ఆనాడు లోపల బనకచర్ల గురించి చర్చ జరగలేదని చెప్పినా.. ఏపీ ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడు బయట మీడియాతో బనకచర్లను కట్టితీరుతామని చెప్పారు. ఇప్పుడు ఆ వ్యవహారం డీపీఆర్తయారీకి టెండర్ల వరకు వచ్చింది. దీంతో ఈ వ్యవహారంపై ఈఎన్సీ జనరల్తాజాగా పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ (పీపీఏ)తో పాటు సెంట్రల్వాటర్ కమిషన్(సీడబ్ల్యూసీ)కు ఫిర్యాదు చేశారు. టెండర్ల ప్రక్రియను ఎట్టి పరిస్థితుల్లో ఆపాలని డిమాండ్చేశారు. ఏపీ అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండానే ప్రాజెక్టు చేపడ్తోందని, వరద జలాల కాన్సెప్టే లేనప్పుడు దాని ఆధారంగా ఎలా ప్రాజెక్టును చేపడతారని ప్రశ్నించారు. వెంటనే టెండర్ల ప్రక్రియను ఆపడంతో పాటు ముందుకు వెళ్లకుండా ఏపీని కట్టడి చేయాలని కోరారు.

# చాపరాయి వాగులో ఇద్దరు గల్లంతు

## ఆచూకీ కోసం పోలీసులు గాలింపు

**రంపచోడవరం అక్టోబరు14( వెలుతురు):**
పర్యాటక ప్రాంతాల్లో ఒకరోజు సరదాగా గడుపుదామని వచ్చిన పర్యాటకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. రంపచోడవరం మండలం రంప సమీపంలోని కొత్త పాకల వద్ద చాపరాయి వాగులో ఇద్దరు ఆదివారం సాయంత్రం గల్లంతైనట్లు సమాచారం అందింది. కాకినాడ నుండి ఆరుగురు పర్యాటక ప్రాంతాలు తిలకించేందుకు వచ్చి ప్రమాదానికి గురైనట్లు తెలిసింది. వచ్చిన ఆరుగురు వ్యక్తుల్లో ఇరువురు చాపరాయి వాగులో దిగి ప్రమాదానికి గురైనట్లు తెలిసింది. ఈ విషయాన్ని రంపచోడవరం పోలీసులు ధ్రువీకరించారు. గల్లంతైన వ్యక్తులు ఆచూకీ కోసం గాలిస్తున్నామని, చీకటి పడటం వల్ల సోమవారం ఉదయం తిరిగి గాలింపు చర్యలు చేపడతామని పోలీసులు పేర్కొన్నారు. పూర్తి వివరాలు అందాల్సి ఉంది



# సినిమాల్లో విఎఫ్ఎక్స్ కీలక భూమిక

ఈ మధ్య అనేక సినిమాలు ఆలస్యం కావడం..దానికి విఎఫ్ఎక్స్ కోసం ఆలస్యం అయ్యిందని దర్శకులు చెప్పడం చూస్తున్నాం. సినిమాల్లో ఇప్పుడు విఎఫ్ఎక్స్ కీలకంగా మారింది. సినిమాలలెవల్ పెంచేది అవే. టాలీవుడ్ సినిమాల లెవెల్ తారాస్థాయికి చేరడంలో వీటి పాత్ర ఎందో ఉందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. సినిమా మేకింగ్ లో కొత్త టెక్నాలజీస్ ముఖ్య పాత్ర వహిస్తున్నాయి. ముఖ్యంగా పాన్ ఇండియా మూవీలలో 'గ్రాఫిక్స్' ప్రేక్షకుల కోసం భారీ విజువల్ ఎక్స్పీరియన్స్ ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ మధ్య సినిమాలను గమనిస్తే.. భారీ చిత్రాలు చెప్పిన టైంలో ప్రేక్షకులు ముందుకు రావడం కష్టం అవుతుంది. భారీ విజువల్ ఎఫెక్ట్స్ తో రూపొందుతున్న పాన్-ఇండియా సినిమాల రీసెంట్ రిలీజ్‌లు గ్రాఫిక్స్ ఆలస్యాల కారణంగా వాయిదా పడడం సాధారణంగా మారింది.ప్రస్తుతం సినిమాలలో విజువల్ ఎఫెక్ట్స్ కీ రోల్ ప్లే చేస్తూ.. ఇండియన్ సినిమాను గ్లోబల్ రేంజ్‌కి తీసుకెళ్తున్నాయి. ముఖ్యంగా పీరియాడిక్, హిస్టారికల్ సినిమాల్లో గ్రాఫిక్స్ మరింత కీలకంగా మారుతోంది. మేకర్స్ ఈ క్రాఫ్ట్‌పై ఎక్కువ టైం కేటాయిస్తూ భారీగా ఖర్చులు పెట్టుతున్నారు. అయితే కొంతమంది మేకర్స్ ఈ పరిస్థితిని తక్కువ బడ్జెట్‌లో బెస్ట్ క్వాలిటీ అవుట్‌పుట్ ఇవ్వడం ద్వారా ప్రేక్షకులను ఆశ్చర్య పరుస్తున్నారు. 'మిరాయ్' వంటి సక్సెస్ స్టోరీస్ టాలీవుడ్‌కు కొత్త దిశను చూపించాయని అనవచ్చు. ఇదివరకు 'హనుమాన్' సినిమా కూడా అంతే. ఈ నేపథ్యంలో పాత గ్రాఫిక్స్ టీమ్స్ స్థానంలో కొత్త టీమ్స్ ఎంపిక చేయడం జరుగుతోంది. ఇలా రాబోయే సినిమాల్లో గ్రాఫిక్స్ విషయంలో కొత్త ట్రెండ్ ఏర్పడుతోంది. చివరికి ఈ ఫార్ములా అన్ని సినిమాలకు వర్క్ అవుతుందా అనే సందేహం మాత్రం కొనసాగుతూనే ఉంది.



# అన్ని ఉద్యోగాలు వేరు..నటన వేరు

## టూమచ్ వ్యాఖ్యలపై కాజోల్ క్లారిటీ

ఇటీవల సెలబ్రిటీ టాక్ షో 'టూ మచ్'లో బాలీవుడ్ నటి కాజోల్ చేసిన వ్యాఖ్యలు చర్చకు దారితీసిన విషయం తెలిసిందే. నటీనటులు ఒత్తిడికి గురవుతారని తెలుపుతూ కార్పొరేట్ ఉద్యోగస్థులతో పోల్చారు. ఈ అంశం తీవ్ర చర్చకు దారితీసింది. తాజాగా ఆమె తన వ్యాఖ్యలపై క్లారిటీ ఇచ్చారు. ప్రతి వృత్తిని తాను గౌరవిస్తానని తెలిపారు. అన్ని ఉద్యోగాలు వేరు, నటన వేరు. షూటింగ్ సమయంలో నటీనటులు ఎప్పుడూ అందుబాటులో ఉండాలి. మేం 'ది ట్రయిల్' రెండో సీజన్ కోసం ఒక ప్రాంతానికి వెళ్లాం. 40 రోజులు విరామం లేకుండా చిత్రీకరించాం. ఆ రోజుల్లో మేం ఎప్పుడూ అందుబాటులో ఉండాలి. అలాగే క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. సరిగ్గా తినాలి. ఎప్పుడూ ఒకే లుక్‌లో ఉండాలి. అలా ఉండడం చాలా ఒత్తిడిగా ఉంటుంది. ఇది మిగతా ఉద్యోగులకు ఉండదు. ఆ ఉద్దేశంతోనే నేను పోలిక చెప్పాను. ఆఫీసులలో ఉన్నట్లు నటీనటులకు బ్రేక్ టైం ఉండదు. 9 నుంచి 5 వరకూ ఉద్యోగం చేసేవారు మధ్యలో టీ బ్రేక్ తీసుకోవచ్చు. లేదంటే కొంత సమయం విశ్రాంతి తీసుకోవచ్చు. యాక్టర్స్ అలా చేయలేరు. షూటింగ్ లో విరామ సమయంలో కూడా అందరి కళ్లు నటీనటుల పైనే ఉంటాయి. నవ్వినా, కదులుతున్నా, కూర్చున్నా.. ఏం చేసినా ప్రతిక్షణం పరిశీలిస్తూనే ఉంటారు' అని కాజోల్ తెలిపారు.






# మిత్రమండలి కుటుంబ కథా చిత్రం

ఈసారి దీపావళి పండగ సంబరాల్ని తొందరగా థియేటర్లలోకి తీసుకొస్తున్నామని, అందరూ కుటుంబంతో కలిసి మా సినిమా చూస్తూ ఆనందంగా సమయాన్ని గడపొచ్చన్నారు ప్రియదర్శి. ఆయన కథానాయకుడిగా తెరకెక్కిన చిత్రం 'మిత్రమండలి'. నిహారిక.ఎన్.ఎమ్ కథానాయిక. రాగ్ మయూర్, విష్ణు ఓయ్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రధారులు. విజయేందర్ దర్శకత్వం వహించారు. కల్యాణ్ మంతెన, భాను ప్రతాప, విజయేందర్ రెడ్డి తీగల నిర్మాతలు. ఈ చిత్రం ఈ నెల 16న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా సోమవారం రాత్రి హైదరాబాద్‌లో విడుదలకు ముందస్తు వేడుకని నిర్వహించారు. కథానాయకుడు శ్రీవిష్ణు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రియదర్శి మాట్లాడుతూ ఈ సినిమా నచ్చకపోతే, తదుపరి వచ్చే నా సినిమా చూడకండి. నాకు నాని అన్న నేర్పించిన మాట ఇది. సినిమాని ఎలా ప్రేమించాలో నేర్పించిన అన్న ఆయన. సినిమాపై నాకున్న నిబద్ధతతో, ప్రేక్షకులపై నాకున్న ప్రేమతో చెబుతున్న మాట ఇది. వచ్చే నా సినిమా ఏదైనా సరే, ఇది నచ్చకపోతే మాత్రం చూడకండి. సినిమాని చూసుకున్నాక నాకు కలిగిన నమ్మకంతోనే ఈ మాట చెబుతున్నా అన్నారు.చిత్ర సమర్పకులు బన్నీ వాస్ మాట్లాడుతూ స్వచ్ఛమైన కుటుంబ వినోదం ఉన్న సినిమా ఇది. పిల్లలతో కలిసి సినిమా చూస్తూ హాయిగా ఆస్వాదించవచ్చు. దీపావళికి ముందు మేమే వస్తున్నాం. తొలి సిక్సర్ మాదే. ఆ తర్వాత వచ్చే సినిమాలూ సిక్స్‌లు కొట్టాలి. అందరూ ఎదగాలి, పరిశ్రమ బాగుండాలి. అంతేకానీ పక్క సినిమాని తొక్కుతూ, మనం మాత్రమే ఎదగాలని ఆశపడితే ఎవ్వరేం చేయలేం. ఇక్కడ సినిమా బాగుంటే చూస్తారు. బాగోలేకపోతే ఎవ్వరిదైనా సరే, పక్కనపెడతారు. గౌరవం ఇవ్వాల్సింది ప్రేక్షకులకు. మా సినిమాపై ఎవరెన్ని ట్రోలింగ్స్ చేసినా సరే, నేను పరుగెడుతూనే ఉంటా. పరుగెత్తడంలోనే నా విజయం ఉందని నాకు తెలుసు. ఎవ్వరైనా ఆరోగ్యకరంగా పోటీపడదాం' అన్నారు.

# 23న ఓటిటిలోకి ఓజి మూవీ

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన భారీ చిత్రం 'ఓజి సాహో ఫేమ్ సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో ప్రియాంక మోహన్ హీరోయిన్ గా నటించగా బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ విలాన్ గా నటించాడు. డివివి దానయ్య నిర్మించిన ఈ సినిమా భారీ అంచనాల మధ్య సెప్టెంబరు 25న వరల్డ్ వైడ్ గా రిలీజ్ అయింది. ఈ సినిమా భారీ వసూళ్లు రాబడుతూ ఇంకా థియేటర్స్ లో రన్ అవుతోంది. ఇప్పటి వరకు వరల్డ్ వైడ్ గా రూ. 310 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసింది. ఇంతటి సంచనాలు సృష్టించిన ఓజి ఇప్పుడు ఓటీటీ స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా డిజిటల్ రైట్స్ ను రిలిజ్ కు ముందే భారీ ధరకు కొనుగోలు చేసింది ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్ ఫ్లిక్స్. ఇప్పుడు తమ ఓటిటీలో స్ట్రీమింగ్ చేసేందుకు డేట్ ఫిక్స్ చేసింది. ఈ నెల 23నుండి నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కు రానుంది ఓజి. 28 రోజుల థియేటర్ రన్ తర్వాత ఓటీటీ స్ట్రీమింగ్ కు వస్తోంది. తెలుగు, తమిళ్, మలయాళం, కన్నడతో పాటు హిందిలోను డిజిటల్ రిలీజ్ కాబోతుంది. థియేటర్స్ లో సంచలనం సృష్టించిన ఈ సినిమా క్షిలో ఎలాంటి వ్యూస్ రాబడుతుందో చూడాలి.






# 20నుంచి ఓటిటిలోకి మళయాల మిరాజ్

మలయాళ సినిమా ఇండస్ట్రీలో థ్రిల్లర్ జానర్‌కు పెట్టింది పేరు జీతు జోసెఫ్. 'దృశ్యం' సిరీస్‌తో పాన్ ఇండియా లెవెల్‌లో గుర్తింపు సాధించిన ఈ దర్శకుడు ప్రస్తుతం 'దృశ్యం 3' షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. అయితే అతని దర్శకత్వంలో ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం 'మిరాజ్'. ఆసిఫ్ అలీ, అపర్ణ బాలమురళి లీడ్ రోల్స్‌లో నటించిన ఈ చిత్రం ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. తాజాగా ఈ చిత్రం ఓటీటీని లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక సోని లివ్‌లో ఈ చిత్రం అక్టోబర్ 20 నుంచి మలయాళంతో పాటు తమిళం, కన్నడ, హిందీ, తెలుగు భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. అభిరామి (అపర్ణ బాలమురళి) తన ప్రేమికుడు కిరణ్ (హకీమ్ షాజహాన్)ను పెళ్లి చేసుకోవాలని ప్లాన్ చేస్తుంది. అయితే అభిరామికి పోలీస్ స్టేషన్ నుంచి కబురు రాగా.. సడన్‌గా పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన అభిరామికి కిరణ్ రైలు ప్రమాదంలో మరణించాడనే షాకింగ్ న్యూస్ వస్తుంది. ఇంకా ఆ షాక్ నుంచి తేరుకోకముందే.. ఓ పోలీస్ ఆఫీసర్ (సంపత్ రాజ్), రౌడీ (శరవణన్), ప్రైవేట్ ఇన్వెస్టిగేటర్ (ఆసిఫ్ అలీ) వంటి వ్యక్తులు అభిరామిని ఓ మిస్టీరియస్ హార్డ్ డిస్క్ గురించి ప్రశ్నల వర్షం కురిపిస్తారు. అయితే ఆ హార్డ్ డిస్క్‌లో ఏముంది? కిరణ్ మరణం వెనుక రహస్యం ఏమిటి? అభిరామి ఈ డేంజర్ నుంచి ఎస్కేప్ అవుతుందా? అనేది ఈ సినిమా ఇతివృత్తం.

# చిరుతో జత కట్టేందుకు వస్తున్న వెంకీ

టాలీవుడ్‌లో తనదైన శైలిలో కామెడీ, ఎమోషన్ మేళవించి ప్రేక్షకులను మెప్పించిన సూపర్‌హిట్ దర్శకుడు అనిల్ రావిపూడి. మెగాస్టార్ చిరంజీవితో కలిసి 'మన శంకర వరప్రసాద్ గారు' అనే టైటిల్ తో ఒక కమర్షియల్ కామెడీ ఎంటర్‌టైనర్‌ను తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో రిలీజ్ చేసేందుకు రెడీ అవుతున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో సినిమా వస్తుందన్న వార్తతోనే ఫ్యాన్స్ ఉత్సాహంలో మునిగిపోయారు. వెంకటేష్‌తో 100 కోట్ల క్లబ్‌లో చేరిన అనిల్.. ఈసారి చిరుతో మరింత భారీ సక్సెస్ అందుకోవడం ఖాయమని మెగా అభిమానులు నమ్ముతున్నారు. ఇకపోతే ఫిలిం సర్కిల్స్‌లో ఈ సినిమా గురించి మరో సెన్సేషనల్ అప్డేట్ హల్‌చల్ చేస్తోంది. అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో హ్యాట్రిక్ హిట్లు ఇచ్చిన విక్టరీ వెంకటేష్, ఇప్పుడు చిరు సినిమాలోనూ కీలక పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం. ఈ వార్త చాలా రోజులుగా చర్చనీయాంశమవుతున్నా.. వెంకటేష్ షూటింగ్‌లో పాల్గొనకపోవడంతో కొంత అనుమానం నెలకొంది. అయితే ఇప్పుడు ఆ సందేహాలన్నిటికీ చెక్ పెడుతూ వెంకటేష్ అక్టోబర్ 21 నుంచి మెగాస్టార్‌తో కలిసి షూటింగ్‌లో జాయిన్ కానున్నారు. అనిల్ రావిపూడి మార్క్ ఫన్‌తో పాటు ఎమోషన్ కలబోసిన పాత్రలో వెంకటేష్ కనిపించబోతున్నారని మేకర్స్ చెబుతున్నారు. దీంతో చిరు, వెంకీ కాంబినేషన్ మళ్లీ తెరపై చూడబోతున్న అభిమానులు సూపర్ ఎక్సైటెడ్‌గా ఉన్నారు. మొత్తానికి, మన శంకర వరప్రసాద్ గారు చిత్రం టాలీవుడ్‌లో సంక్రాంతి బరిలో భారీ సంచలనాన్ని సృష్టించబోతుందనే నమ్మకం పెరుగుతోంది.



# ధమకు పోటీగా వస్తోన్న 'ఏక్ దీవానేకి దీవానియాత్'

మడాక్ హారర్ కామెడీ యూనివర్స్‌లో ఫిఫ్త్ ఇన్ స్టాల్ మెంట్ మూవీగా వస్తున్న ధమ అక్టోబర్ 21న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఆయుష్మాన్ ఖురానా, రష్మిక హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమాకు ముంజ్య ఫేం ఆదిత్య సర్పోత్థర్ దర్శకుడు. ఎ

కిందర్ ఫ్లాప్ తర్వాత నేషనల్ క్రష్ నుండి వస్తోన్న బాలీవుడ్ ఫిల్మ్ ఇదే. ఈ సినిమా కోసం భారీగా ఖర్చుపెట్టింది మడాక్ ఫిల్మ్స్. బాలీవుడ్ ప్రేక్షకులు ఈ ఏడాది హిస్టారికల్ డ్రామా తర్వాత కాస్తో కూస్తో ఆడియన్స్ కనెక్ట్ అయ్యారంటే అవి రొమాంటిక్ లవ్ స్టోరీలకే. సైయారాకు బ్లాక్ బస్టర్ హిట్టిచ్చిన బీ టౌన్ ఆడియన్స్. గతంలో ఫ్లాపైన రొమాంటిక్ స్టోరీ 'సనమ్ తేరీ కసమ్'ను ఈ ఏడాది రీ రిలీజ్ చేస్తే సూపర్ హిట్ చేశారు.

ఈ సినిమా ఇచ్చిన స్ఫూర్తితో హర్షవర్ధన్ రాణెళి మరో సారి రొమాంటిక్ డ్రామా 'ఏక్ దీవానేకి దీవానియాత్' తో ధమకు పోటీగా అక్టోబర్ 21నే దిగబోతున్నాడు. ధమతో హిట్ కొట్టాలని గట్టింగా కోరుకుంతుంది రష్మిక. అందుకోసం అందాలు కూడా ఆరబోసింది. మరి నార్త్ ఆడియన్స్ ఈ దీవాళికి ఎవరి ఖాతాలో హిట్టాస్తారే చూడాలి.

# శ్రీసన్ ఫార్మసీ కంపెనీ లైసెన్సు రద్దు

**- తగ్గ మందు మరణాలతో తమిళనాడు నిర్ణయం**



**చెన్నై,అక్టోబర్14( వెలుతురు):**
శ్రీసన్ ఫార్మసీ కంపెనీ లైసెన్సును తమిళనాడు డ్రగ్స్ కంట్రోల్ శాఖ రద్దు చేసింది. కోల్డ్‌రిఫ్ దగ్గు మందు తయారీ చేస్తున్న ఆ కంపెనీ లైసెన్సును రద్దు చేస్తున్నట్లు డ్రగ్స్ శాఖ వెల్లడించింది. కోల్డ్రిఫ్ దగ్గుమందులో ప్రాణాంతకమైన డైఇథలీన్ గ్లైకాల్ ఉన్నట్లు గుర్తించారు. ఇటీవల మధ్యప్రదేశ్‌లోని చింద్వారా జిల్లాలో 21 మంది చిన్నారుల మృతికి కారణమైన ఆ ప్రాణాంతక ఔషధం ఆ దగ్గుమందులో ఉన్నట్లు గుర్తించారు. తమిళనాడు సర్కారు 2011లో శ్రీసన్ ఫార్మసీ కంపెనీకి దగ్గుమందు తయారీకి లైసెన్సు జారీ చేసింది. 2016లో ఆ లైసెన్సుకు రెన్యూవల్ చేశారు. శ్రీసన్ కంపెనీ లైసెన్సు రద్దు చేసి, దాన్ని పూర్తిగా మూసివేసినట్లు ప్రభుత్వం ఓ ప్రకటనలో తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇతర డ్రగ్ తయారీ కంపెనీలపై తనిఖీలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. మరో వైపు శ్రీసన్ ఫార్మసిట్యుకల్స్‌తో పాటు కొందరు డ్రగ్ అధికారులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోదాలు చేపట్టింది. మధ్యప్రదేశ్ డ్రగ్స్ కంట్రోల్ శాఖ అక్టోబర్ ఒకటో తేదీన తమిళనాడు అధికారులకు ఆ దగ్గుమందుపై అలర్ట్ జారీ చేసింది. కోల్డ్రిఫ్‌తో పాటు అయిదు రకాల ఉత్పత్తులను చెన్నై ల్యాబ్‌లో పరిశీలించారు. దగ్గు సిరప్‌లో ప్రాణాంతకమైన డీఈజీ ఉన్నట్లు గుర్తించారు. అక్టోబర్ 9వ తేదీన మధ్యప్రదేశ్ పోలీసులు కంపెనీ ఓనర్ రంగనాథన్‌ను అరెస్టు చేశారు. 2023లో సరైన రీతిలో తనిఖీలు నిర్వహించని ఇద్దరు తమిళనాడు డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను కూడా సస్పెండ్ చేశారు.

# 30 శ్రీవారికి పుష్పయాగం

**- 29,30 తేదీల్లో ఆర్జిత సేవలు రద్దు**



**తిరుమల,అక్టోబర్14( వెలుతురు):**
శ్రీవారి ఆలయంలో అక్టోబర్ 30న గురువారం పుష్పయాగ మహోత్సవం శాస్త్రోక్తంగా జరుగనుంది. అక్టోబర్ 29న బుధవారం రాత్రి 8 నుండి 9 గంటల వరకు పుష్పయాగానికి అంకురార్పణ నిర్వహించనున్నారు. పుష్పయాగం రోజున ఆలయంలో రెండవ అర్చన, రెండవ గంట, నైవేద్యం అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామి ఉత్సవర్లను సంపంగి ప్రదక్షిణంలోని కల్యాణ మండపానికి వేంచేపు చేసి స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 1 నుంచి 5 గంటల వరకు వివిధ రకాల పుష్పాలు, పత్రాలతో వేడుకగా పుష్పయాగం నిర్వహిస్తారు. సాయంత్రం సహస్రదీపాలంకార సేవ తరువాత ఆలయ నాలుగు మాడ వీధుల్లో శ్రీమలయప్పస్వామివారు భక్తులకు దర్శనమిస్తారు. అక్టోబర్ 29న అంకురార్పణ కారణంగా సాయంత్రం సహస్రదీపాలంకార సేవను టీటీడీ రద్దు చేసింది. అక్టోబర్ 30 పుష్పయాగం రోజున తిరుప్పావడ సేవ, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవ సేవలు రద్దయ్యాయి. తోమాల, అర్చన సేవలు ఏకాంతంగా నిర్వహిస్తారు.

# కదులుతున్న బస్సులో మంటలు

**- ప్రయాణికుల్లో 15మంది సజీవ దహనం**

**జైసల్మేర్, అక్టోబర్14( వెలుతురు):**



రాజస్థాన్‌లోని జైసల్మేర్ లో మంగళవారంనాడు ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. థైయాట్ ప్రాంతంలోని మిలటరీ స్టేషన్ సమీపంలో కదులుతున్న ప్రైవేటు ట్రావెల్ బస్సులో మంటలు చెలరేగి 15 మంది సజీవదహనమయ్యారు. మరో 25 మంది గాయపడ్డారు. బస్సులోంచి దట్టమైన పొగలు రావడంతో డ్రైవరు వెంటనే బస్సులు నిలిపివేశారు. నేషనల్ హైవేపై బస్సు వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకోవడంతో కిలోమీటర్ల వరకూ వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో సమీపంలోని ఆర్మీ సిబ్బంది అక్కడకు చేరుకుని సహాయక కార్యక్రమాలు చేపట్టారు. అగ్నిమాపక శకటాలు రంగంలోకి దిగి చుట్టుపక్కలకు మంటలు విస్తరించకుండా వెంటనే అదుపులోనికి తెచ్చాయి. ఈ ప్రమాదంలో బస్సు పూర్తిగా కాలిపోయింది. అయితే అగ్నిప్రమాదానికి కారణం ఏమిటనేది వెంటనే తెలియలేదు.

# హర్యానాలో మరో పోలీస్ అధికారి ఆత్మహత్య

**- చనిపోయిన పూరన్ కారణమంటూ సూసైడ్ లేఖ**

**చండీఘడ్,అక్టోబర్14( వెలుతురు):**
హరియాణాలో ఇటీవల సీనియర్ ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ బలవన్మరణానికి పాల్పడటం తీవ్ర కలకలం సృష్టించిన సంగతి మరవక ముందే...తాజాగా మరో పోలీసు అధికారి తనను తాను తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడటం చర్చనీయాంశంగా మారింది. పూరన్‌ను లక్ష్యంగా చేసుకుని ఆ అధికారి తన సూసైడ్ నోట్‌లో ఆరోపణలు చేసినట్లు వార్తలు వచ్చాయి. ఏఎస్సై సందీప్‌కుమార్ రోహ్‌తక్ సైబర్ సెల్‌లో విధులు నిర్వహిస్తున్నారు. పూరన్ కుమార్‌పై ఉన్న ఓ అవినీతి కేసును ఆయన దర్యాప్తు చేస్తున్నారు. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ పూరన్ కుమార్‌పై తన సూసైడ్ నోట్‌లో ఆరోపణలు చేశారు. నిజాలు వెలుగులోకి రావడం కోసం తన జీవితాన్ని త్యాగం చేస్తున్నట్లు రాశారు. పూరన్ కుమార్ ఇటీవల చండీగఢ్‌లోని తన నివాసంలో రివాల్వర్‌తో కాల్చుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. కుల వివక్ష, వేధింపులు, అవమానాలతోనే బలవన్మరణానికి పాల్పడుతున్నట్లు ఆయన సూసైడ్ నోట్‌లో పేర్కొన్నారు. ఇందులో ఎనిమిది మంది అధికారుల పేర్లను చేర్చారు. ఈ కేసుకు సంబంధించి వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న డీజీపీ శత్రుజీత్ కపూర్‌ను రాష్ట్ర ప్రభుత్వం సెలవుపై పంపించింది. రోహ్‌తక్ ఎస్పీ నరేంద్ర బిజార్నియాను బదిలీ చేసింది. ఈ క్రమంలో తాజగా ఓ ఎఎస్సై ఆత్మహత్య చేసుకోవడం, అందుకు పూరన్ కారణమంటూ పేర్కొనడం కలకలం రేపుతోంది.

# పూరన్ ఆత్మహత్యపై సత్వర దర్యాప్తు

**- ఉన్నతస్థాయిలో కూడా దళితులకు స్వేచ్ఛ కరవు**

**- పూరన్ కుటుంబ సభ్యులకు రాహుల్ పరామర్శ**

**చండీఘడ్,అక్టోబర్14( వెలుతురు):**
హరియాణాలోని సీనియర్ ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఆత్మహత్యకు కారణమైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన పూరన్ కుమార్ కుటుంబాన్ని కలిశారు. ఈ సందర్భంగా పూరన్‌కు నివాళు లర్పించిన ఆయన.. బాధిత కుటుంబానికి సానుభూతి తెలిపారు. అనంతరం రాహుల్ విలేకరులతో మాట్లాడుతూ..ప్రభుత్వాధికారిపై ఇలాంటి వివక్ష చోటుచేసుకోవడం విషాదకరమన్నారు. ఈ కేసుకు సంబంధించి స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా విచారణ జరుపుతామని స్వయంగా హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ హామీ ఇచ్చారన్నారు. కానీ, రోజులు గడుస్తున్నా.. అది నెరవేరటం లేదని విమర్శించారు. తండ్రిని పోగొట్టుకున్న పూరన్‌కుమార్ ఇద్దరు పిల్లలు చాలా ఒత్తిడిలో ఉన్నారన్నారు. పూరన్ కుమార్ కెరీర్‌ను, ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే ఇతర అధికారులు సంవత్సరాలుగా వివక్ష కొనసాగిం చారని స్పష్టంగా తెలుస్తోందన్నారు. ఇది కేవలం ఒక దళిత కుటుంబానికి సంబంధించినది కాదని, దేశంలోని కోట్లాది మంది దళితులకు సంబంధించినదని రాహుల్



వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఐపీఎస్ అధికారిపై జరిగిన వివక్ష దళితులుగా ఎంత విజయం సాధించినా.. అణచివేత తప్పదనే తప్పుడు సందేశం వారికి వెళ్లేలా చేస్తుందన్నారు. పూరన్ కుమార్ ఆత్మహత్యకు కారకులైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రధాని మోదీ, సీఎంలను డిమాండ్ చేశారు. బాధిత కుటుంబంపై ఉన్న ఒత్తిడిని తొలగించాలన్నారు. ఇక, ఈ కేసుకు సంబంధించి వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న డీజీపీ శత్రుజీత్ కపూర్‌ను రాష్ట్ర ప్రభుత్వం సెలవుపై పంపించిన సంగతి తెలిసిందే. బ్యూరోక్రసీ, పోలీస్ వ్యవస్థలో కుల వివక్ష ఉందనే ఆరోపణలు మరోసారి తెరపైకి వచ్చాయి. ఆయన ఆత్మహత్యపై తక్షణం స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా దర్యాప్తు జరపాలని, ఇందుకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు. ఇది కేవలం ఐపీఎస్ అధికారి కుటుంబానికి సంబంధించినదని కాదని, కోట్లాది దళితుల ఆత్మ గౌరవానికి సంబంధించినదని అన్నారు. పూరన్ కుమార్ అక్టోబర్ 7న రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఎనిమిది పేజీల సూసైడ్ నోట్‌లో హర్యానా డీజీపీ శత్రుజీత్ కపూర్, రోహ్‌తక్ ఎస్పీ నరేంద్ర బిజర్నియాతో సహా పలువురు పేర్లు ఆయన ప్రస్తావించారు. కుల వివక్ష, మానసిక వేధింపులు, పబ్లిక్‌లో అవమానించడం వంటి చర్యలకు వీరు పాల్పడ్డారని ఆరోపించారు.

# హర్యానా కొత్త డీజీపీగా ఓం ప్రకాశ్ సింగ్

**- తాత్కలిక బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వం**

**చండీఘడ్,అక్టోబర్14( వెలుతురు):**
హర్యానా కొత్త డీజీపీగా ఓం ప్రకాశ్ సింగ్‌ను ఆ రాష్ట్ర ప్రభుత్వం తాత్కాలికంగా నియమించింది. ప్రస్తుతం హర్యానా పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీగా ఓం ప్రకాశ్ సింగ్ విధులు నిర్వహిస్తున్నారు. ఆయనకు రాష్ట్ర డీజీపీగా అదనపు బాధ్యతలను అప్పగించింది. ఈ మేరకు హర్యానా ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఉన్నతాధికారులు కుల వివక్ష, అవమానాలు, వేధింపులు తట్టుకో లేక హర్యానా కేడర్‌కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే. ఆయన.. తన సూసైడ్ నోట్‌లో హర్యానా డీజీపీ శత్రుజీత్ కపూర్, రోహ్‌తక్ ఎస్పీ బిజార్ణియా సహా 8 మంది సీనియర్ ఐపీఎస్ అధికారుల పేర్లు రాశారు. వారి వేధింపులే తన ఈ ఆత్మహత్యకు కారణమంటూ ఆయన రాసిన లేఖలో స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాల నుంచే కాకుండా.. పూరన్ కుమార్ కుటుంబం నుంచి తీవ్ర ఒత్తిడి పెరిగింది. దాంతో రోహ్‌తక్ ఎస్పీ బిజార్ణియాపై ప్రభుత్వం ఇప్పటికే బదిలీ వేటు వేసింది. అలాగే డీజీపీ శత్రుజీత్ కపూర్‌ను సెలవుపై ప్రభుత్వం పంపించింది. దీంతో కొత్త డీజీపీగా తాత్కాలిక నియామకం అనివార్యమైంది.రో



వైపు అక్టోబర్ 7వ తేదీన ఆత్మహత్య చేసుకున్న పూరన్ కుమార్ కుటుంబం.. తమకు న్యాయం చేయాలంటూ దేశ రాజధాని న్యూఢిల్లీలోని ప్రముఖ రాజకీయ పార్టీల అధినేతలతో వరుస భేటీ అవుతుంది. ఈ ఆత్మహత్య కేసును నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని.. అలాగే పూరన్ కుమార్ మరణించే ముందు పేర్కొన్న ఉన్నతాధికారులను కఠినంగా శిక్షించాలని ఆ కుటుంబం కోరుతుంది. పూరన్ కుమార్ భార్య అమ్నేతి కుమార్.. అదే రాష్ట్రంలో సీనియర్ ఐఏఎస్ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. పూరన్ కుమార్ ఆత్మహత్య చేసుకున్ సమయంలో.. హర్యానా ముఖ్యమంత్రి నయిబ్ సింగ్ సైనీ సారథ్యంలోని ఉన్నతాధికారి బృందం విదేశాల్లో పర్యటిస్తుంది.

# బాణసంచా విక్రయదారులు తస్మాత్ జాగ్రత్త..

**- నిబంధనలు ఉల్లంఘిస్తే షాప్ సీజ్, లైసెన్స్ రద్దే..**

**- కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.**



**విజయవాడ,అక్టోబర్14( వెలుతురు):**
బాణసంచా అమ్మకదారులు ప్రభుత్వ నిబంధనలను తప్పకపాటించాలని నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిల్వలు, అమ్మకాలు నిర్వహించే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు షాప్ సీజ్, లైసెన్స్ రద్దుకు వెనకాడబోమని జిల్లా కలెక్టర్ డా .జి.లక్ష్మీశ హెచ్చరించారు. దీపావళి పండుగ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మంగళవారం నగరంలోని భవానిపురం ఐరన్ యార్డ్‌లోగల బాణసంచా గోడౌన్‌లను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన దీపావళి పండుగ సందర్భంగా ప్రజలు పెద్దయెత్తున కోనుగోలు చేస్తారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని బాణసంచ విక్రయదారులు అక్రమ నిల్వలు చేయడంతో పాటు అనుమత్తులు లేకుండా విక్రయించే అవకాశం ఉంటుందన్నారు. అటువంటి వారిని గుర్తించేందుకు ప్రత్యేక నిఘా బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు. రెవెన్యూ, పోలీస్, మునిసిపల్, అగ్నిమాపక, పౌర సరఫరాలు, విద్యుత్ తదితర శాఖల అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి అక్రమ నిల్వలు అమ్మకాలు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. అమ్మకందారులు ప్రభుత్వం నుండి తప్పనిసరిగా లైసెన్స్ పొందాల్సి ఉంటుందని అధికారులు గుర్తించిన మైదానాలలో మాత్రమే బాణసంచా దుకాణాల ఏర్పాటుకు ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పట్టణ ప్రాంతాల్లో టౌన్ ప్లానింగ్ అధికారులు, గ్రామీణ ప్రాంతాలలో సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ నుంచి ముందుగానే అనుమతికి ధరఖాస్తు చేసుకోవాలన్నారు. గతం లో జింఖానా మైదానంలో బాణసంచా విక్రయాలు నిర్వహించిన సందర్భంలో భద్రతాపరమైన లోపాల వలన అగ్నిప్రమాదం సంభవించిన సంఘటనను దృష్టిలో పెట్టుకుని అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందుగానే పటిష్ట చర్యలు తీసుకోవాలని పోలీసు, రెవెన్యూ, అగ్ని మాపక శాఖ అధికారులను ఆదేశించారు.బాణసంచ విక్రయ కేంద్రాల వద్ద ఫైర్ ఇంజన్లను ఏర్పాటు చేయడంతో పాటు అగ్నినిరోదక పరికరాలను ఏర్పాటు చేయాలని అగ్ని మాపక అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. విద్యుత్ అధికారులు షార్ట్ సర్క్యూట్ వంటి సంఘటనలకు తావులేకుండా ముందుగానే తనిఖీలను నిర్వహించి అమ్మకందారులు తగు జాగ్రత్తలు తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. దుకాణానికి దుకాణానికి మధ్య 3 మీ. దూరం ఉండేవిధంగా చూడటంతో పాటు దుకాణాలు ఎదురెదురుగా ఉండకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రెసిడెన్షియల్ ఏరియాకు కనీసం 50 మీ. దూరంలో మాత్రమే దుకాణాలకు అనుమతివ్వాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామన్నారు. మైదానంలో 50కి మించి దుకాణాలకు అనుమతించబోమన్నారు. జన సంచారం లేని సమయంలో మాత్రమే బాణసంచా ఎగుమతులు దిగుమతులు జరపాలని అదే సమయంలో అని ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ విక్రయదారులకు సూచించారు.

## కాకినాడ సెజ్ నుంచి రైతులకు భూముల అప్పగింత

***2,180 ఎకరాలు తిరిగి రైతుల పేరిట రిజర్వేషన్***

***డిప్యూటీ సిఎం పవన్ చొరవతో సాకారం***

**అమరావతి,అక్టోబరు14( వెలుతురు):**
కాకినాడ సెజ్ నుంచి రైతులకు భూముల అప్పగింత కొలిక్కి వచ్చింది. 2,180 ఎకరాలు తిరిగి రైతుల పేరిట రిజర్వేషన్ చేసేందుకు ప్రభుత్వం అంగీకరించింది. డిప్యూటీ సిఎం పవన్ చొరవతో సాకారం కావడం విశేషం. కాకినాడ ప్రత్యేక ఆర్థిక మండలి సెజ్ పరిధిలోని భూములను తిరిగి రైతులకు ఇప్పించే బాధ్యత తాను తీసుకుంటానని గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నిలబెట్టుకున్నారు. సెజ్ పరిధిలోని 2,180 ఎకరాల భూములకు స్టాంప్, రిజిస్ట్రేషన్ డ్యూటీలను మినహాయించి తిరిగి రైతులకు రిజిస్ట్రేషన్ చేసేలా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పవన్ కల్యాణ్ చొరవ తీసుకొని ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యను పరిష్కరించారు. దీంతో కాకినాడ తీరంలోని తొండంగి, ఉప్పాడ కొత్తపల్లి మండలాల పరిధిలో సుమారు 1,551 మంది రైతులకు మేలు జరుగనుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఈ విషయంపై పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా చర్చించారు. ఈ క్రమంలో రిజిస్ట్రేషన్ రుసుములు, స్టాంప్ డ్యూటీ మినహాయింపునిస్తున్నట్లు సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు.

# తుమ్మల, పొన్నంలకు మానవత్వం ఉందా

**- మాగంటి సునీతను అవమాన పరుస్తారా**

**- మండిపడ్డ మాజీమంత్రి శ్రీనివాస గౌడ్**



**హైదరాబాద్,అక్టోబర్14( వెలుతురు):**
మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌లకు మానవత్వం ఉందా? వాళ్లు మనుషులేనా? అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. ఆడబిడ్డ అయిన మాగంటి సునీతను అవమానించడం ఎంతవరకు సమంజసం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌లపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గోపన్న అమర్ రహే అంటుంటే, తన భర్త గోపినాథ్‌ను గుర్తు చేసుకొని మాగంటి సునీత ఏడుస్తుంటే డ్రామా అంటారా తుమ్మల నాగేశ్వరరావు? కమ్మ సామాజిక వర్గం ఓటు వేస్తే గెలిచిన తుమ్మల, అదే వర్గానికి చెందిన నేత గోపినాథ్ సతీమణిని డ్రామా అంటారా? అని ప్రశ్నించారు. మాగంటి సునీతకు మంత్రుల వ్యాఖ్యలు తీవ్ర మనస్తాపం కలిగించాయని, వారు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రుల మాటలను తెలంగాణ ఆడబిడ్డలు గమనించాలి అని ఆయన వ్యాఖ్యానించారు. యువకుడు..అలాగే, ప్రెస్ మీట్ సమయంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి మంత్రుల పక్కనే కూర్చున్నా, ఆడబిడ్డ అవమానింపబడుతుండగా మౌనంగా ఉన్నారని గౌడ్ విమర్శించారు. రాజీవ్ గాంధీ చనిపోయినప్పుడు పార్టీలకతీతంగా అందరం బాధ పడ్డామని, ఇప్పుడు మాగంటి సునీత తన భర్తను గుర్తుచేసుకొని ఏడుస్తుంటే దాన్ని డ్రామా అంటారా? ఇది సిగ్గుచేటు అని మండిపడ్డారు. మాగంటి సునీత భావాలను దెబ్బతీసిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్‌లు వెంటనే క్షమాపణ చెప్పాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.

# పోలీసులను తప్పించుకోబోగా ప్రమాదం

**- బిల్డింగ్‌పై నుంచి దూకడంతో తీవ్ర గాయాలు**

**విజయవాడ,అక్టోబర్14( వెలుతురు):**
పోలీసుల నుంచి తప్పించుకునేందుకు అపార్ట్‌మెంట్‌పై నుంచి దూకి ఓ యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన కలకలం రేపింది. విజయవాడ వాంబేకాలనీలోని ఏ బ్లాక్‌లో ఘటన చోటు చేసుకుంది. గంజాయి కేసులో నిందితుడుగా ఉన్న దోమల సంగీతరావు వాంబేకాలనీ జీ ప్లస్ -3 అపార్ట్ మెంట్ ఏ బ్లాక్‌లో నివాసం ఉంటున్నాడు. గంజాయి కేసులో విచారణ చేసేందుకు నున్న గ్రామీణ పోలీసులు మధ్యాహ్నం సంగీతరావు ఇంటికి వచ్చారు. పోలీసుల నుంచి తప్పించుకునే క్రమంలో నిందితుడు భవనంపై నుంచి దూకేశాడు. తీవ్ర గాయాలు కావడంతో విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. నున్న గ్రామీణ పోలీసులే సంగీత రావుని భవనంపై నుంచి తోసేశారని బాధితుడి కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. చేయని తప్పునకు అతన్ని వేధిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com